REGISTER No. M. 1118.   చందా సం॥ 1-కి రూ. 24-0-0, విడి పత్రిక 1-కి 0-1-6.

ఆంధ్రపత్రిక

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212.   Telephone No. 2544

సంపుటము ౧౭ — Vol. 17

చెన్నపట్టణము 1930-వ సం॥ జనవరినెల 4-వ తేది శనివారము
MADRAS, SATURDAY, 4th JANUARY 1930.
శ్రీ శుక్లనామ సంవత్సర పుష్యమాస శుద్ధ ౫ం॥

సంచిక ౨౨౯ — No. 229

వెల రూ 1-12-0
పెద్ద రూ 7-8-0

సాహామిశ్రసంజీవి.

(రిజిష్టర్డు, వెల రూ

84 చెట్ల మిశ్రములు అభ్రకేయి కలిపిన లేహ్యము. కూసాలకు సవాలు, స్త్రీల మరుమవ్యాధులకు ... ఉదరములు, కర్ణ వస్త్రము, చర్మవ్యాధులకు. స్త్రీల ఋతువ్యాధులకు గ్యారంటీ. 120

కె. యస్. రావు, ఆంధ్ర మెడికల్ స్టోర్సు, రామానాయుడుపేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా

ఓగిల్వి క్రూడాయిలు పంపింగు సెట్సు

ప్రసిద్ధిగాంచిన చెర్రేన్ ట్రయింపు సెంట్రిఫ్యూగల్ పంపులతో సమకూర్పబడినవి.

(ఇంగ్లాండులోనే తయారుచేయబడినవి)

పొలములకు, తోటలకు యింత స్వల్పఖర్చుతో కావలసినంత నీరు సప్లయిచేయుటకు వీటికన్న ప్రశస్తమైనవి వేరొక్కటియు లేవు. ధరలు అతి సరసము.

ఇతరములగు అమెరికను, జర్మను కిర్సనాయిలు యింజనులవలె గాక యెంతకాలమైనను మరమ్మతు కోరకయే చాల తృప్తికరముగా పనిచేయునవి వీటికన్న వేరొక్కటియు లేవని నొక్కి చెప్పగలము.

ఎంత నాసి క్రూడాయిలుతోనైనను పనిచేయును. ప్రయివరు లేకుండా రైతులుగాని, కూలిపనివాడుగాని సులభముగా ... సాధ్యమైనవి. రెండే నిమిషములలో స్టార్టు అగును. ధరలు, వివరము వ్రాసిన తెలిపెదము. 3 హార్సుల మొదలు 10 హార్సుల పవరుగల యింజనులు పంపులు మా స్టాకులో సిద్ధముగా నున్నవి.

మద్రాసు రాజధానికి సోలు ఏజంట్లు:—

ఎంపైర్ యింజనీరింగు కంపెనీ:

208 లింగిచెట్టివీధి మద్రాసు. బ్రాంచి ఆఫీసు:—బెజవాడ

తరుణము మించిపోకమునుపే మీ తలవెంట్రుకల గురించి తగుశ్రద్ధ వహింపుడు

వెంట్రుకలు దువ్వనతో ఊడిపోవునంతవరకు ఆలసించకుడు. వెంట్రుకలు చెడిపోవుటకు అది అంత్యదశ యని గ్రహింపుడు.

కామినియాఆయిల్ రిజిష్టర్డు

... వాడుకారంభింపుడు.

తలవెంట్రుకల బాధలన్నింటికి

దివ్యామృతము

వెంట్రుకలకు కాంతివిహీనముగాను, చిట్లిపోవుట ... మొదలునుండి రక్షించి ఒత్తుగా పెరుగునట్లు చేయును. ఈ సుగంధపదార్థము నీకే రక్షించును. మీ వెంట్రుకలు కాంతి ... అందముగా పెరుగునో, తలకు చల్లదనమును కలిగించునో గమనింపుడు. కామినియాఆయిల్ మీ వెంట్రుకలకు ... కలుగజేయునో గుర్తింపుడు. ప్రతిపట్టణములోను, పల్లెలోను ... దొరకును. మీరు ఆయిల్ ... కామినియాఆయిలేనా అని చూచి మరీ కొనుడు.

సీసా 1-కి రు 1-0-0, పోస్టేజి 0-6-0 ప్రత్యేకం. సీసాలు 3-కి రు 2-10-0, పోస్టేజి 0-12-0.

ఓటో దిల్ బహారు (రిజిష్టర్డు)

కొనుట మరువకుడు.

మీ దుస్తులమీద గాని, తేలు దుమాలమీదగాని రెండు చుక్కలు ఓటోదిల్ బహారు చల్లిన వెంటనే ... మనోహరమైనట్టి ... పరిమళములను, ... సంతోషకరములు, ఓటోదిల్ బహారు ... కానరాదు. నేడే ... కొని, దాని ... అనుభవింపుడు

½ ఔన్సు ఓటోదిల్ బహారు	రు.	2-0-0
¼	,,	1-4-0
1 డ్రాము	,,	0-12-0

... వెలలు ... పంపబడును.

నమూనా కార్డు 1-కి అణా 1

ఆంగ్లో ఇండియన్ డ్రగ్గు అండు కెమికలు కంపెనీ,

... మార్కెట్టు, ... నెం. 2

ది గ్రేట్ ఈస్టరన్ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

(బ్రిటిష్ ఇండియాలో ఇన్కార్పొరేటు చేయబడినది.) (ఇంగ్లాండులో రిజిష్టరు చేయబడినది.)

ఇది ఆదర్శప్రాయమగు పోలసీ- పోలసీని రద్దు చేయకూడదు. శాశ్వతముగా పనికి రాకుండ చేయకూడదు. అను నిబంధనలు సహజముగనే యున్నది.

ధారాళమైన షరతులపై పనిచేయు ఏజంట్లు కావలెను.

ఆర్. వెంకటాచారి, చీఫ్ ఏజంటు,
రిజర్వ్ బాంక్ ... మద్రాసు

రుక్మాంగదాచార్య,
... పేట, ప్రొద్దుటూరు.

సుందరరాజన్ అయ్యంగార్,
ఏజంటు, తెలుగుజిల్లాలకు గణపతి మొదలివీధి, తిరువల్లిక్కేణి మద్రాసు.

ముఖ్యగమనింపు:—శ్రీ ... సౌందర్యరాజ అయ్యంగారు ఆంధ్రజిల్లాలో సంచారము చేయుచున్నారు. వారికి ఉత్తరము ఈ దిగువ విలాసమునకు వ్రాయవలెను. C/o జిల్లా మునిసిఫ్ కాకినాడ.

ప్రతియింట నుండతగినది! నిరపాయ మయినది!

రేస్ (ప్రఖ్యాతిచెందిన) సుకుమార లేహ్యం

విరేచనములు చేయు తియ్యని లేహ్యము. వికారము, త్రిప్పు, డోకు ఉండదు. సుఖవిరేచనము లగును. మహారాజులు మొదలగు సుకుమారశరీరము గలవారందరు వాడతగినది. మూలలు, మలబద్ధము, అజీర్ణము గలవారికి మహోపకారము చేయును. అనేకులచే మెప్పువడసినది. 40 లేక 50 మోతాదులుగల డబ్బా రు 1-4-0.

రే అండ్ కో, బెజవాడ.
బ్రాంచి నిడదవోలు.

ఉచితము! ఉచితము!

అందరికి ఉచితముగా పంపబడును

ఈ గ్రంథమందు శరీరవ్యాయామ విషయములు పూర్తిగ చర్చింపబడినవి. ఇందు బాలురయొక్కయు, బాలికలయొక్కయు, పెక్కుపద్ధతులను సూచించు ఛాయాపటములు గూడ కలవు. దీని ... పఠించితిరేని ... వ్యాయామ పద్ధతి మీకు బాగుగా బోధపడగలదు. ప్రతిభారతీయునకును దీని ... శరీరవ్యాయామాసక్తియు కలిగి తీరును. తపాలా ఖర్చుకు మాత్రము రు. 0-2-0 ... పంపితిరేని యీ గ్రంథము వెంటనే పంపబడును. ... ఈ సమయము పోగొట్టుకొనకుడి. ... వ్రాయుడు. దీనిని ... ఆయురారోగ్యబలముల ...

ప్రొఫెసర్ యం. వి. కృష్ణారావు, అఖిల భారతీయ శరీరవ్యాయామ ... , ... బెంగుళూరు 2-సి

Pyorrhoea Alveolaris

పంటిచిగుళ్లందు చీము రక్తము ... తెలుపు ... ప్రతి 1-కి రు. 0-4-0.

Dental Caries or Cavities

దంతముల ... ప్రతి 1-కి రు. 0-4-0

వివరములకు ... వ్రాయవలెను.

డాక్టర్ హెచ్. వెంకటరావు ఎల్.ఎమ్ అండ్ ఎస్.,
కొంతకాలము జనరల్ ఆస్పత్రియందు డెంటల్ సర్జనుగా నుండినవారు, నెం. 2501 ...
... పోలీసుస్టేషనుకు ఎదుట, మద్రాసు.

కృష్ణాజిల్లాలో బస్సులసమ్మె

18-1-30 వ తేదీ సమ్మె ప్రారంభించెదరట

కృష్ణాజిల్లాలో బస్సుల సర్వీసు ఆరంభించి సుమారు 0 వేండ్లు కావచ్చినది. కృష్ణాజిల్లాలో ఎన్ని బస్సులు ఎన్ని టాక్సీకార్లు వున్నవో, వీటికిగాను కొనబడి విదేశముల కెంతసొమ్ము పోవుచున్నదో, గవర్నమెంటుకు ఎంతలైసెన్సు ఫీజు కట్టుచున్నదో చదువరు లూహింపగలరు. ఈ బస్సులు జనవరి 18 వ తేదీనుండి సమ్మె ప్రారంభించెదరనియు ఆలోచనలు పూర్తి అయినవనియు, జిల్లా ప్రజలకు నష్టకష్టములు కలుగునవనియు, దేశప్రజలలో అలజడి కలుగుననియు మండలవాసి అను పేరుతో వ్రాసిన వ్యాసము 31-12-29 వ తేదీన ఆంధ్రపత్రికలో తిలకించితిని దానిని గురించి కొంచె మిక్కడ వ్రాయబూనితిని. ప్రజలకు గొప్పనష్టమున్ను అలజడియును కలుగునట సమ్మె ప్రారంభించెదరట కేవలము వీరిది యొక వ్యాపారమై స్వలాభముల కై పాటుబడుచున్నారు. ఈ బస్సులవల్ల ఎంతమందికి ఆపద వాటిల్లుచున్నదో, ఎంతమంది బీదలు ధనమునష్టమునకు లోనై కార్లు ఎక్కి ప్రయాణము చేయుచున్నారో గ్రహింపుడి. ఈ బస్సులువచ్చినతరువాత ఒంటెద్దుబండి వాండ్రు జట్కాబండివాండ్రు రెండెడ్లబండివాండ్రు కాడుగ దొరకక బండ్లు, వీరుకూడ మూలబడియున్నారు వీరి స్థితిగతులు ఆలోచించెదవరు? ఇట్టిసమ్మె వారికి ముఖ్యప్రయోజనము కాదా? కాలినడకతో 20,30 మైళ్లు నడచెడు పురుషుడుకూడ 2 మైళ్లు పోవలెనన్న ధననష్టమునకు లోనై ప్రాణమును సుఖపెట్టుచున్నారు బస్సులు రాకపూర్వము ప్రజలకేమైన ఇట్టి యిక్కట్లు యీదడుపడువని ఆతురతలున్నవా? ప్రజలకేమైన నష్టము కలిగినదా? జరూరుపనులు నెరవేరలేదా? "సాగితే బండి లేకపోతే మొండి" అన్నట్లుగా ఈ బస్సులమీద ప్రయాణం. ఈ సమ్మెకట్టి బీదజనుల నుద్ధరించి బస్సులై పెన్సులు ఎక్కువ కట్టి వీరు నష్టపడుటకంటె బస్సు సర్వీసులను ఎత్తివేస్తే బాగుంటుంది.

(ఒక ప్రయాణికుడు)

చెన్నపురి బజారు ధరలు

1930 సం॥ జనవరినెల 4.వ తేది శనివారము

1 ధాన్యములు		
బియ్యము మద్రాసు		
మొదటి రకం ,, ర 48 కలవి రు	13 8 0	13 4 0
[illegible] ,, డిటో 42	,, 13 8 0	14 0 0
[illegible] ,, డిటో 46	,, 16 0 0	17 0 0
రాగులు రా. 164 బస్తా 1-కి	,, 11 0 0	12 0 0
[illegible] ,,	,, 19 0 0	20 0 9
2. ధాన్యము పప్పులు		
కందులు బస్తా 1-కి ర 205	,, 16 0 0	17 0 0
[illegible] ,, డిటో	,, 17 0 0	19 0 0
[illegible] ,, డిటో	,, 14 0 0	16 0 0
మినుములు ,, డిటో	,, 17 8 0	18 0 0
[illegible] ,, ర 195	,, 8 4 0	8 8 0
3. నూనెవస్తువులు		
[illegible] రా 1-కి	,, 110 0 0	118 0 0
[illegible] 1-కి	,, 14 0 0	19 0 0
[illegible] రా 1-కి	,, 41 0 0	48-0-0
[illegible] రా 1-కి రు 92 [illegible] 91		
ఆముదము రా 1-కి	100 0 0	103 0 0
4. చిల్లరవస్తువులు		
[illegible] రా 1-కి	108 0 0	110 0 0
[illegible] ,,	60 0 0	65 0 0
మిరపకాయలు (గుంటూరువి) రా 1-కి	98 0 0	112 0 0
ధనియాలు ,, రా 1-కి	28 0 0	41 0 0
గుంటూరు [illegible] మణుగు 1-కి రు	40	45
బెల్లము రా 1-కి	రు 28 0 0	49 0 0
[illegible] బస్తా 1-కి	,, 24 4 0	24 8 0
చింతపండు రా 1-కి	,, 28 0 0	88 0 0
5 ఇనుము		
కట్టారకం రా 1-కి	,, 80 0 0	81 0 0
[illegible]	,, 26 0 0	81 0 0
[illegible]	,, 28 0 0	81 0 0
6. నూలు		
నెం 20 [illegible]	రు	7 12 0
నెం 6 ,, [illegible]	,,	4 9 0
[illegible] 24 ,, [illegible]	,,	5 10 0
,, 40 [illegible] 10 [illegible]	,,	10 6 0
నెం 20½ [illegible]	,,	7 5 0
నెం 40 [illegible]	,,	9 8 0
నెం 4 [illegible]	,,	4 8 0
44 [illegible]	,,	5 8 0
లోహములు		
[illegible] 100 [illegible] 1-కి	రు 10 4 0	రు 83-2-0
[illegible] 1-కి	,, 2. 18 0	22 0 0
[illegible] 1-కి		18 7 8
[illegible] రా 1-కి	,, 248 0 0	248 0-0
[illegible] రా 1-కి	,, 127 0-0	883 0-0
8. రంగులు		
అతి మేలు [illegible]		
[illegible] 1-కి [illegible] 200 కి	రు 47 0 0	
,, [illegible] 1 68		1 10 0
,, 14 రకము		1 10 6
,, 24 రకము		1 9 0
,, [illegible] రకము		1 8 8
,, 1 [illegible]		1 6 0
[illegible] ([illegible])		9 4 0
[illegible]		1 0 0
[illegible] 4		1. 2 0

వృత్తాంతలేఖులు

ఆంధ్ర కవికుమారునకు సన్మానము- నూజవీడు

భాషాభిజ్ఞాన మహాశయులకు హ్యాభివృద్ధి పంఘసభ్యులు, కవులను, పండితపామర శ్రేష్ఠులను, ఆహ్వానించి గ్రంథాలయా పురమందిరమున ఒక గొప్ప బోరసభను 30-12-23 సాయంత్రము 5_30 గంటలకు సమావేశపరచిరి. కవిశిఖామణులగు శ్రీ రాజా వెంకటాద్రి అప్పారావు బహద్దరువారు అగ్రాసనాధిపత్యము వహించిరి. శ్రీ రాజా రామచంద్రప్పారావు బహద్దరుగారు చిన్నవయస్సునందే 'చరణము' అను చిన్నిపొత్తమునందు ప్రకటించిన భావగీతారచన కౌశల్యమును సభవారు వేనోళ్ల శ్లాఘించిరి. ఆంధ్రకవితామతల్లికి వన్నెతెచ్చిన బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు ఆశీర్వదించి ఆశ్రుజములను తెలుపుచు వ్రాసిన పద్యములు చదువబడినవి. సభయు రచనాకౌశల్యమునకు సభ్యులెల్లరు మెచ్చుకొనుచు శ్రీ రాజా రామచంద్రప్పారావుగారికి 'కవికుమార' అను బిరుదునొసంగిరి. జయజయధ్వనులతో సభ ముగిసెను.

(ఒక విలేఖరి)

కడప

(ఒకవిలేఖరి)

టెన్నిసు పందెములు


కడప, జనవరి 1 —కడప యూనైటెడ్ క్లబ్బువారు యీనెల 15 వ తేదీనుండి టెన్నిసు పందెములు జరుపునట్లు తెలియుచున్నది జిల్లాలోనుండు ఆటగాండ్రందరును చేరవచ్చును. డబుల్సు ఆటకును రు 5-0-0 లును, సింగిల్సు ఆటకు రు 3-0-0 లును యీనెల 8 వ తేదీలోగా ఆట యిచ్ఛగలవారు పంపుకోవలెను. గెలిచినవారలకు బెండికప్పులు బహుమానము లివ్వబడును. బయటవూర్లనుండి వచ్చు ఆటగాండ్రకు వసతిగృహములు పుచితముగా యేర్పరుపబడును.


జాతీయపతాకము

కొటిదినము పుదయము కడప బస్సుస్టాండు యెదురుగా నుండు ఖద్దరు వస్త్రాలయ భవనముపై జాతీయపతాకము యెల్లరకు తెలియునట్లు 1930 సంవత్సరము పుత్సాహముతో ప్రారంభమయినట్లు చిహ్నముగా ఆడుచున్నది.

క్రొత్తసంవత్సరపు వేడుక

కడప గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిలోని అధికారులును తదితరులును నేడు ఒక విందుగావించిరి పాట కచ్చేరి కొకదాని నేర్పరచిరి. ఆసుపత్రిలోనుండు యిన్ పేషంట్లు కందరికి పుత్సాహము కలుగజేయుటకై కమలాపండ్లను మిఠాయిలను పంచిపెట్టిరి.





మన నాగరికత

యస్. ఆర్. నాయనిగారు)

మొన్న క్రిస్మసు సెలవు లిచ్చిన సందర్భమున మేము టీ పార్టి చేసుకొనగా, ఆ సందర్భములో శెట్టి వెంకటేశ మిచ్చిన యుపన్యాసము.

"జంగం మల్లయ్యశాస్త్రిలాగ, యంత్రాలవల్ల తంత్రాలవల్ల మనదేశం వృద్ధిలోకి వచ్చిందనేవాణ్ణి నేను కాను. వాటివల్ల కాదు మన యీ నాగరికతస్థితిలోకి రావడం మనము 'నాగరికులు' అని అనిపించుకోడానికి మూడుసాధనాలు ప్రబలి విదర్శనా లున్నాయి కాఫీహోటళ్లు, ఖిల్లీదుకాణాలు, సిగరెట్లు అమ్మకాలు, టాయిలెటుసామానులు మన ప్రదేశస్థానన్ను వీటివల్ల మనం నాగరికు లనిపించుకుంటున్నాము కాని మరి వేటివల్ల కాదు ఒక్కొక్కదానినుగురించి కొంత విపులంగా చెప్తాను

ముందు కాఫీహోటల్లు తీసుకొందాము ఇప్పటి కాఫీహోటల్లు చూడండి పదిపదిహేనేళ్ల క్రిందటిలాగ, ఏ మున్సిపాల్టి సందులోనో వీధి అరుగుమీాద పెసరట్లపెనం పెట్టుకొని, వ్రేలచేత పుల్లలు యేరుకొంటూ, యింకొకచేత పెసరట్లను అడిగినవారికి అందిస్తూ దుకాణం పెట్టుకున్నట్లుగా వున్నాయా యిప్పటి కాఫీ హోటల్లు? పొయ్యి ప్రక్కనే ప్రజలు గొంతు కూర్చుని పొకటి రెండు పెసరట్లు మింగేసి, కిరసనాయిలు డబ్బాలోని కాఫీని గ్లాసులలోకి వొంపుకొని త్రాగి పోతున్నారా? మిగిలిన పెసర పిండితో చేసిన పునుకులు చేగోడీలతో మధ్యాహ్నము మధ్యాహ్నము గడచిపోతావుందా? ఇప్పుడుచూడండి హోటల్లు ఎట్లా వున్నాయో, ఇడ్లీ, వుప్మా, పొంగల్, దోసె, రవ్వదోసె, నేతిపెసరట్లు, ఏది కావలసుంటే అదే దొరుకుతుంది చెప్పలేక తప్పదు కాని పాపం! అయ్యర్లవల్లనే కాఫీ హోటల్లు వృద్ధిలోకి రావడం. కాఫీ పుండవలసిన చిరుచేదును పీసు బాగా తెచ్చారు. ఇడ్లీకోసరం సాంబారును కనిపెట్టారు. ఏ ఇన్ స్పెక్టరైనా పిన మంచోముగా యిడ్లీని యీా సాంబారుతో తినమనండి, అతని రోగం తుగామా లో విమర్శించకపోతే చెవికోసుకొని పోతాను. ఇప్పుడు, యిడ్లీ వుప్మాకన్న రుచికరమైన దోసెలు, నేతి పెసరట్లు అమలులోకొచ్చాయి. అందులో స్పెషల్ దోసె మామూలుగా వుంటుంది. ముందు నేను అర్డినరీ దోసెనే పుచ్చుకొనేవాణ్ణిగాని, నా స్నేహితులు అది సివిల్ కేసు కాదనడంచేత నేను స్పెషల్ దోసెనే మరిగాను మన మెంక పదరాను హోటల్లను పరీక్షచేస్తే మన నాగరికతంతా తెలుస్తుంది. ప్రొద్దున్న ఆరుగంటలు మొదలు రాత్రి తొమ్మిదివరకు యెక్కడలేని అడావుడి వుంటుంది అక్కడ అక్కడ సెర్వర్సు చాలామంది వుంటారు. వారి అడావిడి చూస్తే చాలా ముచ్చటవుతుంది. పొడుము ముక్కుల కుడుచుకుంటూ పరుగెత్తేవాళ్లు కొంతమంది, సొక్కులు గిల్లుకుంటూ దోసె అని వినబడగానే బయలుదేరేవాళ్లు కొంతమంది, చీదుకుంటూ చీదుకుంటూ యిడ్లీ కోసరం లోపలికి పోయేవాళ్లు కొంతమంది, తక్కువని బల్లని ఒకళ్లు తుడిచి పెట్టి ఎందు గజ్జెలోడ గోకుంటూ "ఎన్న వేణుంసార్!" అని అడిగిమంచంగా అడిగేవాళ్లు కొంతమంది, ప్లేటు తెస్తూతెస్తూ చట్టున అరికాలు గోకుకుంటూ సంలేని రావును ఇమిటేషన్ చేసేవాడు కొంతమంది యిట్లావున్న సెర్వర్సు అడావిడిమా స్తేమన కంట్లో ముచ్చటౌతుంది. ఈ విషయంలో "ప్లేటు అండు కప్పు" పద్ధతినిగురించి కొంత ముచ్చటించాలని వుంది. ఈ పద్ధతి ఎక్కలంటయిన సివిలైజుడు పద్ధతి, వేదాంతిముతో కూడు కున్నదికూడ. దీని తత్వం మనలో చాలామందికి యింకా బోధపడలేదు. నా సివిలైజుడు ఫ్రెండ్సుకూడ దీని సారస్యం కనుక్కోలేక పోయారు. ఒకరోజున నా స్నేహితుడు ప్లేటు తినే టీచేసి, "ఛీ! ప్లేటు ఎంగిలి వదలండే దోసెలాగ వేసుకొని వచ్చావయ్యా? రేపటినుంచి ఆకులో తగలెయ్యి" అని సెర్వరుపై గద్దించాడు అప్పుడు నా మనస్సు ఎందుకో యిట్లా అడిగింది— "ఓరీ! పరసించారావు! ఇదే నటోయి నీ సివిలైజుడు తరహా? ఎంగిలనేమిటోయి? సర్వం జగన్నాథం కదా. భా. ఆ కేవి.టి. ప్లేటు సివిలిజేషన్ చాటుతుంది. ప్లేట్ యూనివర్సల్ బ్రదర్ హుడ్డును అకార్ణ చేస్తుంది. కాన 'ప్లేటు అండు కప్పు' పద్ధతి వుత్తమమయింది." అప్పటినుంచి మేము ప్లేటులోనే అన్నీ తినడం. వాటికి ఎంగిలున్నా మేమంతగ కీలనము

ఇటువంటి కాఫీక్లబ్బులుండగా మన దేశములో నాగరికతను లోటేమున్నది కాఫీక్లబ్బులవల్ల "యూనివర్సల్ బ్రదర్ హుడ్డు" ఏర్పడ్డవి ఇంక ఎన్నెన్నో హైప్రిన్సిపిల్సు వీటివల్లనే తెలుచున్నవి. ఇందువల్ల మనము నాగరికుల మవుటకు ముఖ్యకారణము కాఫీ క్లబ్బులే అని నొక్కిచెప్పక తప్పదు.

మనము నాగరికతలో పడ్డానికి రెండేకారణములు ఖిల్లీదుకాణాలు ప్రాముఖ్యతలోకి రావడమే. ఆకాలమున దుక్క-

చిలుకు చిలుకని మెరిసేట్టు, పట్టణాలలో ఖద్దరు రంగు రంగుల తరుచుగా తరుచుగా ఎలక్ట్రిక్ దీపాలతో కలుపుతూ వుంటాయి ఖద్దరు ఖద్దరులోను వాటినుండి వాడుకలో వున్నాయి అయితే మన పెద్దలకు వద్ద అన్నాం దాచివుంచు వాటి వలె పోక్కెట్ వదులుకున్నారు ఇప్పటికిప్పుడు ముదరాసు లాక్షణికులు, గంధకోలం లాక్షణ్యాలు వస్తువులు చేసిన తరు వాతనూ ఖద్దరు వలెనే వాడకండి కుంటుకుపోదు. తెలుసుకో వ్వడం. మనలో కొందరు దానిని ఖద్దరులకు తక్కువ చెయ్యనివా రయినవారిలో చేయుచున్నది వాస్తవము ఖద్దరులో రెండు రకాలున్నాయి. ఒకటి మిరాయి ఖద్దరు రెండవది కారా ఖద్దరు మిరాయి ఖద్దరు తేలికగా వుండి జరీ పాట్ సిరిలైజు పోతుల క్రింద ఉక్కు కారాఖద్దరు వాడేపోటు సిరిలైజు పోల ని చెప్పక తప్పదు అటువంటిచోట్ల యూరప్లో దైనా కారా ఖద్దరు మరకలతో నిండి వుంటుంది కాలేజి గోడలు క్రిందభాగ ము మూలభాగము కారాఖద్దరు రసముతో కొంచెన కొలసాగ్గావా పెయింటుకాబట్టి వుంటాయి. కొన్ని చోట్ల కుబుద్ధిమనసాలా అవసరమూలేదు అనుమతి అగ్నిహోత్రముపెట్టి అదే కమలడం. అనులుమాలేసి పట్టణానికి అలా కిమ్మతుగలది బుగ్గలో పెట్టుకొని దానిసారం క్రమేణా మింగే అలవాటు సైతానిక న్నా మంచిది ఇట్టిది పొద్దున్న లేచుకొన్న సాయంత్ర రముపరకు కదిలిపస్తుంది లేనిపట్టులాగ సారం అదే వూరు తుంది ఇవంటి సిరిలైజు పద్ధతులు పీటిని మనము అవలం బించకట్టే, మనము నాగరికుల మయాము

మనము నాగరికులమవడానికి బీడీలు సిగరెట్లు మనకు చాలా సాయపడ్డాయి బీడీలకు సిగరెట్లకు పోలికలేమి ఉన్నా కాపటిమక్క చిన్న బాంధవ్యము పీటికి వుంది. అయితే మేము అలా పోకడోవ చూసుకున్నాయి సిగరెట్లు బ్రాంది, విస్కీల ప్రాత మూసుకున్నవి బీడీలు కల్లు గంజాయి లదిలా పామూసుకున్నవి. కష్టజ్ఞాను ఏకంగా క్లాజా దొరలు సిగరెట్లు పీలుస్తారు, బందిదొరలు బొగ్గుదొరలు బీడీలు కాలుస్తారు. త్రిలింగస్వర్గస్థులని మనము రెండు నూకలేక క్రాసురోము ఈ కాలంలో బీడీల ముఖంగాని సిగరెట్ల ముఖంగాని చూడనివాడు లేడు అట్టర్ కళిమయే సుజ ప్రతిబంధకాలే కంచిలో కట్టకు తక్కువ దొరకవు సిగ రెట్లవిషయమై చాలవుంది గానివ ఇప్పటికాలం, పిజాస్ని ఏది ఫోటు మూర్ఖలు కలవి సిగరెట్లవి కావి వాడి ఖద్దరు మూర్ఖులు గల సిగరెట్లవి కాదు మూడుత్రు వాడిమార్కు సిగరెట్లు క్రాసు దూరాన యిప్పుడు సినిమాలమీద ఏవి ఫోట్లమీద పట్టాను అయితే పీటినికూడా అంతగా అతను పొట్టవైనా చెయ్యటంలేదు ఇప్పుడే రెండురకాలు వదిలివేసి సిరిలైజు నాప్సుమాక్ లాగ

ఇంపీరియల్‌గో బ్లూ ఫ్లేకు త్రాగుతున్నారు. ఈకాలంలో పేపరు త్రాగని స్త్రీ దంటే లేదు కాటకములకు సినిమాలకు పోతే యీ నాగరికత మనకు బాగా బోధపడుతుంది. సిగరెట్లు పొగతో పెండాలంతా నిండివుం టుంది సిగరెట్లు మీద సిగరెట్లు అదే కాల్చడం ఎవర్ని చూచి నాను మధ్యమధ్య పోలీసులు కూడాను ఈ దైవమంతా శాస్త్ర మహాత్రయం ఆనందములో మునిగిపోతాము అదక్లాసం చి అప్పర్ క్లాసులకు పెంటనే నిరూపంలో నుండి పోతున్నారా అని అనిపిస్తుంది, ఒకటే రెండూ సిగరెట్లు కాల్చినవాళ్ళే స్త్రీ యంత్రాలన్నీ కనిపెట్టారని విటూవుంటే యింతమంది యిన్ని న్నా సిగరెట్లు కాల్చినవాడు యేపాటి అద్భుతాలు కనిపెట్టా రో తెలియదు. నిజంగా మనము సిగరెట్లు కలవాటు పడటమే మన నాగరికతకు ముఖ్య లక్షణము

బట్టలు కొందరు వద్యాలు వాడుకలోకి రావడం మన నాగరికతను చూపిస్తూ వున్నవి ఈ సంవత్సరములో వాడికన్న బట్టలు ఏ సంవత్సరములో వాడలేదని శ్రీరామరెండు కె.ఎల్.ఎమ్.ఎస్ చిక్కగారు యీయన హింద్రాజేకి పత్రిక బృందములకు కమీషనర్లు, విద్దలో ప్రక టించినాడు అవును, ఒకపోళా, ఒకకథా, షిమ్మన్న పీరాన్సి గ్, అంచదు పాంట్, మైసూరు సాన్‌వల్, రాజారాణిపోపు ఫుల్కటిసూజా, ఎప్రికేషియా, పూజ్యశ్రీ కాచిటాల్ యింకా చాల వున్నాయి, ఏదిక్కు స్థానం. పెళ్లి అవబోయే పిల్ల కోజుపు పతిసార్లు మోహం లోగుటలోవుంటే, పిల్లల వ్రొంత తల్లి యీరపైకార్డు లోముకుంటూవుంది ఇక లమాకిల సం గతి తలపెట్టే ఆహోక విచిత్రంగా చెప్పుకోవాలె పాదరైమ హాటుకు, యూర్‌ప్లేసు క్రేపియంమైను, శాంపియూ, రైము బాస్, క్లీనరైము ఇవంతా మనకు ఇక ఆదవాంధ్ర గంగా గ్రామనాయుడ్, హాంకిస్ ఎలమూసె, కామిరి కలలెలము, అన్నా, రెంటెము అన్నా యింగా యటువంటివి దొరకనున్నాను వున్నాయి మొహం ముసుగులకోసరకని కాలర్ స్నా ఎటూమియూ స్నా యీలు వంటి వున్నాయి ఇక పేరు పొంద్లగుతుంది చెప్ప వవసర ములేదు. క్రిస్టాపల్, ఎరాక్కరు ఫేస్‌పౌడరు, యూర్జ్‌ప



తీర్చి యింగా యున్నవారికాల నేరు పొందలున్నాయి ఇప్పుడు కొత్తిమాదిగా క్రీముల వచ్చాయి. మూమ పటిలాగ ఫుర్వతో పిండి అద్దుకొని ముఖంమీద రాసుకునే అవసరంలేదు ఉన్నాయి కంతకంత లున్నాయి దాన్ని బట్టి ముఖంమీద తిన్నగా పిండిని చల్లుకోవచ్చు. తల్లెయార్లలో వున్న పౌడరమ్మలుకూడ వీటిని తెచ్చియిమ్మని పెని మిల్లరు పీక్కాని తికేవాళ్ళే నిజంగా వీటిని రాసుకుంటే సంధలను మించిపోతారు ఇటువంటి మహోత్సవం వీటిలో కనిపిస్తూవుండగా వదిరూపాయలు తెచ్చుకునేవాడు తనపెండ్లాని కని రెండురూపాయలు పౌడరువెచ్చాలమూల ముగా ఖర్చుపెట్టడం తప్పా ఏమిటి? రాయిమాత్రం సిగరెట్లకని రెండురూపాయలు ఖర్చుపెట్టడు? పౌడరులవల్ల మోము ఉగ్రపము గుండి మచ్చలు వల్ల మోము నవనవలాడుతూ వుంటుంది పాదర్లవల్ల మోము తెల్లతెల్లగా కనబడుతూ వుంటుంది ఇందు వల్ల మన నాగరికత బయలుపడుతూవుంటుంది

ఇక మనదేశాలుట్టి మనము నాగరికులమో కామో చూసుకుందాము ఇందుకని మూరానికి పోనక్కరలేదు మనలో మనమే చూసుకోవచ్చును మనలో యిప్పుడెవ్వరికి పిలకలులేవు పిలకపెట్టం కట్టుటూగా ఏవాలికుయిపోయింది మొదట బార్బర్ చేత కట్టు చేయిస్తూవున్న క్రాపింగుల మనలో ఎవ్వరికి లేదు? ఫ్రెంచికట్టో ప్రయాంక్యాన్ మీదాలదు వుంటూ వున్నాయి బంగిమీసాలు పూర్తిగా అవులాఫ్‌ఫాషన్ అయి పోయింది కర్ర బుల్లన్నా లేకపోయినా స్పెటికల్సు తప్ప కుండా వుంటూవున్నాయి గ్లాసుగో మల్లుపంచె, ప్యాంస్ సిల్కుషర్టు, సిలకకండువా, కన్ను కాన్‌పను కోటు ఇవి ధరించి మనుష్యులు నూటికి యిద్దరుముగ్గురున్న యెక్కువగా లేరు ఎక్కడో పోక అయితేనుకుంటే తప్ప నేవి బ్లూ సర్జి కోటు అందరికిని వుంటూనేవుంది ఉల్లాటు పెయ్యడమయినా అప్‌టుడేట్ ఫాషన్‌గా వేస్తాము కోటు సగం పిల్లా దాటి క్రిందికిపోదు. ఇక ఆదవాంధ్రసంగతి కొంత ఆలోచిస్తాము

ఇంగుకని పోకటిరెండుపాల్లు నుర్రకాడవిలో వెళ్లడంకి వుం టుంది లేని ఆదివారాలలో వాళ్లనోటి అరిచి గొలగొలాడుకు వుంటుంది అక్కడ చూస్తే ఆదవాంధ్ర నవనాగరికతంతా తెలుస్తుంది అందరు ప్రక్కపాపిడే అవలంబించారు. క్రాఫ్ జ్ఞాపకం రాకుంటేనీరాని స్త్రీ వుండదు బొట్టు కూడిక్కుడంత బొట్టు, కనీకనిపించకుండా అయిందతలాగ మిణుక్కు మిణుక్కు మని వుంటుంది కొందరికి చక్కనిగ్రాఫింకూడా వుంటా వుంది వాళ్ల డ్రెస్సు పరకాయించి చూస్తే నాగరికత తెలు స్తుంది అరచేతి యంత అన్నగారి కూడా లేకు లేని కుట్టిన బిగు వాయిలునోకే కట్టుకుంటుంది. తెంపు జాకెట్టు అంటికే ఫాషనయి పోయింది అనుకు కొంగ మన రంగవ్యాపారముకూడా పర జాకెట్టు తొడుక్కొని వస్తుంది చిట్టము కట్టుకోని ఎవరూ లేరు. మునుపటిలాగ నాగరాలు, చేమంతిబిల్లలు, ఛత్ర కేలు మొదలుకునేమి, వాళ్లు ధరించుకోరు చంద్రయలు బిట్ట ము గలనున్నదని ఏకదివర పడులుమాని వేస్తారు. ఒకవాడ వేసిన చిల్చుడు యిక కుక్కలోకి కూడా పనికి రావంటారు వాళ్ల పైట తేరు గమత్తుగా వుంటుంది, మును పటివాళ్లలాగ కొంగను చుట్టి దోపుకోరు భుజంమ్మీద నేప్థి పిన్నులపైన మడిచిపట్టి గుచ్చుతారు మిగిలినపైకి కిందకి దుకాబూలాగ ఎగురుతూ వుంటుంది ఇదే స్వరాజ్య పూర్వకాలం. ఇదే నాగరికత లక్షణాలు?

ఆంధ్ర అగ్నికులక్షత్రియ ఉపసంఘ

ద్వితీయవార్షికోత్సవము-బెజవాడ

(29-12-1929)

డిసెంబరు 29-వ తేదీని ఆంధ్ర అగ్నికులక్షత్రియ ఉపసంఘ ద్వితీయ వార్షికోత్సవము బెజవాడ పట్టణంబున మైలవరం నాటకహాలు ప్రక్కన యున్న బాలికాపాఠశాలా భవనములో నెల్లూరు నివాసులు మహారాజశ్రీ డాక్టరు బలసాడ జనార్దనం వర్మగారి యాధిపత్యమున అతివైభవముగ జరుపబడెను ఉదయం 8 గంటలకు సభాధ్యక్షులకు రైలుస్టేషనునుండి మంగళవాద్యములతో పురవీధుల మూరేగింపుచు 10 గంటలకు సభాభవనమునకు గొంపోయిరి మధ్యాహ్నం 3 గంటలకు అగ్నికులప్రబోధిని పత్రికాసంపాదకులగు మ-రా-రా-శ్రీ, కర్రి సత్యరాజాగారిచే అగ్నికులక్షత్రియ జాతీయ పతాకోత్సవము గావింపబడెను ఆ సమయమున సత్యరాజాగారు యీ జాతీయపతాక పూర్వవృత్తాంతమును గురించి సాంఘికుల మనంబులు ఉత్సాహించునట్లు పన్యసించిరి పిమ్మట హాలులో మహాసభ గావింపబడినది ఆ సభయందు బెజవాడపురప్రముఖులందనేకులును సంఘప్రతినిధి ప్రేక్షకులును హాలునందు క్రిక్కిరిసి ఉత్సాహముతో నాసీనులైరి బెజవాడ పురపాలకసభ ఉపాధ్యక్షులగు మహారాజశ్రీ రావుసాహేబు కట్టమంచి కోదండరెడ్డి బి. ఏ గారు సభను ప్రారంభించుచు సుమారొక ఘంటకాలము మహోపన్యాస మొసంగి సభ్యులెల్లర నానంద నిమగ్నులను జేసిరి పిమ్మట ఆహ్వానసంఘాధ్యక్షులగు మ-రా-రా-శ్రీ కొక్కిలగడ్డ పోతరాజా వర్మగారును, సభాధ్యక్షులును ఉపన్యాసములు గావించినవెనుక కార్యదర్శిచే వార్షిక నివేదిక చదువబడెను పిమ్మట యీసభాతీర్మానముల ననుసరించి మ-రా-రా-శ్రీ అవనిగడ్డ శేషయ్య వర్మగారు, నడకుదిటి వెంకట సుబ్బయ్య వర్మగారు (బందరు) కర్రి సత్యరాజాగారు (కాకినాడ) బంతా గోపాలస్వామివర్మగారు, పెదప్రోలు సూర్యనారాయణాచార్యులుగారు, పాలెపు సుబ్బారాయుడువర్మగారు (కాకినాడ) కర్రి కామరాజాగారు (నెల్లూరు), డకుటి కృష్ణస్వామి వర్మగారు, పల్లభనేని వెంకటరమణయ్య వర్మగారు, పల్లభుని చెన్నకేశవరావు వర్మగారు, (చోరంపూడి) పెదశింగు వెంకటనారాయణ వర్మగారు (బందరు) వనమాడ కామరాజాగారు (కురగల్లూరు) మొదలగువారలుపన్యసించిరి పిమ్మట సభాధ్యక్షుని ఉపన్యాసము గావింపబడిన వెనుక సభాధ్యక్షులకును సభ్యులకును సభాప్రారంభోపన్యాస మొసంగిన రెడ్డిగారికిని వందనము లర్పించుటతో సభ జయప్రదముగా ముగింపబడెను

చింతా కుటుంబరావు వర్మ,
కార్యదర్శి.

* * * *

తీర్మానములు

1 ఇదివరలో శ్రీ జార్జి సార్వభౌమునకు సంపూర్ణ ఆయురారోగ్యము కలిగినందుకు మా సంతోషము తెలియజేయుచు వారికి సర్వశుభములు జేకూర్చుగాక యని భగవంతుని ప్రార్థించుచున్నాము

2. ఈ బెజవాడ అగ్నికులక్షత్రియసంఘము స్థాపన చేసి సుమారు రెండుసంవత్సరములయినను అభివృద్దినిమయమై చాలా వెనుకబడియే యున్నది గాన సాంఘికులెల్లరు ఏకమత్యముతో సంఘాభివృద్ధికి తోడ్పడ కోరుచున్నాము.

3. ఇంతవరకు ప్రభుత్వమువారుగు అగ్నికులక్షత్రియులకు బెజవాడ మ్యునిసిపాలిటిలోను బెజవాడ తాలూకాబోర్డులోను ఒక్కొక్క స్థానమైనను యీయులజాలకు తప్పక ఇప్పించగలందులకు ప్రభుత్వమువారిని కోరుచున్నాము

4 యీసంఘము ఒక్క బెజవాడ పట్నమునకే గాక తాలూకా కంతటికిని జేరియున్నది గాన తాలూకా గ్రామముల సాంఘికులెల్లరును సభ్యులుగ జేరి సంఘాభ్యుదయమునకు తోడ్పడ ప్రార్థించుచున్నాము.

5 సంఘాభ్యుదయమునకు సుమార్గమును జూపి సాంఘికులెల్లరను ఉత్సాహవంతులనుజేయు మన సంఘ పత్రిక యగు అగ్నికులప్రబోధినికి విరివిగా మెంబర్లుగాచేరి పత్రికాపోషణకై తోడ్పడ గోరుచున్నాము.

యీ తీర్మానములను యీసభవారు ఏకగ్రీవముగా నంగీకరించిరి

(ఒక విలేఖరి)

బెజవాడ

(స్వకీయవిలేఖరి)

ఆంధ్ర మహాసభల లెక్కలు

జనవరి 8—నవంబరు నెలలో యీ పట్టణమున జరిగిన ఆంధ్రమహాసభల జమాఖర్చుల లెక్కలు తయారుచేయబడినవి ఆహ్వాన సంఘ సభ్యుల నుండియు, ప్రేక్షకులనుండియు పాటు కచ్చేరీలవలనను ప్రదర్శనము వలనను రు 7624-2-6 లు వసూలైనవి. రు 7300 పైచిల్లర ఖర్చు అయినవి షుమారు రు800లు నిలువయున్నవి ఈనిలువ మొత్తమును ఎట్లు వినియోగించవలయునో ఇంకను నిర్ణయము కాలేదు

జస్టిసుపక్షు నాయకుని రాక

జస్టిసు పక్ష నాయకులగు శ్రీయుత బొల్లిని మునిస్వామి నాయుడుగారు చల్లపల్లి రాజాగారి పట్టాభిషేకమునకు వచ్చి వెళ్లుచు గడచినవారమున యీ పట్టణమునకు విచ్చేసిరి. వారిగౌరవార్థము శ్రీ దుర్గా విలాసమునందు విందు జరిగెను పలువురు విచ్చేసిరి. శ్రీయుత దాసు త్రివిక్రమరావుగారు జస్టిసు నాయకుని సుగుణములను వివరించి ఆంధ్ర జాతీయత, ఆంధ్రరాష్ట్రములపట్ల అభిమానము చూపవలెనని నాయుడుగారిని కోరిరి. నాయుడుగారు సమాధానము నిచ్చుచు, ఆంధ్రజాతీయత, ఆంధ్రరాష్ట్రము తమకు సమ్మతమేననియు, అందునుగూర్చి కృషిసల్పుదుమనియు సెలవిచ్చిరి. నాయుడుగారు కొండపల్లి, కేసరిపల్లి చూచిరి కొండపల్లి బొమ్మలుచేయు పద్ధతులను చూచి సంతసించిరి.

ఆంధ్ర యోగవ్యాయామసభ

ఆంధ్ర యోగవ్యాయామసభయు యీపట్టణమున జరుపుటకై ఆహ్వానసంఘము మేర్పరుపబడినది కపిలేశ్వరపురం జమీందారుగారిని ఆహ్వానసంఘాధ్యక్షులుగను, యక్కంటి సింహాగారిని కార్యదర్శిగను, వి. వి. సత్యనారాయణగారిని సహాయకార్యదర్శిగను ఎన్నుకొనినారు. ఊనావాలో "యోగమీమాంస" పత్రికాధిపతులగు శ్రీమత్ కువలయానందగారిని సభాధ్యక్షునిగను ఎన్నుకొనిరి.

ఆరవ ఆంధ్రయాదవ మహాసభ

గత డిసెంబరునెల 28, 29 తేదీలను గుంటూరు జిల్లా యురకలపూడి గ్రామమున ఆరవ ఆంధ్రయాదవ మహాజనసభ జరిగినది శ్రీయుత కే వీరరాఘవయ్య బి. ఏ గారు సభాధ్యక్షతను వహించిరి, దాదాపు మూడువేలమంది యాదవులు సభ నలంకరించిరి.

శ్రీ గోపాలకృష్ణుని విగ్రహము విచిత్రముగ చిత్రింపబడిన పతాకమును శ్రీ వై కృష్ణమూర్తిగారు ప్రదర్శించిరి ఈ పతాకమును డాక్టరు గోవిందరాజులు నాయుడుగారు తయారుచేయించిరి యాదవ సంఘమునందలి వివిధశాఖలు యేకముకావలయునని తీర్మానించబడెను

యాదవుల సంఖ్యనుబట్టి ప్రాముఖ్యతనుబట్టి ఆ సంఘమునకు ప్రత్యేక ఆదరణ ప్రభుత్వమువారొసంగవలయునని తీర్మానించబడెను యాదవ సంఘోద్ధరణకు తగిన మార్గములకై వినియోగించుటకు విరాళములు వసూలు చేయబడినవి. మరియు యాదవ సంఘమునకు గల రాజభక్తిని స్పష్టపరుచుచు తీర్మానించబడెను

రాజవంశ ప్రదీపిక మున్నగు గ్రంథములను రచించిన బత్తుల లక్ష్మయ్యగారికి "యాదవ వంశోద్ధారక" బిరుదును సభవారొసంగిరి సభ చాల అత్యుత్సాహముతో ముగిసెను

కనకదుర్గ కొండ

కనకదుర్గ కొండనుండి ఒక పెద్దబండ గత ఆదివారము నాడు రాత్రివేళ జారి క్రిందబడినది రోడ్డుమీద పడుటచే రెండుమూడురోజులు రోడ్డు కట్టివేయబడి దారి చేయబడినది.

టీపార్టీ

బెజవాడ తాలూకాబోర్డు ప్రెసిడెంటు మూతక్కి రామశేషయ్య చౌదరిగారు మూడవమారుగ ప్రెసిడెంటుగా ఎన్నుకొనబడిన సందర్భమున వారి గౌరవార్థము పెదప్రోలు సూర్యనారాయణరావుగారు నిన్న సాయంత్రము తాలూకాబోర్డు ఆఫీసునందు అల్పాహార విందు నేర్పాటుచేసిరి

'టెన్నిసు' పందెములు

ఆంధ్రజింఖానా ఆవరణయందు యీనెల 11 వ తేదీ నుండి గొప్ప 'టెన్నిసు' పందెములు జరుగును ప్రసిద్ధిగాంచిన వారు ఆటయందు పాల్గొనెదరు 'టెన్నిసు'తో పాటు బాడ్మింటన్, కారంబంతి, బిలియర్డ్సు ఆటల పందెములు కూడ జరుగును మరియు కుస్తీలు, ఈతల పందెములు కూడ జరుగును

నూతన శకారంభము

సంపూర్ణస్వాతంత్ర్యమే భారతీయపరమావధి

"త్యాగసమర్పణమునకు సంసిద్ధులుకండు!!"

లాహోరు కాంగ్రెసుతీర్మానములకు బద్ధులుగండు!

యువజనులకు సందేశము

1929-వ సంవత్సరము డిసెంబరు 31-వ తేదీ రాత్రి 12 గంటలతో కాంగ్రెసువారు అధినివేశ స్వాతంత్ర్యమునకై నిర్ణయించిన గడువు ముగియుటచే నూతన వత్సరారంభముతో భారత జాతీయులకు సంపూర్ణ స్వాతంత్ర్యమునకై యేకకంఠ్యముగ ఆమోదింపబడిన లాహోరు కాంగ్రెసు తీర్మానములను బలపరచుచు 1920-22 సం॥ లందువలె మరల దేశమున అసహాయోద్యమము శాసనోల్లంఘనము పన్నుల నిరాకరణము మొదలయిన కార్యక్రమమును ప్రారంభించుటకు దేశీయు లాయత్తులు గావలయుననియు కారాగృహములకు వెడలుటకుగాని మాతృదాస్య విమోచనమునకై ఎట్టివిధమగు త్యాగమును గావించుటకుగాని ప్రజలు సంసిద్ధులై యుండవలెననియు యువజనులు స్వచ్ఛంద సేవకులుగా చేరి గాంధిమహాత్ముని నాయకత్వమున దేశసేవాతత్పరులు గండని ప్రబోధించుచు నిన్నటి సాయంత్రము రాయపురమున గంగికొండప్ప మండపమువద్ద జాతీయస్వచ్ఛంద సైనికదళాధిపతులు ప్రసంగములు గావించిరి.

శ్రీ గణపతిఅయ్యరుగారు

దేశీయ ప్రార్థనానంతరము శ్రీ గణపతిఅయ్యరుగా రిట్లు మాట్లాడిరి:—1929 సం॥ డిసెంబరు 31 వ తేది అర్ధరాత్రి 12 గంటలు దాటిన మరుక్షణమే ముప్పదికోట్ల భారతీయ పుత్రులను స్వతంత్రులైరి. ఆంగ్లేయులు తమ మాతృభూమికి వ్యాపారార్థము వచ్చి మనలను వశముచేసుకొని రాజ్యపరిపాలనము చేసినారని, యింతకాలము నుండి విదేశపరిపాలనకు లోనై పరిస్థితులు [illegible] నైన భారతజనసమూహము డిసెంబరు 31 వ తేదినుండి తమ ఆత్మగౌరవమును, తమ దేశాభిమానమును, తమ జన్మహక్కును గుర్తించినవారై తమయిటీనో తామే సర్వస్వతంత్రులమని ప్రకటించిరి. ఆంగ్లేయుల నింతకాలమును రాజ్యాధికారమును విడుమని హెచ్చరిక గావించినను నా కట్టిసమాధానమునకు రాకుండిన హేతువుచే భారతీయులు తమ జన్మహక్కుగు స్వాతంత్ర్యము తామే స్వీకరించి, స్వయం సహాయముచే సాధించుకొనగలమనియు, బ్రిటిషుసామ్రాజ్యముతో నెట్టిసంబంధమును లేక సామ్రాజ్యమునుండి విడిపోయెదమని అంత్యప్రకటన గావించిరి.

బ్రిటిషువారు స్వాతంత్ర్యకేకయము వదచి, స్వాతంత్ర్యోద్యమము నరికట్టవలచినచో భారతీయ ప్రజావళి యంత్రయు కారాగృహములకు పనువుటగాని, మరెట్టి నిర్బంధములకు గురియగుటకుగాని ఎంతమాత్రమును వెనుదీయబోదు 1920-21 సంవత్సరమునందువలె కేలకొలది ప్రజలు జైళ్లకుపోవుటకును, సర్వత్యాగములు గావించుటకును సంసిద్ధులైయున్నారు గావున భారతీయు లెల్లరును స్వాతంత్ర్యోద్యమునందు చేరి దేశమాతృమునకు పాటుపడవలెను" అని పల్కిరి.

శ్రీ వట్టెకింపి శేఖరు:—మాట్లాడుచు

ప్రాచీన కాలమునుండియు సర్వసంపదల కొలువాలమై, సమస్తమగు ఆహారపదార్థములకు నిలయమై స్వయంసమృద్ధమై యుండెననియు, అట్టియుండిన విదేశ పరిపాలనా ఫలితముగ నేడు ప్రపంచమునందలి వివిధ దేశముల కంటెను అధమాధమ స్థితి బట్టుటు దురదృష్టమనియు, ఇట్టి దుస్థితిని బాపి భారతదేశమును తిరిగి భాగ్యభోగ్యముగను, భారతీయులను పౌరుష వంతులుగను స్వతంత్రులుగను [illegible] గౌరవ సంపన్నులుగను చేయుటకు కాంగ్రెసు 44 సం॥ల నుండి విరంతరకృషి సలుపుచున్నదనియు, 150 సం॥ల నుండి దౌర్జన్యముతో విదేశ రాజ్యాధికారమును సహించిన భారతజాతి గత సంవత్సరము కలకత్తా కాంగ్రెసు సభయందు 1929 సం॥ డిసెంబరు 31 వ తేదీ లోపుగా అధినివేశ స్వాతంత్ర్యప్రదాన వాగ్దానమును గావింపనిచో సంపూర్ణ స్వాతంత్ర్యమును ప్రకటింతుమని తీర్మానించి యుండిరి. తదనుసారముగ డిసెంబరు 31 వ తేది రాత్రి పన్నెండుగంటలకు స్వాతంత్ర్య ప్రకటనను గావించిరి. కావున ఇట్టి పవిత్రమగు స్వాతంత్ర్యోద్యమమున గాంధి మహాత్ముని నాయకత్వము స్వీకరించి సంపూర్ణ స్వాతంత్ర్యమునకు కృషి సలుపవలెనని పల్కిరి.

శ్రీ ఈశ్వరయ్యరుగారు:—6 సంవత్సరముల క్రిందట రాయపురమందే శాసనసభా ఎన్నికలందు కాంగ్రెసుపక్షమున ప్రచార మొనరించుచు ప్రతిపక్షులచే కొట్టబడి బలమగు గాయములు తినిన కారణముచే తాము రాయపుర నాయకులకు పరిచితులే గాని నూతనులము కానునియు, అట్టి దెబ్బలు తినుటయేగాక నేటికిని ప్రాణములు గోల్పోవలసివచ్చినను దేశ స్వాతంత్ర్యము నకై ఎట్టి త్యాగమునకైనను సంసిద్ధులమై యున్నామనియు, భారతజనసమూహాయ మంతయును కాంగ్రెసు ఆనతిని, శిరసావహించి, తదాజ్ఞాబద్ధులై నడచుకొనవలెననియు, కాంగ్రెసు లాహోరునందు సంపూర్ణ స్వాతంత్ర్యప్రకటన గావించి, శాసనోల్లంఘనము, పన్నుల నిరాకరణము కూడ త్వరలో ప్రారంభించుటకు తీర్మానించియున్నది. గావున భారతప్రజలందరును స్వాతంత్ర్య సిద్ధికై మాతృసంరక్షణార్థమై స్వాతంత్ర్యోద్యమమునందు చేరి సమస్తత్యాగములకు సంసిద్ధులయి యుండవలెననియు పల్కిరి. ఆంగ్లప్రభుత్వమునను 150 సం॥లు నిండినవనియు, భారతీయులెల్లరు కృతసంకల్పులుగా నికదీర్ఘ కాలము సునజాలదనియు, భారతీయులు మాత్రము సర్వవిధములగు త్యాగములకు సంసిద్ధులై యుండవలెననియు పల్కిరి.

శ్రీ. ఆత్మారామస్వామిగారు:—మాట్లాడుచు విదేశ పరిపాలనవలన భారతీయుల దుస్థితిని, భారతప్రజానీకము యొక్క దుర్భర దరిద్రస్థితిని గుర్తించినవారై కాంగ్రెసు మహానాయకులగు గాంధి, నెహ్రూప్రభృతులు, భారతస్వాతంత్ర్యమును వాంఛించిరనియు, రాష్ట్రపతివిధి గారుగాని, బ్రిటిషు రాజ్యాధికారులుగాని భారతప్రజలకు అధినివేశ ప్రతిపత్తి నొసంగుటకు తమతోవశ యొసంగగలమని వాగ్దానము గావింపజాలకుండుటచే, నిక భారతీయులు స్వశక్తిపై ఆధారపడి స్వాతంత్ర్యమును, సంపాదించుకొనవలెనని ప్రకటించిరనియు, ఈస్వాతంత్ర్యసందేశము ఆసేతు హిమాచలము భారతదేశమంతయు వ్యాపించుటకు సర్వప్రయత్నములు సలుపబడగలవనియు, భారత ప్రజ లీయుద్యమమునందు చేరి కాంగ్రెసు కార్యక్రమ నిర్వహణమునకు సంసిద్ధులై యుండవలెనని పల్కిరి భారతీయు లిట్టి త్యాగమును గావించినచో ప్రస్తుతము ప్రభుత్వోద్యోగములందుండెడి సి. ఐ. డి. వారును, సిపాయిలు మున్నగు సమస్త భారతీయులును ఆత్మరక్షణార్థమై, స్వజనపక్షము నవలంబింపగలరనియు, వారికట్టి సానుభూతి కలుగునంతవరకును ప్రజ లీయుద్యమమును కొనసాగింపవలెనని పల్కిరి. శ్రీ సుందర రాజాగారు మాట్లాడుచు బ్రిటిషు పరిపాలనా దుష్ఫలితములను వివరించి, సనాతన భారతీయ సంపత్సమృద్ధిని జెప్పి, బిడ్డగు పరిశ్రమాభివృద్ధిని, సర్వావస్థ దాయకమగు మద్యపాన నిషేధావశ్యకతను నొక్కి చెప్పిరి. ప్రభుత్వమువారి దౌర్జన్యమునకు పాల్పడినను, భారతీయులు మాత్రము అహింసాపథమును విడనాడరాదనియు, అహింసాతత్వమునకు ప్రబోధము మే భారతీయులకు స్వాతంత్ర్యసిద్ధిని చేకూర్చగలదని పల్కిరి. పిదప సభ ముగింపబడెను.

నెల్లూరుమండల ప్రాథమిక విద్యాసంఘము

తొమ్మిదవ మహాసభ-కనిగిరి

ఈ మహాసభ తే 26-12-29 ది మధ్యాహ్నము 2 గంటలకు కనిగిరిపట్టణమున అమెరికన్ బాప్టిస్టుమిషనువారి సర్విసుహాలునందు సమావేశమాయెను. శ్రీయుత వెన్నెలకంటి గోపాలరావుపంతులు బి ఏ గారును, బత్తిని పెరుమాళ్లనాయుడు బి, ఏ యం యల్ ఏ గారును, ఓగంటి వెంకటసుబ్బయ్య పంతులు బి ఏ గారును, కనిగిరి తాలూకాబోర్డు అధ్యక్ష-ఉపాధ్యక్షులు సభ్యులును పాదిరి, కనిగిరి రేంజీల పరీక్షాధికారులును నెల్లూరు వి ఏ యం హైస్కూలు ప్రధానాంధ్రపండితులగు గుంపర్తి రాధాకృష్ణశాస్త్రిగారును, వెంకటరామ్, మారుతీరామ్, రమాకంపెనీల ప్రొప్రైటరులును, ఏజంటును, గాక పట్టణమందలి ప్రముఖులును, ప్రాథమిక పాఠశాలోపాధ్యాయులును, భాషాభిమానులగు యితర యుద్యోగులును సభయందుండిరి. హెచ్చుమంది కనిగిరితాలూకావారు గయినను 200 లకు మించిన ప్రతినిధులు వివిధతాలూకాలవారును హాజరైరి.

శ్రీ ఓగంటి వెంకటసుబ్బయ్యపంతులుగారి జాతీయ ప్రార్థనతో సభ ప్రారంభింపబడెను. ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీయుత గొంట్లా శ్రీరాములుశ్రేష్ఠి బి ఏ బి ఎల్ గారు స్వాగతోపన్యాసమును జదివిరి. మహాసభాధ్యక్షులగు శ్రీయుత బెజవాడ రామచంద్రారెడ్డి బి ఏ, యం యల్ సి గారు జ్వరబాధచే రాజాలక పోవుటచేత మిస్టర్ లెసరెందు డాక్టరు జె హెచ్, బ్రాక్ డి డి గారిని అగ్రాసనాధిపత్యము నహింప కార్యదర్శిచే ప్రతిపాదింపబడి సన్మానసంఘాధ్యక్షునిచే బలపరుపబడి మహాసభవారిచే ఏకగ్రీవముగ నామోదింపబడెను. పుష్పమాలాలంకృతులై స్వాగతాభినందన పత్రసమర్పణానంతరము మహాసభాధిపతిగారు మొదట దేశమును ప్రేమించవలెననియు, దేశభారమును ప్రతియొక్కరును కొంత వహింపవలెననియు, ప్రతివ్యక్తికి విద్యవచ్చియుండవలెననియు, ఒకరికి విద్యలేకుండినను వింపేయాపు ఆటంకమేనని యు, విద్యలేని గ్రుడ్డివానిని గాంచి యందరు పశ్చాత్తాపము పడవలెననియు, మనము ప్రతిమానవునికి జగనము వ్రాయను నేర్పవలెనను కట్టడి చేసికొనవలెననియు, ఉపాధ్యాయవృత్తి జవాబుదారీ గలదనియు తమ ప్రారంభోపన్యాసమున సూచించిరి.

కనిగిరి రేంజీ స్కూళ్ల పరీక్షాధికారులగు శ్రీ పి ఎల్ నారాయణపంతులు బి ఏ యల్ టి గారు దేశముయొక్క యార్థిక స్థితియంతయు ప్రాథమిక విద్యపైననే యాధారపడియున్నదనియు, అందుచే నుపాధ్యాయవృత్తి పవిత్రమైనదనియు, ప్రస్తుత వేతనములు స్వల్పములనియు, ఉపాధ్యాయుల బాధ్యత అల్పము కాదనియు, నడవడి యోగ్యతలు మంచివైనచో ప్రాథమిక విద్య వృద్ధి చెందుననియు, కష్ట నిష్ఠురముల సభలమూలమున ప్రభుత్వమునకు విన్నవింపవలయు ననియు, శ్రద్ధోత్సాహములు లేకపోవుటచే సభలు ఫలవంతములగుట లేదనియు, ఇందులకు కారణములు అధికారుల వలనలోపాలు పొవుట స్వతంత్రశక్తి ప్రార్థనముగా లేకుండుటేననియు, కార్యక్రమమున శ్రద్ధోత్సాహముల కనుసర్ప వలెననియు యుపాధ్యాయుల యోగ్యతలు పరీక్షించుట కనుకూల ముండవలెననియు, పోటీపరీక్షలు జరిపి బహూకరింపవలయుననియు, పురోభివృద్ధికి సంఘము లే కారణములగు యని హితబోధ నొసగిరి. కార్యదర్శి వార్షిక నివేదికను చదివిరి.

ప్రాచీన హైందవ విద్యావిధానమునుగూర్చి శ్రీ వెన్నెలకంటి గోపాలరావు పంతులు బి ఏ గారు విద్య, భావమయము, ఇంద్రియములద్వారా నేర్చు విధము, ఆత్మ పరమాత్మలభేదము, ఐహిక, ఆముష్మిక, ఆధ్యాత్మిక విద్యలు, విద్య లభించు మూడువిధములు, పూర్వజన్మసుకృతము, స్వానుభవము ఇతరులనుండి యనుభవము, శంకర రామానుజ మతములు, వారి బోధనలు, బదరిక, నైమిశారణ్యములు, తక్షశిల నలందాది విశ్వవిద్యాలయములు, కాశ్మీర, కాశీ, మధురాదిపట్టణములలోగల గురుకులముల విధ ఫలితములు, అరిషడ్వర్గముల వశింపు, మైత్రేయి, కబీరు, శంకర గార్గేయాదుల యాధ్యాత్మికవిద్య, దాని యౌన్నత్యములను విపులీకరించుచు నుపన్యసించిరి. శ్రీ బత్తిన పెరుమాళ్ల నాయుడు బి ఏ యం, యల్ ఏ గారు దేశమును ప్రేమింపవలెననియు, ఉపాధ్యాయులు తమ విధులను శ్రద్ధతో నిర్వర్తింపవలయుననియు, ప్రారంభవిద్య పూర్వప్రస్థితి, పూర్వపు టుపాధ్యాయుల ఆర్థికస్థితి ప్రభుత్వ పన్నువసూళ్లు, గ్రామస్థుల నిరాదరణలును, హార్టాగుకమిటీవా రుపాధ్యాయులస్థితిని వర్ణించినవిధము, విద్యావన్నభారము దాని నిరాదరణ, పరిపాలనావిధానమున కాదగు మార్పులు స్థానికసంస్థలలో గల లోపములు, ద్వంద్వపాలనా కష్టములు, స్త్రీవిద్యావశ్యకత, స్త్రీలు, బోధించుటలో గల శ్రేయము బోధనాపద్ధతులలో చెందదగు మార్పుగూర్చి యుపన్యసించిరి. శ్రీ ఓగంటి వెంకటసుబ్బయ్య పంతులు బి ఏ గారు, దేశచరిత్రము నెరిగి దేశమును ప్రేమింపవలెననియు ద్రావిడులు, ఆర్యులు, వారి ప్రవేశము దేశపు పూర్వప్రఔన్నత్యము, భాగ్యదశ, వైద్యశాస్త్రములలోగల నత్యుత్తమమైన ప్రజ్ఞ, శాస్త్రజ్ఞానులకు మహానుభావుల క్లుప్త చరిత్రము, ద్రావిడభావ, హిందూరాజ్యము ఆంగ్లరాజులవశే మసులలో గల్గిన మార్పులు కార్యక్రమములగూర్చి బోధించిరి. తాలూకాకు వల్లగువంగువ విమయ నిర్ణయ సభాసభ్యుల నెన్నుకొనుటతో రాత్రి 8-30 గంటలకు సభ నిలుపబడెను. 27-12-29 ఉదయము 8 30 సబ్జక్టు కమిటీవారు సమావేశమై చిత్తుతీర్మానముల చర్చించి దాదాపు 60 తీర్మానములు స్థిరపరచిరి. మధ్యాహ్నము 3 గంటలకు మహాసభవారు తిరిగి సమావేశమైరి. మనము తిను ఆహారముగూర్చి డాక్టరు కృష్ణరావు పంతులుగారు, ఉపాధ్యాయులకు నూతనలగూర్చి శ్రీ టి డి కృష్ణరావుపంతులు బి ఏ, ఎల్ టి గారును నుపన్యసించిరి. వెంకటరామ్, మారుతీరామ్, రామాకంపెనీలవారు తమ పుస్తకములను ప్రదర్శించి పంచాంగములను, కేటలాగులను పంచిపెట్టిరి. మహాసభవారు విషయనిర్ణయసభవారి తీర్మానములలో 53 వి మాత్రము స్థిరపరచిరి. నిబంధనలు సవరించుటకు సబ్ కమిటీవారి నెన్నుకొనుచు వారి తీర్మానములకు తమ యంగీకారమును మహాసభవారు సూచించిరి. పిమ్మట స్థాయిసంఘమునకు ఎన్నికలు జరిగెను. అందు శ్రీయుత బెజవాడ రామచంద్రారెడ్డి బి. ఏ ఎం ఎల్ సి పి డి బి గారు అధ్యక్షులుగను, గొంట్లా శ్రీరాములుశ్రేష్ఠి బి ఏ బి ఎల్ గారు ఉపాధ్యక్షులుగను, చ తు ర్వే దు ల సూ ర్య నా రా య ణ గా రు ప్ర ధా న కా ర్య ద ర్శి గ ను పెట్లూరు వరదయ్య, యస్ బి వి కుమారస్వామి, ని రామానుజమొదలియారు గారలు గ్రూపుసెక్రటరీలుగను ఎన్నుకొనబడిరి. వాల్లపగ్రూపుసెక్రటరీ యెన్నికలో కొంత కలకలము జరిగి ప్రస్తుత మెన్నికలు నిలుపబడెను. రాబోవు పదవ మహాసభను దర్శిడివిజనులో జరుపదలచి యాహ్వానించిన శ్రీయుత తాళ్ల్యూరు శ్రీరాములుగారికోరికను మహాసభవారు వందనములతో స్వీకరించిరి. అధ్యక్షుని యుపసంహారోపన్యాసముతోను ఆనోహ్యనందన సమర్పణములోను అభినందనపద్యరత్నములతోను సభ ముగింపబడెను.

సబ్ కమిటీవారు 28-12-29 తేదీన ఉపాధ్యక్షులవారి అధ్యక్షతక్రింద సమావేశమై ఆంధ్రరాష్ట్ర విద్యాసంఘమువారు నిర్ణయించిన విధులను కొంత సవరించి ముందు జరుపవలసిన కార్యక్రమమును గురించి చర్చించిరి.

ఈ మహాసభను ఏలోపములును లేక యుచితభోజనవసతులతో జయప్రదముగా నెరవేర్చుటకు శక్తివంచనలేక పాటుబడిన కనిగిరితాలూకా యుపాధ్యాయ బృందమునకును, పట్టణములోని విద్యాభిమానులగు దాతలకును, ఆహ్వానసంఘమువారికిని, మహాసభకు తమ చర్చిహాలు నొసగిన రెవరెండు జె హెచ్ బ్రాక్ డి, డి ఎస్క్వయరు గారికిని భోజనాదికములకు గృహవసతిని గలుగజేసిన శ్రీయుత పెట్లూరు రామకృష్ణయ్యపంతులు గారికిని, ఉపాధ్యాయుల ప్రోత్సహించి కార్యక్రమమునకు దింపిన శ్రీ పి యల్ నారాయణపంతులు, పెట్లూరు వరదయ్యపంతులుగార్లకును పరమేశ్వరుడు సర్వసంపదల నను గ్రహించుగాక!

చతుర్వేదుల సూర్యనారాయణ,
బుచ్చిరెడ్డిపాలెం　　　　　కార్యదర్శి

కృష్ణాజిల్లాలో మోటారు బస్సులసమ్మె

ఆంధ్ర దినపత్రికయందు మండలవాసిగారు వ్రాసిన విషయమును చూచినాను. బస్సుల యజమానులు గత 15 దినముల నుండియు సమ్మెకట్టువిషయమును గురించి మండలములో నున్న పెద్దమనుష్యులలో చాలమంది సలహాను తీసికొనియు సమ్మెకట్టుటకు నిశ్చయించుకొన్నట్లు రూఢిగా తెలియుచున్నది.

నేను యీరోజున కొంతమంది యజమానులతో మాట్లాడగా వారు చెప్పినదేమనగా "మేము బస్సుసర్వీసు యింతవరకు నుండి చేయుచున్నాము రోడ్డును డిస్ట్రిక్టు బోర్డువారు బాగుచేయుటలేదు అందువల్ల ప్రతిదినము బస్సుల క్రొత్తటైర్లు, కమాను కట్టలు చేయవలసి వచ్చుచున్నది. అదియుగాక లైసెన్సు ఫీజు గత సంవత్సరముకన్న యీసంవత్సరము రెండున్నర రెట్లు పెరిగినది. ఇంకను పెరుగనున్నది. యిప్పటికే బస్సు 1 కి సంవత్సరమునకు రు 2500-0-0 లు నష్టము వచ్చుచున్నది. సర్వీసును ఆపినయెడల కార్లు చెడకుండా ఉండును. ఏజిల్లావారైన ఖరీదునకు దీసికొందురు. గనుక ది 18-1-30 తేదీనుండి స మ్మె క ట్టు ట కు ని శ్చ య ము చే సి నా ము" అని చెప్పినారు. మరియు బస్సుల యజమానులు చాలమంది, డ్రయివర్లకు, కండక్టర్లకు 18 వ తేదీనుంచి పని మానుకొనవలసినదిగా చెప్పినట్లు తెలిసినది. జిల్లాయంతయు, యీ సమ్మెవార్త తెలిసినప్పటినుండియు, బస్సులు లేనియెడల ప్రయాణసౌకర్యములు పోవుననియు నింతవరకు సుఖముగా నుంటిమనియు దీనికంతకు కారణభూతులు కృష్ణా జిల్లాబోర్డువారనియు దలంచుచున్నారు. దీని విషయమై జిల్లలోని కొందరు పెద్దలు, జిల్లా కలెక్టరుగారివద్దకు రాయబారము వెళ్లి లైసెన్సు ఫీజును తగ్గించవలసినదిగ కోరుదురనియు తెలిసినది. బస్సుల యజమానులు సమ్మెకట్టును ప్రారంభింపగానే, డిస్ట్రిక్టు బోర్డువారే స్వయముగా బస్సుసర్వీసు నేర్పరచెదరనియు చెప్పుకొనుచున్నారు. ఇది నిజముకాదని తెలియవచ్చినది. డిస్ట్రిక్టుబోర్డు మెంబర్లు 1 ఆట్లూరు శీతారామయ్యగారు, 2 సుంకర నరసింహంగారు, 3 కామమాను పిచ్చయ్యగారు, 4 కనపర్తి వెంకటనారాయణగారు, 5. పర్సా నారాయణగారు, ఈ అయిదుగురు బస్సుల యజమానులను కలుపుకొని, ప్రెసిడెంటుగారివద్దకు లైసన్సు ఫీజును తగ్గింపవలసినదిగా కోరుటకు వెళ్లెదరని తెలియుచున్నది. ముందేమి జరుగనున్నదో చూడవలయును.

సత్యవాది



మామూలు సలహా

బ్రిటీషు పత్రికలలో చాలవరకు నిర్బంధ ప్రయోగమే శరణ్యమని సలహానిచ్చుట, వింతగాదు జాతీయోద్యమము పైకి వచ్చునపుడెల్ల, ఇట్టిసలహా నిచ్చుట మామూలయినది ఇట్టి మార్గమువలన, జాతీయోద్యమమునకు తాత్కాలికముగ నిరోధము గలిగినను, అయ్యది ద్విగుణీకృతశక్తితో పైకి వచ్చి ఎల్లెడల వ్యాపించుట తటస్థించుచుండును అధినివేశస్వాతంత్ర్యోద్యమమును నిర్బంధములచే, నెటుల నణచివేయ వీలులేక పోయెనో, సంపూర్ణ స్వరాజ్యోద్యమమును గూడ ఇట్టి సాధనచే నణచివేయ వీలుండదని, బ్రిటీషు ముఖ్యులెంతత్వరలో గ్రహించిన నంతమేలు నిర్బంధముల మూలమున, తాత్కాలికవిజయము గలిగినటుల గనుపించినను, త్వరలో నయ్యది అదృశ్యమై స్వేచ్ఛాశక్తి వెల్లివిరియక మానదు. అయినను ఇంతకు పూర్వము విఫలమయిన పద్ధతులనే అవలంబింప వలయు నని, బ్రిటీషు పత్రిక లేకగ్రీవముగ ఘోషించుచున్నటుల, ఫ్రీప్రెస్సు వార్తల బట్టి గ్రహింపవచ్చును. రౌండు టేబిలు సమావేశము నెట్టి సందర్భములలో నయినను భారతీయు లంగీకరించెదరని తలచిన పత్రికలకు పరిస్థితులు మరింత ఆశ్చర్యము గలిగించుటచే, ఇవి కారముల మిరియముల నూరుచున్నవి లాహోరు కాంగ్రెసు సభయందు గుమి గూడిన లక్ష కొలది జనసమూహమును వాలంటీరులు సరియగు రీతిని వశపరచికొని, పోలీసు సహాయముతో నిమిత్తము లేకుండ తమ ధర్మమును నిర్వహింపగలిగిరి

ఈ సంగతి, లండను టైమ్సు పత్రికా విలేఖకునికి దుఃఖము కలిగించెను వాలంటీరుల కింతయధికార మిచ్చుట వీరి కిష్టములేదు. ఇట్టిసేవాదళమును అణచివేయవలయు నని, యితడు సలహా నిచ్చుచున్నాడు పోలీసువారు లేనిది లా-ఆర్డరులు సురక్షితముగ నుండవను వాదము నిరాధార మగుటచేతను, ప్రజలే శాంతిసంరక్షణబాధ్యతను వహింపగల రని లాహోరు కాంగ్రెసు సభ ఋజువుచేయుటచేతను, టైమ్సు పత్రికాప్రతినిధి దేశసేవకబృందమును అణచి వేయవలయు నని కోరుటకు కడుపుమంట దీర్చికొనుట దప్ప వేరుకారణము గనుపింపదు. కాంగ్రెసు సభాధ్యక్షుని ఊరేగింపు అసమానవిజయము బడయుట, వీరి కెంతకంటకముగ నున్నదో ఊహింపవచ్చును మాంఛెస్టరు గార్డియను పత్రిక గూడ నిర్బంధప్రయోగమునే పురికొల్పుచున్నది. డెయిలీ ఎక్స్‌ప్రెస్సు పత్రిక దృఢపరిపాలనావశ్యకతను చాటుచున్నది మార్నింగు పోస్టు పత్రికకు మరింత సందు దొరకినది. పంజాబు ప్రభుత్వమువారు కాంగ్రెసుకు లొంగిపోయి, ఐచ్ఛికభటులను స్వేచ్ఛగ దిరుగ నిచ్చిరట. అతివాదులను ఏవిధముననైనను వెనుకంజవేయక అణచివేయవలయు నని "సన్డే టైమ్సు పత్రిక" కోరుచున్నది. డెయిలీ మెయిలు పత్రిక ఇదివరకే ఇర్విను ప్రభువుగారిని, బాల్డువినుగారిని అతివాదులకు లొంగిరని నిందించెను. ఇట్టి యూహానే, ఈమారు మరింతగ బలపరచుచున్నది.

బ్రిటీషుపత్రికలు కాంగ్రెసు పక్షమువారిని నిందించుటతో తృప్తిజెందుటలేదు మితవాదులుగూడ స్వప్నప్రపంచమునందే నిలిచియున్నా రని, డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక తూలనాడుచున్నది కారణ మేమి? మితవాదసభాధ్యక్షు లగు సర్ ఫిరోజిషా సెత్నా గారు తమ ప్రసంగమునందు అధినివేశ స్వాతంత్ర్యమును వెంటనే ప్రసాదింపవలయు నని కోరుటయే దీనికి కారణము. దీనినిబట్టి మితవాదులకోర్కెల నయినను దీర్పవలయునని, బ్రిటీషుపత్రికలు సలహానీయక పోయినను, కాంగ్రెసుపక్షమువారిని అణచుటకు మాత్రము వీరు తోడ్పడవలయునని కోరకమానవు శ్రీనివాసప్రభృతులకు బల మగు పక్షము గాని, స్పష్టమగు కార్యక్రమముగాని లేనందులకు, మాంఛెస్టరు గార్డియనుపత్రిక చింతించుచున్నది ఎక్కువ పలుకుబడి గల కాంగ్రెసుపక్షము అధినివేశస్వాతంత్ర్యముతో తృప్తిజెందనపుడు, అధినివేశ స్వాతంత్ర్యమును వెంటనే ప్రసాదించుటకు బ్రిటీషు పార్లమెంటు సభ కెటుల సాధ్యమగునని, మాంఛెస్టరు గార్డియనుపత్రిక మితవాదనాయకులను ప్రశ్నించుచున్నది. ఈప్రశ్న కర్థము తెలిసియే యున్నది అధినివేశస్వాతంత్ర్యమయినను అసంభవ మనియే అర్థమగును నిన్నటిదినము అతివాదులు కోరిన కోర్కెనే, నేటిదినము కోరెడి మితవాదపక్షమున కెట్టివిలువ యుండునని, ఈ పత్రిక యడుగుచున్నది అందుచే అధినివేశస్వాతంత్ర్యము నయినను వెంటనే ప్రసాదింపవలయు నని, మితవాదులు కోరగూడదని తేలును. నిర్బంధప్రయోగసందర్భమున మాత్రము, వీరి తోడ్పాటుకావలయును. బ్రిటీషుపత్రికల వ్యాఖ్యలు, బ్రిటీషు ప్రభుత్వదృక్పథమును తెలుపుచున్న యెడల, మితవాదులు గూడ కాంగ్రెసులక్ష్యమును త్వరలో నంగీకరించెద రని నమ్మవచ్చును

ఆలమూరు గ్రామపునర్నిర్మాణసంఘనివేదిక

సహకారోద్యమమును గ్రామ పునర్నిర్మాణమునకై వినియోగించుటలో, ఆలమూరు మిగుల ప్రసిద్ధి గాంచెను. గ్రామ పంచాయతులద్వారా యీకార్యము జయప్రదముగ నెరవేర్పబడుచున్నది గ్రామ పునర్నిర్మాణ కార్యనివేదిక, గ్రామపంచాయతులు, సహకార సంఘములు, రయితు సంఘములు, విద్యావ్యాప్తి, వైద్యసహాయము, మద్యపాన నిషేధము, నిమ్నజాత్యుద్ధరణము, ఆరోగ్యవారము, పశుసంపత్తి, వ్యాయమముల విషయమున నెట్టికృషి జరిగెనో వివరించెను సహకార సంఘము లొసగిన ధనసహాయమువలననే, పంచాయతులు తమ విధులను నెరవేర్ప గలిగెను నీటి సదుపాయములు, బాటలు, గ్రామ పారిశుధ్యము, విద్యాభివృద్ధి, ఆరోగ్యము, వైద్యసహాయము, పుస్తకభాండాగారములు, ముఖ్యవ్యవహారములలో గ్రామపంచాయతులు శ్రద్ధతో కృషి సలిపినటుల, నివేదికబట్టి గ్రహింపవచ్చును. ఆలమూరు గ్రామపంచాయతి, కపిలేశ్వరపురం గ్రామపంచాయతి, చొప్పెల్లగ్రామ పంచాయతి, పెదపళ్ల గ్రామపంచాయతి, అంగర గ్రామ పంచాయతి, జొన్నాడ గ్రామపంచాయతి, పినపళ్లగ్రామపంచాయతి, నంధిపూడి గ్రామపంచాయతి, మూలస్థానం పంచాయతి, చింతలూరు గ్రామ పంచాయతి, వెనికేరు పంచాయతి, కలవచర్ల పంచాయతి సంఘములు సలిపిన కృషిని, ఛాయాపటములతో సహా నివేదిక పొందుపరచుచున్నది. విద్యావిధాన మెటుల వ్యాప్తిగాంచుచున్నదో వివరింపబడెను. వైద్యసహాయము, నిమ్నజాత్యుద్ధరణము, కద్దరు, వ్యాయామముల గూర్చి గ్రామ పునర్నిర్మాణ సంఘమువారు ప్రశంసాపాత్రముగ పాటుబడిరి. గ్రామపునర్నిర్మాణ సంఘనివేదికలోని యంశముల నన్నిటిని పొందుపరచుట కిట స్థలము చాలదు. కాని, నివేదికను జదివిన వా రెల్లరును, గ్రామపునర్నిర్మాణమునట్ల ప్రజలు శ్రద్ధ వహించుచో, ఎట్టిలాభము గలుగునో, స్వపరిపాలనస్థాపనము కిది ఎటుల తోడ్పడునో గ్రహించుటకు వీలగును. ఇకార్యమును జయప్రదముగ నిర్వహించుచున్న నరసింహ దేవర సత్యనారాయణ గారికిన్ని, శ్రీ రాజా వరేలు ఖానా వెంకట సుబ్బారావుపంతులుగారికిని మా యభినందనముల దెలుపుచు, రాబోవు నివేదిక యింతకన్నను సత్వరాభివృద్ధి జూపి, నిర్మాణ కార్యక్రమమునకును, గ్రామపునరుజ్జీవమునకును ప్రోత్సాహ మొసగుగాక యని యాశించెదము.

శాసనసభ్యులరాజీనామా నెహ్రూగారి ఎచ్చరిక

కాంగ్రెసు పక్ష శాసనసభ్యు లందరకును, తత్పక్షనాయకు లగు పండిత మోతీలాల్ నెహ్రూ గారు పంపిన లేఖ, శాసనసభ్యత్వములకు వెంటనే రాజీనామా నీయవలసిన యవసరమును వెల్లడిజేయుచున్నది ఇంతకుపూర్వము, వీరు అసోసియేటెడు ప్రెస్సుద్వారా తమ విన్నపమును ప్రచురించిరి. ఇప్పుడు సభ్యులందరకును ప్రత్యేకముగ దెలియజేయుచున్నారు ఎన్నికలకుపూర్వము కాంగ్రెసుప్రమాణ పత్రికపై సంతకముజేసినవా రెల్లరును కాంగ్రెసు సభ గోరినపుడు తమస్థానములను విడువవలసిన యవసరము గలదు కొందరు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగ నిలువక, పిమ్మట కాంగ్రెసుపక్షమున జేరినవారు గలరు వీరుగూడ కాంగ్రెసు శిక్షణకు లోబడి తమస్థానములను విడనాడవలయునని, నెహ్రూ గారు కోరుచున్నారు పండిత మోతీలాల్ నెహ్రూ గారి పిలుపు నాలకించి, కాంగ్రెసుసభ్యులు వెన్వెంటనే తమ కర్తవ్యమును నిర్వహించి, కాంగ్రెసు గౌరవమును పెంపుజేసెదరని నమ్మెదము కాంగ్రెసు డెమోక్రటిక్కు పక్షమువారు గూడ శాసనసభ్యులను రాజీనామా నీయ గోరుచున్నను, వీరి తత్వము జూచిన, మరల ఎన్నికలకు నిలువ నంగీకరించెదరేమో యని అనుమానము గలుగుచున్నది. అన్ని పక్షములతోను వీరు సాధ్యమగునంతవరకు తోడ్పడెద రను వాక్యముల ననుసరించి శాసనసభాకార్యక్రమము విషయమున గూడ తోడ్పడెదరేమో తెలియదు కాంగ్రెసు వ్యవహారములలో వివిధ రాష్ట్రములకును స్వాతంత్ర్య మీయవలయు నని, నూతనపక్షమువారుగోరుచున్నారు. ఇందువలన వివిధ రాష్ట్రములును వేర్వేరు మార్గముల ద్రొక్కుటకు

ఆంధ్రపత్రిక

అనుబంధము

చెన్నపట్టణము 1930-వ సం॥ జనవరి నెల 4-వ తేది శనివారము

లాహోరు కాంగ్రెసు

ఆమోదింపబడిన తీర్మానములు

పరామర్శ తీర్మానములు

1 జతీనుదాసు - ఫూంగీ యు. విజయగార్లు శ్రేష్ఠతమమగు త్యాగ మొనరించినందుల కీమహాసభవారు వారిని ప్రశంసించుచు వారికుటుంబము లకు సానుభూతి నందజేయుచున్నారు. ఆత్మనిర్మూలనమునకు భారతదేశమునందున్న విదేశప్రభుత్వమే కారణమని గూడ నమ్ముచున్నారు.

(2) భారత కాంగ్రెసు స్థాయిసంఘమునకు వెనుక కార్యదర్శిగానుండిన పండిత గోకర్ణనాథ మిశ్రగారును ప్రొఫెసరు బి. ఎం. పరంజపిగారును శ్రీయుత పి. భక్తవత్సల నాయుడుగారును రోహిణీకాంతగారును ఆర్. కే. లాహిరీగారును దివంగతులైనందుల కీమహాసభవారు సంతాపమును వెల్లడించుచున్నారు

వైస్రాయి సమాశ్వాస తీర్మానము

2 "రాజప్రతినిధి రైలుమీద బాంబు దౌర్జన్యము జరుపబడినందులకు ఈ మహాసభవారు మిక్కిలి చింతిలుచున్నారు. ఇట్టి దౌర్జన్యములు కాంగ్రెసువ్యవస్థకు విరుద్ధము లగుటయేగాక జాతీయోద్యమమునకు గొప్పహానినిగూడ కలుగజేయుచున్న వని యీమహాసభవారు మరల స్థిరీకరించుచున్నారు. ఇట్టి దారుణమునకు పాల్పడినను దైవానుగ్రహమున నెట్టి ప్రమాదమును కలుగకుండ యిర్విన్ప్రభువు-ప్రభ్వీగార్లు, వారి యుద్యోగులు, బీదలగు వారి పరిజనులు మున్నగువారందరను సురక్షితులుగా నున్నందులకు ఈమహాసభవారు వారినందరిని సమాశ్వాసించుచున్నారు."

సంపూర్ణస్వాతంత్ర్య తీర్మానము

3 "రాజప్రతినిధియొక్క ప్రకటనకు ప్రత్యుత్తరముగా భారతజాతీయనాయకు లందరును సమావేశమై ఢిల్లీలో చేసిన ప్రకటనమునందు సంతకము చేసినందులకు ఈ మహాసభవారు వర్కింగ్ కమిటీవారి చర్యను సమర్థించుచున్నారు

భారతస్వరాజ్య సమస్యను శాంతియుతముగా పరిష్కరించుటకు రాజప్రతినిధి చేయుచున్న ప్రయత్నములను ఈ మహాసభవారు శ్లాఘించుచున్నారు

మరియు రాజప్రతినిధికిని గాంధి నెహ్రూలకును జరిగిన సమావేశముయొక్క పర్యవసానమును విచారించి ప్రస్తుతస్థితిగతులలో లండనులో జరుపదలచిన రౌండుటేబిల్ సమావేశమునందు కాంగ్రెసువారు పాల్గొనుటవలన నేమియు లాభము లేదని ఈ సభవారు తలచుచున్నారు.

పోయిన సంవత్సరము కలకత్తా కాంగ్రెస్ మహాసభా తీర్మానానుసారముగా కాంగ్రెస్ విధానమునందు 'స్వరాజ్యము' అను మాటలకు అర్థము 'సంపూర్ణస్వాతంత్ర్య' మని యీ సభవారు ప్రకటించుచున్నారు

మరియు నెహ్రూ నివేదిక యింతటితో రద్దయిన దని ఈ సభవారు ప్రకటించుచున్నారు

మరియు కాంగ్రెసువాదు లందరును భారతదేశమునకు సంపూర్ణస్వాతంత్ర్యసిద్ధికొరకై ప్రత్యేక ప్రయత్నములను గావింపవలెనని యీసభవారు కోరుచున్నారు

సంపూర్ణస్వాతంత్ర్యకార్యక్రమము నేర్పాటు గావించుటకు ఉపక్రమణికగాను ఇప్పుడు సంపూర్ణస్వాతంత్ర్యముగా మార్చబడిన కాంగ్రెసు ఆదర్శములకు అనుగుణముగా చేయుటకుగాను భారతశాసనసభలను, రాష్ట్రీయ శాసనసభలను, ప్రభుత్వమువారిచే నేర్పాటుచేయబడిన ఉపసంఘములను బహిష్కరింపవలెనని యీ సభవారు తీర్మానించుచున్నారు. రాబోవు ఎన్నికలలో ప్రత్యక్షముగా గాని పరోక్షముగాగాని కాంగ్రెసువాదులు పాల్గొనరాదు ప్రస్తుతము శాసనసభలలోనున్న కాంగ్రెస్వాదు లందరును, కమిటీలలో నున్నవారను తమతమసభ్యత్వస్థానములకు రాజీనామా నిచ్చి కాంగ్రెస్ నిర్మాణకార్యక్రమమును తీవ్రముగా కొనసాగింపవలసిన దని ఈసభవారు కోరుచున్నారు

తగిన సమయమునందు శాసనోల్లంఘనమును పన్నుల నిరాకరణమును అ. భా. కా. సంఘమువారు ప్రారంభింపవలెనని ఈసభవారు కోరుచున్నారు. ఈ పన్నుల నిరాకరణమును, శాసనోల్లంఘనమును కొన్ని కొన్ని ప్రత్యేక స్థలములందుగాని ఇతరచోట్లగాని తమకు తోచిన కట్టుదిట్టములతో అ. భా. కా. సంఘమువారు చేయవచ్చును"

స్వల్పసంఖ్యావర్గములకు సంరక్షణ

4. "నెహ్రూనివేదిక రద్దయినందునను, స్వాతంత్ర్య ప్రభుత్వమునందు సాంఘికసమస్యలు జాతీయదృష్టితో పరిష్కరింపబడుననియు నమ్ముచుండుటచే సాంఘికసమస్యలపట్ల కాంగ్రెసు విధానము వేరుగ ప్రకటింప నవసరములేదు. కాని నెహ్రూ నివేదికయందు సూచింపబడిన సాంఘిక సమస్యా పరిష్కార విధానము పట్ల శిక్కులను మహమ్మదీయులను మరికొన్ని అల్పసంఖ్యావర్గములును అసంతృప్తి వెలిబుచ్చినందున, యికముందు దేదయిన నిర్మాణవిధానము సూచింపబడునపుడు అందుకు సంబంధించిన పక్షములవారికి సంతృప్తికరముగ నుండనిచో కాంగ్రెసువంస్థ యంగీకరింపదని యీ సభవారు నమ్మకముగ చెలుపుచున్నారు."

దేశీయసంస్థానము

5 దేశీయ సంస్థానములందలి ప్రజలకు సంస్థానాధీశులు బాధ్యతాయుతప్రభుత్వమొసంగతగు సమయము చేకూరినది. కావున ప్రజల వాక్స్వాతంత్ర్యము సభలజేసికొను అధికారము ప్రాణధనసంరక్షణము మున్నగునవి యొసంగుచు చట్టము గావింపవలెనని యీ సభవారు సంస్థానాధీశులను కోరుచున్నారు

తూర్పుఆఫ్రికా భారతీయులు

6 "తూర్పు ఆఫ్రికాయందు భారతీయులు పట్టుదలతో నుండి తమ జాతీయభావమును ప్రకటించినందుకు వారిని ప్రశంసింపవలెను. ఆ సౌఖ్యమునైన త్యజించి యీ మధ్యనే ఆదేశమునకు వెడలివచ్చిన శ్రీమతి సరోజినీనాయుడుగారిని కాంగ్రెసుసభ అభినందించుచున్నది. సాంఘిక ప్రాతినిధ్యములను, ఆస్తిగల భారతీయులకు గూడ ఓటింగు అధికార మియ్యక అనవసర భేదములు పాటించు నిర్మాణవిధానము యెట్టిదిగూడ భారతీయులకు సంతృప్తికరముగ నుండజాలదని యీ సభవారు తలంచుచున్నారు"

సక్లత్వాలాగారి ప్యాసుపోర్టు

7 "శ్రీ శాపూర్జి సక్లత్వాలాగారు పార్లమెంటు మాజీసభ్యులను ఇంగ్లాండులోను యితర విదేశములందున్న యితర భారతీయులును తిరిగి స్వదేశమునకు రాగోరినపుడు అనుమతిపత్రముల నివ్వకుండుటను యీ సభవారు నిరసించుచున్నారు."

కాంగ్రెసు తేదీ మార్చుట

8 కాంగ్రెసులో పేదవారను, సామాన్యజనమును ఎక్కువ ప్రాతినిధ్యము వహింపవలసియున్నందనను, డిసెంబరు ఆఖరున సభ జరిపినచో పేదవారు చలినుండి సంరక్షించుకొనుటకు ఎక్కువవస్త్రములు మున్నగువానికొరకై చాల వెచ్చింపవలసియున్నందునను, యింక ననేకవిధముల వారికి అసౌకర్యముగ నుండుటచేతను, కాంగ్రెసు సభ యికముందు ఫిబ్రవరి లేక మార్చి మాసములలో జరుపుటకు సభను ఆహ్వానించు రాష్ట్రసంఘములతో సంప్రతించి వర్కింగుకమిటీవారు నిర్ణయించవలెను

ఆంధ్ర అగ్నికుల క్షత్రియ

ఉపసంఘము

బెజవాడలో ద్వితీయవార్షికోత్సవము

ఆహ్వానసంఘాధ్యక్షుని యుపన్యాసము

ప్రపంచమున దేశసంఘములు, జాతిని, నేదేశమున వృద్ధి బొందినవిగా మనము చూచుచున్నారో యవియన్నియు సక్రమపద్ధతులపై క్రమక్రమముగా వర్ధిల్లినవిగానే కనపడు చున్నవి. ఏవిషయములలో నైనను శీఘ్రముగా నున్న స్థితి ... [illegible]

[illegible]

ప్రతిఫలాపేక్ష లేని కృషియే మానవులయొద్ద మని ... [illegible]

బలుసాడ జనార్దనము గారి అధ్యక్షోపన్యాసము

సభాసదులారా!

వేల కేళినను, పాలించినను, ఆలకాలించినను, జేర ... [illegible]

ఆదియందుండి మనజాతి ... [illegible]

ఇప్పుడున్న జనాభా (Census) లెక్కయందు ... [illegible] ... యూనివర్సిటీ డిగ్రీ (University degree) ... [illegible]

[illegible]

కాలండరుల స్వీకారము

ఈదిగువ క్యాలండరులను కృతజ్ఞతతో నందుకొంటిమి

1. ... [illegible] కాలెండరు ... కలకత్తా, మదరాసు, ... [illegible]

2. ... [illegible] కాలెండరు 318 ... మదరాసు ... [illegible] ... ఇది పెద్ద కాలెండరు

3. ఇండియా ప్రింటింగు వర్క్సు కాలెండరు ... [illegible] మదరాసు ... [illegible]

4. ... [illegible] కాలెండరు ... [illegible]

5. ... [illegible] కాలెండరు 95 ... [illegible]

6. ... [illegible] 31-1-30 ... [illegible]

7. ... [illegible] కాలెండరు 286 ... మదరాసు ... [illegible]

ఉమ్మిడి రామయ్యా సెట్టి, గురుస్వామి సెట్టి కంపెని — మదరాసు ... [illegible] ... 175 ... [illegible]

ఉచితము

[illegible] ... 112 ... [illegible] ... 1-8-0 ... [illegible] ... 0-3-0 ... [illegible]

చిరుతొనూరు

2 తేదీ ... [illegible]

కేథరిన్

గ్రంథకర్త — శరణు రామస్వామి చౌదరి

[illegible] ... వెల 0—4—0

ఆంధ్రపత్రికా కార్యాలయము, మదరాసు

సత్యమూర్తిగారు తమతప్పు నొప్పుకొనుట!

"అధ్యక్షుడు బజాజుగారి సూచన సక్రమ మయినదని నుడివినవెంటనే మేము వెడలిపోయి యుండవలసినదే"

లాహోరు, జనవరి 3:—అ. భా. కాం. సం. లో జరిగిన సంభవమును గురించి కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీ పండిత జవహిరిలాలు గారు నిన్నటి దినమున నొక ప్రకటనను గావించియుండిరి. దానికి బదులుగా శ్రీయుత ఎస్. సత్యమూర్తిగారీ క్రింది ప్రకటనను గావించియున్నారు.—"అ. భా. కాం. సం ఘ సమావేశమునుండి వెడలివచ్చిన స్వతంత్రులను గురించి మేము గావించియుండిన ప్రకటనను విమర్శించుచు జవహిరిలాల్ నెహ్రూ అధ్యక్షులుగారు గావించిన ప్రకటన నాకు ఆశ్చర్యమును, అసహ్యమును కలిగించినది. అయ్యది వారిస్వభావమునకు విరుద్ధముగానే యున్నది. ఈ విషయమునకు సంబంధించిన వివాదములలో ప్రవేశించుటకు ఇష్టములేదని వారు ప్రప్రథమముననే నుడువుచున్నారు. కాని, వారు వివాదములలో ప్రవేశించక పోలేదు. కార్యనిర్వాహక సంఘ సభ్యత్వమునకు పేర్ల పట్టికను తయారుచేసినది జవహిరిలాలుగారా, లేక మరొకరా యనునది యంత ముఖ్యవిషయము కాదు. ఏలన, ఫలిత మొక్కటియే. మహాత్మాగాంధిగారు సూచించిన పేర్ల పట్టిని ఒకేసారిగా వోటునకు పెట్టుటకు సభికు లంగీకరించెదరా యను సంగతిని కనుగొనవలయునని బజాజుగారు గావించిన సూచనయు, బ్యాలటుపద్ధతిని కాక వ్యక్తుల పేర్లపయిననే వోట్లు పుచ్చుకొనవలయు ననుటయు శాస్త్రవిరుద్ధములును, ప్రజా ప్రభుత్వ విధులకు వ్యతిరేకములు అని నేను నుడివియుంటిని. అధ్యక్షులు నా యాక్షేపణలను తిరస్కరించి, బజాజుగారి సూచన సక్రమమైనదనియే తీర్మాన మొసంగిరి.

'సాంప్రదాయము' లేదు

కార్యనిర్వాహక సంఘ సభ్యుల పేర్లను అధ్యక్షుడు సూచించుటయు, వీనిని అఖిలభారతకాంగ్రెసు సంఘమువారామోదించుటయు నొక సాంప్రదాయముక్రింద నేర్పడిన దనుట నిజము కాదు. 'ఆకుగాము' గాంధీగారి పేర్లపట్టికపై వోట్లు పుచ్చుకొనవలసిన యవసరమే కలుగలేదని అధ్యక్షులు నుడువుట, అసలుసంగతిని విడిచి పెడత్రోవను త్రొక్కుటకు వేసిన యెత్తే! జవహిర్లాలు బజాజుగారి సూచన పైనధారియభిప్రాయమును వోట్లమూలకముగా నధ్యక్షులు కనుగొనిరి. సభ్యులనుకూలముగా నుండుటను గాంచి, వారు వోట్లవివరములను దెలుపు పనిలేదు.

పండిత జవహరిలాలుగారు తిరుగా నిరంకుశ మార్గము నవలంబించెదరని నే ననుకొనలేదు.

హెచ్చుసంఖ్యాకులగు సభ్యుల నిర్ణయమును సరకుగొనక, పండిత జవహరిలాలుగారు తిరుగా నక్రమముగా చరించెదరని నేనప్పుడు తలపలేదు. కేవలం ఓపనని నుడివిన పద్ధతి సరియైనది కాదని, క్రమమైన పద్ధతినే వారవలంబించెదరని నే ననుకొనలేదు. కాని, బజాజుగారి తీర్మానమునకనుకూలముగ వోట్లనొసంగిన అధికసంఖ్యాకులు శాంతస్వభావము కలవారు. ఈ సంగతిని దెలిసికొని, పండితులు తమయిష్ట వచ్చినరీతిని చరించిరి. నేను తొందరపాటుగాను, అమర్యాదగాను సంచరించితినని జవహరిలాలుగారు నుడువుచున్నారు. శాంతమును, సౌజన్యవర్తనమును వారిని జూచి నేను నేర్చుకొన దలచుటలేదు.

సత్యమూర్తిగారి 17 సంవత్సరముల యనుభవము

ఏలనన, విషయనిర్ణయసభలో నేమి, మహాసభయందేమి వారు తొందరపాటుగాను, అమర్యాదగాను సంచరించిన రీతిని నా యీ 17 సంవత్సరముల కాంగ్రెసు అనుభవములో నే అధ్యక్షుడునూ సంచరించి యుండలేదు. కామెట్టితప్పిదము నొనరింపనందున, అపేక్షకుల కట్టితనమూర్ఖతను గావించియుండలేదని జవహరిలాలుగారు డంబము పల్కుచున్నారు. వారు చెప్పవలసిన మాటే, చెప్పియున్నారు.

ఇంగ్లాండు దేశపు రాజుగాని, రోమాపురియందలి క్యాథలిక్ మతగురువగు పోపుగాని, పండిత జవహరిలాలుగాని ఎట్టి తప్పిదమునైనను నొనరించిరని నుడువుటకు వీలులేదు.

శేఠ్ జమ్నాలాల్ బజాజుగారి సూచన వోటునకు పెట్టబడినప్పుడు, మేముకూడా వోటు చేసియుండుట యొకగొప్పనేరముగా పండితులు చాటుచున్నారు.

జవహర్లాలు బజాజుగారి సూచన సక్రమమయినదే యని యధ్యక్షులేకుగాముగ నుడివిరో తత్క్షణమే మేము సభనుండి వెడలిపోయి యుండవలసినదని నేనుకూడా వొప్పుకొనుచున్నాను. సభ్య లలో నధిక సంఖ్యాకులు మాపక్షముననే యవలంబింతురని మాకు కొంతవట్టుకు విశ్వాసముండెను కాబట్టి మేము వోటింగునకు నొప్పుకొనుచుంటి నిజము కాదు. మొదటి నుండి తుదివరకు మేమాక్షేపించుచునే యుంటిమి.

కాంగ్రెసు వారి కార్యక్రమములో విశ్వాసమున్న వారినే కార్యనిర్వాహక సంఘములో చేర్చుకొనవలయునని యధ్యక్షులు పండిత జవహరిలాలుగారికిని, వారి సహోద్యోగులకును చెప్పదలచినదో దెలిసికొనకోరెదను. కాంగ్రెసు కార్యక్రమములో పండిత మాలవ్యాగారికి 1920 సం తరువాత కూడా విశ్వాసమున్నదనియే వారు నిన్న మొన్నటివరకు కార్యనిర్వాహక సంఘసభ్యులుగా నుండగలిగిరి? పోయిన అక్టోబరు నెలలో జరిగిన తమిళనాడు సమావేశములో 'సంపూర్ణస్వాతంత్ర్య' తీర్మానమును ప్రతిఘటించి, దానిని వీగిపోవునట్లొనరించిన వల్లభాయి పటేలుగారును, ఎల్లప్పుడు సంపూర్ణస్వాతంత్ర్యమునే లక్ష్యముగా నుంచుకొనిన జవహరిలాలు గారును ఏకమనస్కులగుట, ఎప్పుడు తటస్థించినట్లు?

నాకూ ఆశ్చర్యమే కలిగినది!

ఏ రోజునైతే ముఖ్యతీర్మానము నొకదానిని గావించి కాంగ్రెసు మహాసభ ముగిసెనో ఆ రోజునకే కాంగ్రెసువాదు లంకొందరు తగాదాల నారంభించి, కాంగ్రెసువారి ప్రయత్నములను ముల కనకేయజూచుట తమ కాశ్చర్యము కలిగించినదని పండితులు నుడువుచున్నారు. నాకు ఆశ్చర్యమే కలుగుచున్నది! కాని దీనికంతకును అధ్యక్షులే బాధ్యులని నేను నిస్సంకోచముగా చెప్పగలను. వారి ప్రకటన మొదటినుంచి తుదివరకు అనుచితముగానే యున్నది. కాని విషమంతయు రొపచేయున్నది ఇతరులకు లేనిపోని యుద్దేశ్యముల నంటిస్తు లారోపించకుండ యెట్లుండగలరు? కాంగ్రెసువారి యాజ్ఞలను పరిపాలింపకుండుట కేవలయినను నాకు దొరకవలయునని ప్రత్యేక పక్షము నొకదానిని స్థాపించుట కవకాశము దొరకువారని మేము నిరీక్షించుచుంటిమని పండితులు సూచాయగా చెప్పుచున్నారు. ఇది సన్నవ మానించుటనియే నాకు దోచుచున్నది. నా సహచరులు వారి మనస్సును వారే విశ్వబుచ్చెదరనుట నిశ్చయము.

ఒక్కటే యాజ్ఞ!

ఈమేదాని దేశీయమహాజనసభవారొక యాజ్ఞ నీ దయచేసి యున్నారు. కాంగ్రెసువాదులు శాసనసభలలోని తమ సభ్యత్వమునకు రాజీనామా నొసంగవలయు ననుటయే ఆ యాజ్ఞ. ఈ యాజ్ఞను తిరస్కరించు నుద్దేశ్యము మాకెన్నడును నుండియుండలేదు. మిత్రభావముతో వింపియున్న తమ సందేశమును పండితులొక 'విశ్వాసము' ప్రకటించుచు ముగించిరి. నేనను వారి ననుభవింప కోరవచ్చునా? 'ముందు ప్రబలసంఘర్షణ మనల నెదుర్కొనవున్న'దని యస్మద్దేశీయులు గ్రహించి, యీ అసహనభావమునకు నిరంకుశత్వమునకు నట్టి యవకాశమును నొసంగకుందురుగాక!

స్వామి గోవిందానందగారి ప్రకటన

"పండిత జవహరిలాలుగారి ప్రకటనను, దానికి సత్యమూర్తిగారొసంగిన ప్రత్యుత్తరమును కూడా తిలకించినాడను. సత్యమూర్తిగారు తమ ప్రకటనలో నుడివిన ప్రతివాక్కును నేను బలపరచుచున్నాను. ప్రతిపక్షవర్గమునందుకూడా, తనకును, కార్యనిర్వాహకసంఘసభ్యులకును నెంతమాత్రము తీసిపోని పట్టుదలయు యాథార్థ్యము భక్తిశ్రద్ధలును గల కాంగ్రెసు వాదులుండగా నా వర్గమువారికి నీచోద్దేశ్యముల నారోపించుట జేసిన మహాజనసభాధ్యక్షునికి కనుచితమని మాత్రము నుడువకోరెను" (శ్రీ ప్రె)

రాజా సర్ అన్నామలై చెట్టిగారు

రంగూను, జనవరి 3—గా॥ రాజా సర్ అన్నామలై చెట్టిగారు నేడు మద్రాసునకు పయనమై ఓడయెక్కిరి. (అ. ప్రె)

నమ్మకమునకు, అందమునకు!

అందమైన పనితనమునకు, అద్భుతమైన మెరుగునకు

సుప్రసిద్ధమైన దుకాణము:—

ప్రసిద్ధ పనివాండ్రచే తయారైన సకల నగలకు,



వెండిసామానులను ప్రత్యేకముగా తయారుచేసి సిద్ధముగానుంచియున్నాము. తప్పక ప్రతియొక్కరు చూచి, ఆనందించవలెను. నిమకమలముల నగలుకూడ స్టాకులో నున్నవి. పరరంగు బంగారు నీరువెండికి పూసియిచ్చెదము. వెండిసామానులు ఎలెక్ట్రిక్ పనిముట్లచే యంత్రము లందు తయారుచేయబడుచున్నది. టోకుగా తీయువారికి, సర్తకల ప్రత్యేకసదుపాయములుగలవు.

ఉమ్మిడి బంగారుశెట్టి అండు సన్స్ 6-2

నిమకమలములు, బంగారు వెండి నగలవర్తకులు,

పరిశ్రమశాల 226, గోవిందప్పనాయకవీధి, షోరూ 27, చైనాబజారురోడ్డు, మదరాసు.

నోటీసు

హైకోర్టు, మద్రాసు

C S No. 275 of 1927

సి. మొదలియాండాన్ చెట్టి—వాది.

ఎదిరి

రావుసాహెబ్.

మరి యితరులు .. . . ప్రతివాదులు.

6-12-1928 తేది తాకట్టు తీర్పు ననుసరించి, 29-7-1929 వేలం వేయుటకివ్వబడిన ఉత్తరువునకు మద్రాసు హైకోర్టు అఫిషియల్ రిఫరీగారు 1930 సం॥ జనవరి 7 వ తేది సాయంకాలం గం॥ 4-15 ని॥ కు మైలాపూరులో హ్యారిస్ రోడ్డుమీద నుండి, పాత యింటి నెం 53, క్రొత్త యింటి నెం 87, పాత సర్వే నెం. 2042, రీసర్వే నెం. 1548, సర్టిఫికేటు నెం నెం. 1123, 4 కానీలు, 8 గ్రౌండ్లు, 1241 చదరపు అడుగుల విస్తీర్ణము గల "లజ్ హౌస్" అని పిలువబడు స్థలము, తోట, బంగళా, వేలం వేయబడును అమ్మకము విషయమైన ప్రకటనలు ఉచితముగ హైకోర్టు అఫిషియల్ రిఫరీగారి వద్దను, యీ క్రింద సంతకము చేసినవారివద్దను దొరకగలవు.

నెం 14 లాచేంబర్సు
హైకోర్టు, మద్రాసు
సేలం, రామస్వామిఅయ్యర్.
3 వ ప్రతివాది అడ్వొకేటు.

నోటీసు

గుంటూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

S E 1558/1929

వాది—కిడాంబి రంగాచార్యులు.

ప్రతివాది —జి. వి. క్రిష్ణమాచార్యులు

వారికి ప్రతివాది యియ్యవలసిన బాకీ పై సంబంధ దావా దాఖలుచేసియున్నాడు. సదరు దావా నోటీసు సమిత్తేరు 9-1-1930 తేది వాయిదా వేయబడినది గనుక ఆ కేసు లున్నయెడల వాయిదానాడు స్వయముగాగాని వకీలుద్వారాగాని తెలియబరుచుకోవలెను

మా. వే నరసింహాచార్లు,
వాదితరపు అడ్వొకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O S. 270/29

వాది—జొన్నలగడ్డ వెంకటసుబ్రహ్మణ్యం కిడాంబి

ప్రతివాదులు —1. కొప్పూరు తులశమ్మ, 2 ఆ గోపాలక్రిష్ణరావు, 3 ఆ రంగరావు, 4 ఆ శ్రీనివాసరావు. 5. ఆ నారాయణరావు, 3, 4, 5 ప్రతివాదులు మైనర్లు అయినందున పోషణకర్త తల్లి 1 వ ప్రతివాది తులశమ్మ.

ఉడమానం దస్తావేజు కాలాకు రు 972-8-0 లు రాబట్టుకొనుటకు వాది ప్రతివాదులపైని దావా తేబడి నోటీసుల నిమిత్తం తే 7-1-1930 దీకి వాయిదా వేసియున్నారు గనుక యింగును గురించి ప్రతివాదులకు నేమైన ఆక్షేపణలున్న యెడల సదరు వాయిదా నాటికి కోర్టుకు 10 ఘంటలకు హాజరై తెలుపుకోవలెను. లేనియెడల ప్రతివాదుల పరోక్షములో వాదికి డిక్రీ కాబడును.

క. నరసింహం,
వాదితరపు ప్లీడరు.

బాంబు పద్ధతి

నిన్న (3-1-30 శుక్రవారము) వెలువడిన ఆంధ్రపత్రిక 17 వ సంపుటము 228 వ సంచికలో 16 వ పేజీలో 3 వ కాలములో ప్రకటింపబడిన వ్యాసమునందు చేర్పబడవలసిన కొన్ని వాక్యములు

1 "రాజప్రతినిధి రైలుక్రింద బాంబు ప్రేలుటవంటి దౌర్జన్యములు, దేశమునందు పలుమారు పరస్పరముగా జరుగుచుండినను, మన రాజకీయసమరము దౌర్జన్యవిరహితముగానే యెల్లకాలమునుగూడ కొనసాగగలదని నేను నమ్ముచున్నాను. రాజకీయ సమరములందు అహింసావిధానమే ఫలప్రదమను నమ్మకము నాకు మరింత అధికమగుచుండుటవలనను దానిని ప్రజలందరునుగూడ నవలంబింపదగిన అవకాశము కలుగుచుండుటవలనను సహేతుకముగా వాదించుటవలనగూడ మరవుటకు వీలులేనంత హెచ్చుగా దౌర్జన్యాత్మకమునందు లోకము మునుగకుండనున్నవారికిమాత్రమే నేను సహేతుకముగా బోధింపగోరుచున్నాను

2 . ... కాంగ్రెసువారి మహాసభలో స్వాతంత్ర్యతీర్మానము నామోదింపజాలకపోయినచో అది కేవలము కొరగానిదియేమే యగును. అదృష్టవశమున రాజప్రతినిధి మన్ననుపొందుట అట్టి ప్రమాదమును కలుగలేదు. అట్టి యుపద్రవమును ఆనాడే గుర్తింపకయుండినను రాజప్రతినిధి యట్టి ప్రేరేపమును చెందకుండ ఆనాడే అతికాంతముతో వ్యవహారమునంతను సరిగా జరిపిరి. కాంగ్రెసుపట్లగూడ నట్టిగౌరవమును లేనివారును అసభ్యులైన నట్టిబాధను అనుభవించినవారును, దౌర్జన్యమువలన తప్ప మరిదేనివలనను స్వరాజ్యము లభింపదని తలంచువారును వాస్తవాదమువ తమపద్ధతులను మార్చుకొనరని నేనెరుగుదును. కాని యితరులు నేను తెలుపునట్టి కారణములను సరిగా గమనించి దానిఫలితమును సరిగా గ్రహింతురనియే నమ్మెదను

3 .. .. మనకు మార్లే మింటో సంస్కరణములను, మాంటెఫర్డు సంస్కరణములను ఇచ్చుటకును మనలో కొద్దిమంది వ్యక్తులకు ప్రభుత్వసంబంధములగు పదవులు లభించుటకును రాజకీయదౌర్జన్యమే కారణమని వాదన సలుపువారు ఒప్పుకొందురనియే తలంపును. వీనివలన జనసామాన్యమునకు లేశమైన లాభము కలిగినదా? లేదు. పైగా వారిభారమే మరింత అధికమైనది "ఈ సంస్కరణములవలన మనకు ధనవ్యయమే అత్యధికమైనదిగాని మరేట్టిలాభమును కలుగలేదు. ఇవి కట్టి ఆటవస్తువులవంటివే" అని భావించుచున్న రాజకీయవాదుల సంఖ్య క్రమముగ మిక్కిలి అధికమే యగుచున్నది" "విదేశీయుల నిట్లు భయవిహ్వలుల నొనరించుటవలన మనకెంత మాత్రమును స్వాతంత్ర్యము లభింపదు. మనము మొదట నిర్భయులము కావలెను. పిమ్మట గ్రామసంఘములునుగూడ నాగొట్టవలెను. అప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యము లభింపగలదు" అని మనము గ్రహింపగలిగినచో దౌర్జన్యము ఆత్మవినాశకరము అను విషయమును మనము గ్రహింపగలుగుదుము.

4 ... . ఇతర దేశములందు దౌర్జన్యమువలన కలిగిన ఫలితములనుగూర్చియును దౌర్జన్యసిద్ధాంతమునుగూర్చియును మన మాలోచింపనక్కరలేకుండగనే, మన మార్గమును నిరోధించుచున్న సంఘసంబంధములగు దురాచారముల నన్నిటిని తొలగించుటకు మనము దౌర్జన్యసాధనమునే అవలంబించుచున్నచో మనకు కష్టములే అధికమగును గాని నిజమైన స్వాతంత్ర్యము లభింపదని యెల్లవారునుగూడ గ్రహింపగలుగుదురు. ఇచ్చయము ప్రజలకు సంస్కరణముల ఆవశ్యకత తెలియకపోవుటచేతను వారు వానికి సంసిద్ధులుగా నుండమిగాను సంస్కరణములను కొనసాగించుటకు సంస్కర్తలు దౌర్జన్యసాధనము నుపయోగింపసాగినచో ప్రజలు దురాగ్రహపరవశులై విదేశీయుల సహాయమును గోరుచు మొదలునుండియు ఈ రీతిగానే జరుగుచున్నదను విషయము మనకందరికిని తెలిసియేయున్నది.

1920 లో కాంగ్రెసువారు అహింసాసిద్ధాంతము నవలంబించిరి. అప్పటినుండియు కాంగ్రెసు విధానము అద్భుతముగా మారిపోయినది. ప్రజలలో అతివిచిత్రముగా అధికోత్సాహ మేర్పడినది. మారుమూల గ్రామములు గూడ నవశక్తిసంపన్నములైనవి. ఎన్నియో దురాచారము లప్పుడు తొలగినటుల గూడ కనబడెను. ప్రజలు తమ శక్తిని గ్రహింపగలిగిరి. వారికి అధికారులపట్ల భీతి అంతరించినది. ఇట్టి జాగ్రదయము కలిగిన ఆరోగ్యదాయకమైన పెక్కు ప్రదేశములలో నీగాటుపద్ధతి తొలగిపోయినది. స్వశక్తివలననే ప్రజ లిట్టిస్వాతంత్ర్యమును బడయగలిగిరి. ప్రజలకొరకు ప్రజలవలన సంపాదింపబడిన స్వరాజ్యమే యథార్థమగు స్వరాజ్యము. చౌరీచౌరా దౌర్జన్యమువలన అహింసాధర్మప్రాబల్యమున కిపుడు ప్రబలనిరోధము కలుగకుండినచో మన మిదివరకే స్వరాజ్యము ననుభవించుచుండి యుందుమని నేను నిస్సంశయముగా చెప్పగలను. ఈ విషయమును నెవ్వరునుగూడ నాక్షేపించియుండలేదు." అహింసా సిద్ధాంతము నెవరికో కొద్దిమందికి మాత్రమే బోధింపవచ్చును గాని కోటికొలది ప్రజలకందరికిని బోధించుట సాధ్యము కాదు" అని కొందరనుచుందురు గాని యిది యెంతమాత్రమును సరియైన అభిప్రాయము కాదు. మానవసంఘమునకు అహింసయే సహజధర్మమై యుండనిచో అది యెన్నడో యిదివరకే పరస్పర సంహారమువలన అంతరించుటయు ప్రపంచము నిర్మానుష్యమగుటయునుగూడ జరిగియేయుండును. అహింసకును హింసకును సంఘర్షణము జరిగినప్పుడెల్ల చివరకు హింసకే క్షయము కలుగుచుండెను. రాజకీయాశయములను సాధించుటకు ముఖ్యసాధనమగు అహింస ప్రజలందరిలోను పూర్తిగా వ్యాపింపచేయుటకు సర్వశక్తులను వినియోగించి పనిచేయుటకును ఫలితము కొరకు నిరీక్షించుటకును గూడ మనకు కాంతము లేకుండుటయే దీనిలోగల యథార్థవిషయము.

6 .... ప్రజలలో విశ్వాసమును స్వాతంత్ర్యభావమును కలుగజేయుటకు అహింసయే ప్రధానసాధనమను విషయము స్పష్టముగా తెలియవచ్చుటలేదా? రహస్యముగా దౌర్జన్యకార్యముల నొనరించి ఆంగ్లేయులకు ప్రాణభీతిని కలుగజేసి వారిని మన దేశమునుండి మనమొకవేళ తరుమగలుగుదుమనుకొనినను అందువలన దేశమునందు వర్ణ్యాధికము ఆరాజకమే యేర్పడును గాని స్వాతంత్ర్యమెంతమాత్రమును లభింపదు. . ..... స్వాతంత్ర్యమును బడయుటకు సవినయసాత్త్వికనిరోధమే యుత్తమసాధనమని అందరునుగూడ అంగీకరించియేయున్నారు. సాత్త్విక (సివిలు) అను పదమువలననే అహింసాపూర్వకమని స్పష్టమగుచున్నది. ప్రజలందరును అహింసాతత్త్వమును విధేయతను పూర్తిగా అలవరచుకొనిననేగాని సవినయ సాత్త్వికనిరోధము సాధ్యముకాదను విషయము నిదివరకు పెక్కుసారులు నిదర్శనపూర్వకముగానే మనము గ్రహింపగలిగియుంటిమి. ప్రస్తుతస్థితిలో నేను సూచించిన అల్పతమమును అహింసా విధానము తప్ప మరేదియును నూతన కార్యము కాజాలదను విషయమును ప్రజలు సరిగా గ్రహింపగలుగుటకు మతముపేరట హెచ్చరింపవలసినంతటి ఆవశ్యకతగూడ నాకు కనబడదు. కావున ఉచితజ్ఞులెవ్వరునుగూడ రహస్యముగగాని, బహిరంగముగగాని యిట్టి హింసాపరములగు కృత్యములపట్ల అమోదమును తెలుపగూడదు."

(మో. క. గాంధి యంగు యిండియా 2-1-1930)

మాలవ్యాగారు అధ్యక్షత నంగీకరించుట

అస్పృశ్యతానివారణ సంఘము

సత్యాగ్రహముగూర్చి మహాత్ముని అభిప్రాయము

లాహోరు, జన 4—కాంగ్రెసు వర్కింగు కమిటీ తీర్మానానుసారముగ కాంగ్రెసు ఉపసంఘమగు అస్పృశ్యతానివారణసంఘము యీ సంవత్సరము పునస్సంఘటింపబడినది. పండిత మదనమోహన మాలవ్యాగారు అధ్యక్షత నంగీకరించిరి. సేటు జమ్నాలాలు బజాజుగారు ఉపాధ్యక్షులుగనే యుందురు. సభ్యులు సి. రాజగోపాలాచారి డి. వి. కాలేకర్, బి. జి. ఖేర్, గంగాధరస్వామి ఆనందుగారు కార్యదర్శి. ఈ సంఘమువారు అస్పృశ్యుల యొక్క ట్టులన్నింటిని బాపుటకు యత్నించెదరు. వారికి దేవాలయ ప్రవేశముగూడ వీలగునట్లు చేయుదురు. ఈ పనులన్నియు చేయుంచుటకు వివిధరాష్ట్రములలో ద్రవ్యము చేకూర్చి నవేతనప్రచారకులను నియమించుటకు నిశ్చయించిరి. ఈ విషయమున వాగ్వాదిసేవాలయ సత్యాగ్రహనాయకులగు రాజభోజ గాడు లజపతిరాయి నగరమున మహాత్మునితో చాలసేపు మాటలాడిరి.

ఈ ఉద్యమమును అస్పృశ్యులనబడువారు అనూయదౌర్జన్యములకు లోనుగాకుండ శాంతపంథ నవలంబింపవలెనని మహాత్ముడు దెలిపెనట. పార్వతీదేవాలయ సత్యాగ్రహమునందు అస్పృశ్యులలోని పెద్దలే నాయకత్వము వహింపవలెననియు ఉన్నతజాతి హిందువులలో అస్పృశ్యుల దేవాలయ ప్రవేశముపట్ల సానుభూతి గలుగుచున్నదనియు, ఉన్నతజాతి వారగు హిందువులు అస్పృశ్యులహక్కులను గుర్తించిరనియు, వారివిధిని వారు నెరవేర్చుకొనుటకు అవకాశమిచ్చిన పిమ్మటనే అస్పృశ్యులు సత్యాగ్రహమును గడంగవలెననియు, అంతవరకు తమ తెగవారిలో ప్రచారము ప్రబోధము సల్పుచుండవలెననియు మహాత్ముని అభిప్రాయమట. (శ్రీ ప్రె)

వివాహములేక ఆత్మహత్య

పూనాలో నివసించు రాజగోపాల మదల్యారు అను ఆయుర్వేదవైద్యుడు పెండ్లిఖర్చు రూ. 800 భరింపలేక తన కుమార్తెయొక్క వివాహమును ఆనేకతడవులు వాయిదా వేయుచుండినందున అకన్య నిరుత్సాహము చెంది ఎంత నిరీక్షించినను ఫలితము లేకపోవుటచే విసిగి మరణించెనని హిందూ పూనా విలేఖరి దెల్పుచున్నాడు.

బొబ్బిలి రాజాగారు

మదరాసు గవర్నరుగారికి గౌరవ అడికాంగుగా (ఎ.డి.సి.) నియమింపబడిరి. (ఫ్రీ ప్రె. ఎ.)

ఆర్. శ్రీనివాసులుగారు

మదరాసు రైల్వే నౌకరులసంఘ ప్రధానకార్యదర్శి, కార్మిక రాయితీల కమిషనుకు మదరాసు రాష్ట్రమున సహాయోద్యోగిగ నియమింపబడిరి. (ఫ్రీ ప్రె. ఎ.)

కాంగ్రెస్ తీర్మానములు

లండను స్టాక్ ఎక్స్చేంజి ధరలు తగ్గిపోవుట

బొంబాయి, జనవరి 3.—పత్రికావిలేఖరులతో ముచ్చటించుచు లండన్ స్టాక్ ఎక్స్చేంజిలో భారతదేశముయొక్క ధరావతుపత్రముల (సెక్యూరిటీల) విలువ తగ్గిపోవుటనుగూర్చి యీ క్రిందివిధముగా చెప్పెను. "ధరలు చాల తగ్గిపోయినమాట వాస్తవమే గాని, యింతత్వరగా నిట్లు జరుగుట యెందుకో నాకు బోధపడలేదు. బహుశా భారతధరావతుపత్రములగలవా రెవ్వరో, లాహోర్ కాంగ్రెస్ తీర్మానముల వలన గాబరాపడి తక్కువధరలకు వానిని త్రోసివేసి గందరగోళము చేసియుందురు. బొంబాయి మార్కెటులో నిట్టి దేమియును జరుగలేదు జరుగుననిగూడ తోచదు. కాంగ్రెస్ తీర్మానము నెదిరింపని నేను తలతును; అపరాధము దుంపబడునని నాకు నమ్మకము లేదు. విదేశబజారులలో భారతదేశముయొక్క పరపతి నీ తీర్మానములు పాడుచేయును. (ఫ్రీ ప్రెస్)

శాసన సభ్యుల రాజీనామాలు

భారత శాసనసభ

శ్రీయుత భోగయ్య పంతులుగారి రాజీనామా

కాంగ్రెస్‌తో నేకీభవించకపోయినను రాజీనామా నిచ్చుట యవసరము

శ్రీయుత భోగయ్యపంతులుగారు భారతశాసన సభ్యత్వమునకు రాజీనామా నిచ్చుచు పత్రికలలో ప్రచురించిన ప్రకటనలో నిట్లు వ్రాయుచున్నారు — భారత జాతీయ మహాసభా తీర్మానము ననుసరించి భారతశాసనసభకు వీడి రాజీనామా యిచ్చియుంటిని. కాంగ్రెసు ప్రమాణపత్రములో సంతకములు చేసి శాసన సభలలో ప్రవేశించినవారందరు ఈ విషయమై కాంగ్రెసు తీర్మానము నంగీకరించినను, అంగీకరింపకపోయినను, కాంగ్రెసు విధానమును మార్పుట కొప్పుకొనినను ఒప్పుకొనకపోయినను, రాజీనామాలనిచ్చుట విధియైయున్నది. కాంగ్రెసు కట్టుదిట్టములకిట్లు చేయుట యవసరము (అ. ప్రెస్)

సి. దొరస్వామి అయ్యంగారు

చిత్తూరు, జనవరి 3 — భారతశాసనసభ్యులగు సి. దొరస్వామి అయ్యంగారు తమ సభ్యత్వమునకు రాజీనామా నొసంగుచు నిట్లు ప్రకటించుచున్నారు — భారత జాతీయ కాంగ్రెసు గౌరవకార్యదర్శి లాహోరు కాంగ్రెసు సభ జరిగెను. వదరాసలో స్వాతంత్ర్య తీర్మానము గావింపబడినప్పుడు ఏమి సందేహమున్నను పిదప జరిగిన కొన్ని చర్యలు ఇట్టి నిర్ణయమే ఆవశ్యకమనిపించినవి. వైస్రాయిగారి ప్రకటనానంతరము నాయకులు సమావేశమయి కాంగ్రెసు వ్యవస్థను మార్చుట తమ దోషము కాదని రుజువు చేసిరి. ఇతర పక్షముల నాయకులు కాంగ్రెసు నిర్ణయమునకు విరుద్ధముగ నిలుపుట కొప్పనీయము. స్వాతంత్ర్యము ప్రకటించినపిదప కాంగ్రెసు వారు శాసనసభలను విడిచి రాక తీరదు. ఉంటే త్రివిధబహిష్కారముండవలెను లేకుంటే ఏదీ యుండరాదను వాదము సరికాదు. శాసనసభలవలన నెట్టి ఉపయోగము లేదని అందుచేరిన కాంగ్రెసు సభ్యులందరు పూర్తిగా యనుభవముపై చెప్పగలరు 1921 సం॥ నుండి అసెంబ్లీలో కాంగ్రెసు పక్షము దుర్బలమైనది. ప్రతి ప్రభుత్వ నియమిత ఉపసంఘమునకు కాంగ్రెసువారు సభ్యులగనుండ అపేక్షించుచుండిరి. ఇదివరకు తీర్మానములు లెక్కయిసారి తీర్మానము విసర్జించుట లేదు. లేకుండ అందరిని రాజీనామాల నీయ గోరుచున్నందుకు సంతోషము. వివిధ శాసనసభలలో నున్న కాంగ్రెసుసభ్యులందరును వెంటనే రాజీనామానిత్తురని నమ్ముచున్నాను. నేను కాంగ్రెసు ఉత్తరువును శిరసావహించి అసెంబ్లీ సభ్యత్వమునకు ఇప్పుడే రాజీనామా పంపుచున్నాను.

(స్వకీయవిలేఖరి)

రాష్ట్రశాసనసభలు

బెంగాల్ శాసనసభ్యుని రాజీనామా

(ఫ్రీ ప్రెస్ తంతివార్త)

కలకత్తా, జనవరి 3 — కాంగ్రెస్ శాసనసభ్యులు రాజీనామాల నివ్వవలసినదని శ్రీ పండిత జవహర్లాల్ నెహ్రూగారు పంపిన యాజ్ఞాపత్రము ననుసరించి వంగారా పురపాలక సంఘాధ్యక్షుడును, బెంగాల్ శాసన సభ్యుడును నగు బ్రజ ప్రసన్న సెయిన్‌గారు తమ సభ్యత్వమునకు రాజీనామా నిచ్చిరి.

అసామ్ శాసన సభ్యుని రాజీనామా

సుర్మావాలీ సభ్యులందరును రాజీనామాల నిత్తురు

సిల్హట్, జనవరి 3 — కాంగ్రెస్ మహాసభవారి యాజ్ఞను శిరసావహించి అసామ్ కాంగ్రెసు కౌన్సిల్ పార్టీ ఉపనాయకుడగు బ్రజేంద్ర నారాయణ చౌదరిగారు తమ రాజీనామాను గవర్నరుకు పంపినారు. ఇతరకాంగ్రెస్ సభ్యులందరును శీఘ్రముగా రాజీనామాల నివ్వవలెనని వారుకోరుచున్నారు. సుర్మావాలీ సభ్యులందరును రాజీనామాల నిత్తురని తెలియుచున్నది. (ఫ్రీ ప్రెస్.)

మద్రాసు శాసన సభ్యుల రాజీనామా

ఒక్కసారిగా నందరును రాజీనామాలు నివ్వవలెను ఒక్కరొక్కరుగా రాజీనామా నియ్యరాదు

శాసనసభ్యుల సభ జరుగవలెనని దంము నారాయణరాజు గోవిందరాజ మొదలియారుగార్ల ప్రార్థన

మద్రాసు, జనవరి 4 — మద్రాసు శాసనసభలో కాంగ్రెస్ సభ్యులగు శ్రీయుత దంము నారాయణరాజుగారు, గోవిందరాజ మొదలియారుగారు కలిసి చేసిన ప్రకటనలో నిట్లున్నది:— లాహోరు కాంగ్రెసు తీర్మానానుసారముగా మద్రాసు శాసనసభలోని కాంగ్రెస్ సభ్యులు రాజీనామాలను పంపు విషయమై విచారించుటకు శాసనసభాభవనములో కాంగ్రెస్ సభ్యుల సభ జరుపవలెనని పార్టీ నాయకుని కోరుచున్నాము. కాంగ్రెస్ సభ్యులు కలిసికట్టుగా రాజీనామాల నివ్వకముందే ఎవరును ఒక్కొక్కరుగా రాజీనామా చేయరాదు. ఒక్కసారిగా చేయవలెను. నిర్ణీత దినమున కాంగ్రెస్ తీర్మానమును నెరవేర్చుటకు కూడ పూర్తిగా నిర్ణయించవలెను. (ఫ్రీ ప్రెస్)

శాసన సభా బహిష్కారము ఆపియుంచవలసినది

సరసముగాను నిపుణత్వముతోను తగాదాలను నాయకులు పరిష్కరింపవలసినది

శ్రీయుత ప్రకాశంపంతులుగారి యభిప్రాయము

లాహోరు, జనవరి 3 — ఈసంవత్సరము కాంగ్రెస్ మహాసభనుగూర్చి ఫ్రీప్రెస్ ప్రతినిధి యడుగగా, శ్రీయుత ప్రకాశం పంతులుగారిట్లు చెప్పిరి —

కాంగ్రెస్ కార్యక్రమమువలన ప్రపంచమునకు ముఖ్యముగా గావింపబడిన నిశ్చయ భావమును, భారత ప్రజల చిత్తవృత్తియు భారతీయులకును ఆంగ్లేయులకును గూడ ప్రబోధము కలిగించవలెను. భారతీయులకు గల స్వాతంత్ర్యాభిప్రాయములకును, ఆశయములకును పాలకులు అరెస్టు చేసి, కేసులు పెట్టుటవలన కే యిట్లు కాంగ్రెస్ మహాసభ తీర్మానింపవలసివచ్చినది.

సంపూర్ణస్వాతంత్ర్యోద్యమ ప్రారంభము

అహమ్మదాబాదు కాంగ్రెసు జరిగినప్పుడు సంపూర్ణ స్వాతంత్ర్యము కావలెనని యొకతీర్మానము చేసిన మౌలానా హస్రత్ మోహినీగారు రెండేండ్లు కారాగారశిక్ష ననుభవించెను. అప్పటి నుండియు, భారతదేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యము కోరు పార్టీ యభివృద్ధియై యిప్పటికి కాంగ్రెస్ విధానము మార్చునంతటి బలీయమైనది. భారతదేశముయొక్క గమ్యస్థానములో నీ కొలది మార్పు చేయుటవలన నేడు బ్రిటిష్ పత్రికల కావేశము కలిగినది. ఈ నూతనసంకల్పమును ఆచరణలో పెట్టుటకు చేయు ప్రయత్నములన్నియు విఫలము లగునని వారిప్పుడు తెలిసికొందురు.

అ. భా. కా. సభ్యులు వెడలిపోవుట

అ. భా. కా. సంఘసభ జరుగుచుండగా కొందరు సభ్యులు లేచిపోయినప్పుడు నేను లేకపోతిని. విచారించుచున్నాను. కాంగ్రెసులో రెండుపార్టీలవారికిని కలిగిన భేదాభిప్రాయములను చూచియు, బెంగాల్ కాంగ్రెస్ తగాదాను చూచియు ఇతరులు సంతోషింపవలసినది గాదు. చురుకుగా పనిచేయు రాజ్యాంగవిధానము లన్నిటిలోను అభిప్రాయభేదములు అప్పుడప్పుడు గలుగుచుండును. అట్లుకే కాంగ్రెసులోగూడ భేదములు కలవు. ఈ భేదములు కాంగ్రెస్ మహాసభయొక్క ముఖ్య కార్యక్రమమునకు ప్రతిబంధకములు కావు. నిన్న రాత్రి అ. భా. కా. సంఘములో గలిగిన తగాదాయు బెంగాల్ ఎన్నిక తగాదాయు నాయకులు సరసత్వమును నిపుణత్వమును చూపుటవలన పరిష్కారము గావలెను. కాంగ్రెస్‌లో భేదములు కలుగవచ్చును కాని భేదములను బలవంతముగా అణచుటకు ప్రయత్నించరాదు. సాధ్యమైనంతవరకు కాంగ్రెస్‌లోను వెలుపలను శాంతిగా తగవులు తీర్చుటకు ప్రయత్నములు చేయవలెను. ఇట్లు లాహోరు కాంగ్రెస్ మహాసభ నిర్ణయించిన కార్యక్రమము నాచరణయందుంచుట యసాధ్యమగును. ప్రస్తుత అసందర్భస్థితి లేకుండ చేయుటకు శాసనసభా బహిష్కారము యిప్పటికి ఆపియుంచవలసినదనియు లేదా కోర్టులను గూడ బహిష్కరించవలెనని తీర్మానించవలసినదనియు నేను తలచుచున్నాను. (ఫ్రీ ప్రెస్)

చిత్తూరు

(స్వకీయవిలేఖరి)

బహిరంగసభ

చిత్తూరు, జనవరి 4 — నిన్నటిదినము సాయంత్రము 5-30 గంటలకు చిత్తూరు టౌనుహాలు ప్రాంగణమున శ్రీయుత బొల్లిని మునిస్వామినాయుడుగారు "దివాన్ బహద్దరు" బిరుదు నందినందుకు అభినందించుటకుగాను చిత్తూరు పౌరులు సమావేశమైరి. ఒకటి జరిగెను. శ్రీ రాజా పానుగంటి వెంకటరంగారాయణింగారధ్యక్షత వహించిరి. శ్రీ నాయుడుగారు స్థానికస్వపరిపాలనా శాఖయందును శాసనసభయందును ప్రజా సముదాయమునకు సల్పిన సేవను చేర్కొనుచు శ్రీయుతులు రాజా బొప్పరాజు, రామకృష్ణరాజులుంగారు, టి. కె. వీరరాఘవాచారిగారు, రామానుజాచారిగారు, దేవరాజమొదలియారుగారు, రఘుపతి వెంకట రంగయ్య గారు, కృష్ణస్వామయ్యంగారు, దేవరాజగారు మున్నగువారు ఉపన్యసించిరి.

అల్పాహారవిందు

న్యాయవాదులు శ్రీయుత అల్లాడి కృష్ణస్వామయ్యరు నిన్నటిదిన మిచ్చటికి విచ్చేసియుండిరి. వారికి టేసుల దివాన్‌బహద్దురుబిరుదము లభించినందులకుగాను వారిగౌరవార్థము చిత్తూరు న్యాయవాదిసంఘమువారొక అల్పాహారవిందు నేర్పాటు గావించిరి. శ్రీ జి. శ్రీనివాసాచారిగారు శ్రీ కృష్ణస్వామయ్యరు గారిని అభినందించుచు మాట్లాడియుండిరి.

జిల్లా బోర్డు

చిత్తూరు జిల్లాబోర్డు ఆర్థికోపసంఘమువారు నిన్నటిదినము సాయంత్రము 3 గంటలకు స్థానిక పరిపాలక శాఖా కార్యాలయములో సమావేశమై 1930-31 సంవత్సరపు బడ్జెట్టును తయారుచేసిరి. ఈ సంవత్సరము బడ్జెటునందు గ్రామరోడ్లకును, గ్రామ పునరుద్ధరణకును ఎక్కువప్రాముఖ్య మొసగబడెను. చెన్నపురి నేనాపతికుటుంబమునకు రూ. 500 లు విరాళము నిచ్చుటకుగూడ తీర్మానింపబడెను.

విందు

మొన్నటి దినము రాత్రి వెంకటగిరి కోటలో శ్రీయుత దివాన్‌బహద్దరు బొల్లిని మునిస్వామినాయుడుగారు జస్టిసు పక్ష నాయకులగా నెన్నుకొనబడినందులకుగాను వారి గౌరవార్థము యొకవిందు నేర్పాటు గావింపబడెను. భోజనానంతరము శ్రీ తెంబర్లపల్లి రామకృష్ణారెడ్డిగారు ప్రభృతులు శ్రీ నాయుడుగారి రాజనీతివిధానమును గూర్చి ప్రశంసించిరి.

కాళహస్తి తాలూకాబోర్డు

కాళహస్తి తాలూకాబోర్డు అధ్యక్షులు శ్రీ రాజా పానుగంటి వెంకటరంగరాయణింగారి యధికారపరిమితి ముగిసిపోవచ్చినందులచే నీమారు మూడవ సారి అధ్యక్షులుగా ఎన్నికలు జరుగనున్నవి. వెంకటరంగారాయణింగారును మరల నా పదవికి అభ్యర్థులుగా నుందురట.

మద్రాసు విశ్వవిద్యాలయము

మద్రాసు విశ్వవిద్యాలయము సెనేటుకు చిత్తూరు జిల్లా బోర్డువారిచే నెన్నుకొనబడవలసిన స్థానమునకు శ్రీ వెంకటరంగారాయణింగారు అభ్యర్థిగా నిలిచియున్నారు. పోటీ లేనందుచే వీరే యెన్నుకొనబడుదురని తెలియుచున్నది.

భారతదేశ స్వాతంత్ర్యము

అమెరికా ముందుగ గుర్తించవలెను

సెనేటులో తీర్మానము

లాహోరు, జనవరి 4 — చికాగో ట్రిబ్యూన్ పత్రికయొక్క లండను విలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:— సెనేటరు బ్లైనిగారు (విస్కాన్సిను) రిపబ్లికను పక్షమువారు పరిపాలన వర్గమునకు చెందినవారు సెనేటు సభలో ఒకతీర్మానమును ప్రవేశపెట్టనున్నారు. అందు భారతదేశ జాతీయప్రభుత్వమును అమెరికాదేశమువారు గుర్తింపవలెనని అధికార మొసంగబడెను. ఇండియాయొక్క స్వాతంత్ర్యమును గుర్తించి అమెరికా యితర దేశములకు మార్గదర్శిగ నుండవలెనని వీరు చెప్పుచున్నారు — అని చికాగో ట్రిబ్యూన్‌యొక్క వారపుసంచిక చెప్పుచున్నది. (అ. ప్రె.)

స్టేటు కౌన్సిలుసభ

సభాసమావేశపు తేదీలు

ఢిల్లీ జనవరి 3 — ఢిల్లీలోని స్టేటు కౌన్సిలు సభ ఫిబ్రవరి నెల 17 తేదీన ప్రారంభమగును 17 18 20 21 28 తేదీలయందు మార్చినెల 6 తేదీ 22 24 తేదీలయందు ప్రభుత్వమువారి ప్రతిపాదనలు జరుగును ఫిబ్ర 6 19,25, 7 తేదీలయందును మార్చి 5,1 ,13,18 0 తేదీలయందు అనధికార సభ్యుల ప్రతిపాదనలు చర్చింపబడును (అ ప్రె)

అలహాబాదునందు కుంభమేళ

పండ్రెండు సంవత్సరముల కొకమారు ప్రయాగ్‌నందు కుంభమేళ ఉత్సవము జరుగుట వాడుకయై యున్నది ఈ కుంభమేళ ఈమారు జనవరి 14 వ తేదీని జరుగును భారతదేశమందలి అన్నిప్రాంతములనుండియు సాధువులు రాజులు గొప్పగొప్పవారు వచ్చెదరు లక్షలకొలది మంది యీ ఉత్సవమునకు వచ్చి పుణ్యతీర్థస్నానము నాచరించెదరు గంగా, యమునా, సరస్వతి, యీ మూడునదులును ఆరోజు ప్రయాగ్‌వద్ద కలియుచున్నవి ఇట్టి పవిత్రసమయమున తీర్థస్నానము గావించుట మహాపుణ్యకరమని లక్షలకొలది ప్రజలు యీ సమయమున ప్రయాగ్‌నకు వచ్చెదరు జనవరి 29 వ తేదీని తీర్థస్నానమును మరి రెండవస్నానము గావించి తిరుగ స్వస్థలములకు పోయెదరు

ఈ ఉత్సవసందర్భమున గొప్పపండితులు 40 ఉపన్యాసములను జేసెదరు ఈ ఉపన్యాసములు 3 మాసములవరకు జరుగును

వాతావరణస్థితి

1930 సం॥ జనవరి నెల 4 వ తేది శనివారము

ముఖ్యస్థలములు	గత 24 గంటలలో అత్యధికోష్ణస్థితి	గత 24 గంటలలో అత్యల్పోష్ణస్థితి	గత 24 గంటలలో వర్షము	జనవరి 1-వ తేదీనుండి వర్షము	సాధారణమునకు హెచ్చుతగ్గులు
గోపాల్‌పూర్					
విశాఖపట్టణము	82	62		0	0
బెజవాడ	82	63		0	0
మచిలీపట్టణము	81	64		0	0
కర్నూలు	8?	62		0	0
బళ్లారి	80	63		0	0
[illegible]				0	0
నెల్లూరు	84	66		0	— 0 1
మద్రాసు	85	68		0	— 0 5
కడలూరు	83	70		0	— 0 3
[illegible]	8?	71		0	— 0 4
వెల్లూరు	86	63		0	— 0 7
సేలము	89	68		0	— 0 1
కోయంబత్తూరు	85	70		0	— 0 1
తిరుచినాపల్లి	86	72		0	— 0 2
నాగపట్టణము	79	71	0 5	1 6	+ 1 2
మధుర	83	70	0 1	0 1	0
పాంబన్	80	73	0 8	1 9	+ 1 5
పాలంకోట				0	— 0 4
త్రివేంద్రము	84	75		0	— 0 1
కొచ్చిన్	87	74	†	0	— 0 1
కాలికట్టు	91	72		0	0
మంగళూరు	88	70		0	0
బెంగుళూరు	81	59		0	0
[illegible]	73	59		0	0
కొడైకానాల్	56	47	0 1	0 1	— 0 9
కూనూర్	65	52		0	

వర్షాభావము.—విశాఖపట్నములో ప్రాతఃకాలము 3 డిగ్రీలు తక్కువ

ద్వారా —తీవ్రస్థితి మామూలుగా నున్నది

కర్నాటకము.—తీవ్రస్థితి మామూలుగా నున్నది.

ఏ. ఏ. నారాయణయ్యరు,

సహాయ వాతావరణ శాస్త్రజ్ఞుడు

స్థానిక వార్తలు

మద్రాసు కార్మికసంఘసభ —మద్రాసు కార్మిక సంఘసభ రాబోవు 6 వ తేదీని సాయంకాలము 5 30 గం పెరంబూరు బారక్సునందు జరుగును శ్రీ కే కృష్ణమూర్తిగారు ఉపన్యసించెదరు శ్రీ వి శివరావుగారు అధ్యక్షత వహించెదరు

సుగుణవిలాస సభ —సుగుణవిలాస సభవారు రేపు సాయంకాలము 5-15 గం విక్టోరియా పురమందిరమున రావుబహద్దూరు పంబంధ మొదలియారుగారు రచియించిన 'గా..' అను నాటకమును తమిళ భాషయందు ప్రదర్శించెదరు

విదేశీయ టప్పాకోటీసు —బొంబాయి - మద్రాసు ప్యాసెంజరు నిర్ణీతకాలమునందు మద్రాసు చేరినట్లయిన విదేశీయ టప్పా మద్రాసు జనరలు తపాలాఫీసునందు రేపు ఉదయము 7 గం బట్వాడా చేయబడును

మద్రాసు షెరిఫ్ గారికి తోటవిందు —చెన్నపురి వర్తకులందరు రాబోవు సోమవారము 6 వ తేదీని సాయంకాలము 5 గం యస్ ఐ ఏ సి ఆవరణయందున్న మూర్ పెవిలియనునందు జనాబ్ సి అబ్దుల్ హకీము సాహేబ్ బహదూరు మద్రాసు షెరిఫ్ గారికి తోటవిందు నొసంగెదరు

మద్రాసుజాతీయ స్వచ్ఛందసేవకదళము —సైదళము యాజమాన్యమున రేపు ఆదివారము 5 వ తేదీని సాయంకాలము 5 గం తిలక్ ఘట్టమునందు బహిరంగసభ జరుగును కాంగ్రెసు ప్రముఖులు "సంపూర్ణ స్వాతంత్ర్యము - మనకర్తవ్యము" అను విషయమును గూర్చి ఉపన్యసించెదరు శ్రీయుత కె ఆదినారాయణగారు అధ్యక్షత వహించెదరు

మద్రాసు సంగీత సమాజము —పై సమాజము యాజమాన్యమున మాతవముగా స్థాపింపబోబోవు సంగీత పాఠశాల సహాయార్థము శ్రీమతి పి. సరస్వతీబాయిగారు రేపు 5 వ తేదీని సాయంకాలము 4 15 గం గోవిందప్పనాయక్ వీధిలోని సౌందర్యమహలునందు రమవాస్ చరిత్ర కాలక్షేపము చేయుదురు

సంగీత పరిషత్-మద్రాసు —మద్రాసు సంగీత పరిషత్ యాజమాన్యమున యీ క్రిందివారు రేపు 5వ తేదీని సాయంకాలము 4-15 గం అర్మీనియను వీధిలోని గోఖలే హాలునందు సంగీతప్రదర్శనము గావించెదరు

ఆరియాకుడి రామానుజ అయ్యంగారు	గాత్రము
రాజమాణిక్యంపిళ్లె (కుంభకోణం)	ఫిడేలు
దక్షిణామూర్తిపిళ్లె (పుదుకోట్టై)	మృదంగం

మద్రాసునందు మరణసంఖ్య —మద్రాసునందు గత డిసెంబరు 28వ తేదీకి అంతమైన వారమునందు కలిగిన మరణములు సంవత్సరమునకు సగటున 47 2 మరణములు సంభవించెను 25 మందికి స్ఫోటకవ్యాధి తగిలెను అందులో 5 గురు చనిపోయిరి ఆటలమ్మవలన 1 రు, కలరావలన 1 రు, టైఫాయిడ్ జ్వరమువలన 2 రు, మలేరియావలన 7 గురు, యితరజ్వరములవలన 88 మంది, చనిపోయిరి

రాకపోకలు —ఏ రంగస్వామయ్యంగారు (ఎం ఎల్ ఏ) గారు లాహోరునుండి నిన్నరాత్రి మద్రాసుకు తిరిగి వచ్చిరి

శ్రీమతి లక్ష్మీపతిగారు లాహోరునుండి రేపటియుదయమునకు మద్రాసుకు తిరిగివచ్చెదరు

దివాన్ బహదూర్ మునిస్వామి నాయుడు ఎం ఎల్ సి గారు చిత్తూరునుండి నేటియుదయము మద్రాసు వచ్చిరి

గౌ॥ శ్రీ అనంతకృష్ణయ్యరుగారు పాల్ఘాటునుండియు సి గోపాలమీనను ఎం. ఎల్ సి గారు ఎర్నాకులంనుండియు జి ఆర్ హిల్సు (వ్యవసాయ డైరెక్టరు) గారు బళ్లారినుండియు ఎన్ వి రాఘవన్ (అక్కౌంటెంటుజనరలు) గారు బొంబాయినుండియు, ఎల్ జి డి శర్మ (సర్వే డైరెక్టరు) గారు ఉదకమండలము నుండియు నేటియుదయము మద్రాసుకు తిరిగి వచ్చిరి

ధ జె రామాంజులుగారు వాల్తేరునుండియు, టి యస్ రత్నసభాపతి మొదలియారుగారు కోయంబత్తూరునుండియు, నేటి ఉదయము మద్రాసుకు వచ్చిరి

గౌ॥ ఎస్ ముత్తయ్యమొదలియారు, ఎం ఆర్ సేతురత్నమయ్యరు గార్లు గతరాత్రి మద్రాసువిడిచి సాబియంబాడి కిని, ఇ హెచ్ ఎం బయరుగారు ఆర్కోనమ్‌కి వెళ్లిరి

సయ్యదు ముర్తుజాసాహెబు ఎం ఎల్ సి గారు నేటి ఉదయము మద్రాసువిడిచి ఢిల్లీకి వెడలిరి

కాంగ్రెసు పక్షసభ్యుల సమావేశము

లోకలు బోర్డుల చట్టపు సవరణకు సమావేశమగుటకై పట్టణమునకు వచ్చిన కాంగ్రెసు శాసనసభ్యులు లీడర్సుహాలునందు కాంగ్రెసు పక్షమువారి గదియందు సమావేశమై శాసనసభలను బహిష్కరించుటకు గావించిన తీర్మానము పురస్కరించుకొని తామవలంబింపవలసిన చర్యనుగురించి చర్చించిరి గౌ॥ సర్వోత్తమరావు, కాళేశ్వరరావు, దాసు, ఆదినారాయణచెట్టి, సంజీవయ్యగారు మొదలగుసభ్యులు పల్వురు హాజరైరి శ్రీయుత ఎ రంగస్వామి అయ్యంగారు అధ్యక్షత వహించిరి కాంగ్రెసుసభ్యులు రాజీనామానివ్వవలెనా లేదా యను విషయమును, ఎవరును, తమాభిప్రాయమును ప్రకటించినట్లు తెలియదు గాని, ఎవరును రాజీనామాల నీయవలెనను విషయము నుగురించిమాత్రము కొంత చర్చ జరిగినది లోకలుబోర్డుల చట్టముపై శాసనసభలో చర్చ ముగియువరకును ఆనిమిత్తము రాజీనామాల నీయవలదనియు, ఇట్టి ముఖ్యమగు చట్టమును, అధికారుల స్వేచ్ఛకు వదలివేయుట చాల ఉపద్రవకరమనియు కొందరుసభ్యులభిప్రాయమును వెలిబుచ్చిరి మరికొందరు సభ్యులు దీనితో ఏకీభవింపలేదు. శాసనసభల బహిష్కరింపవలెననియు శాసనసభ్యులు కాంగ్రెసు సభ్యులు రాజీనామా నీయవలెననియు కాంగ్రెసు మహాసభ తీర్మానించుటతోడనే కాంగ్రెసు పక్షమంతరించెననియు ఇకమున్నవారు వ్యక్తిగతహోదాలో నుండిరనియు వారు వెంటనే రాజీనామానిచ్చుటతప్ప ఇంకొకమార్గము లేదనియు అభిప్రాయమును వెలిబుచ్చిరి

తుదకు ఈనెల 18 వ తేదీలోగా కాంగ్రెసుశాసనసభాపక్ష సమావేశము నేర్పరుపవలెనని పక్షనాయకుని గోరుటకు తుదకు తీర్మానింపబడెను ఈలోగా లోపలపడి రాజీనామాల నీయరాదని కూడ చాలమంది సభ్యులభిప్రాయపడిరి

ప్రత్యేక గెజిటు ప్రకటనలు

మద్రాసు ప్రభుత్వ కార్యనిర్వాహక సంఘ సభ్యులు గౌ॥ సర్ నార్మన్ ఇ మార్జొరిబ్యాంక్సు కే సి. ఐ ఇ సి యస్ ఐ గారు గత 3 వ తేదీని గవర్నరు కార్యనిర్వాహక సంఘమందు తమ సభ్యత్వము అంతమగుటచే ఉద్యోగము నుండి, విరమించిరి అయినందున వారి స్థానమునందు ఏ వై జి క్యాంబెలు, సి యస్ ఐ ఇ సి బి ఇ గారిని నియమించుటకు సార్వభౌముడు దయతో అంగీకరించియున్నారు 8 వ తేదిని మధ్యాహ్నము వీరు తమ ఉద్యోగపదవిని స్వీకరించిరి గౌ॥ సర్ మార్జొరిబ్యాంక్సు గారు గత 35 సంవత్సరములుగ ఉన్న ప్రభుత్వోద్యోగములను తమ సమర్థతతో నిర్వహించినందులకు గవర్నరుగారు వారిని అభినందించుచున్నారు.

గవర్నరుగారి కార్యనిర్వాహకవర్గపు ఉపాధ్యక్షుని నియామకము

ఇండియా ప్రభుత్వశాసనము సెక్షను 48 ననుసరించి గవర్నరుగారు కార్యనిర్వాహక వర్గము సభ్యులగానున్న గౌ॥ సర్ మహమ్మద్ ఉస్మాన్ సాహెబ్ బహదూర్ గారిని ఆయుక్త సంఘమునకు ఉపాధ్యక్షులుగా గవర్నరుగారు నియమించిరి

ఉద్యోగములందు మార్పులు

ఏ వై జి క్యాంబెలు, సి యస్ ఐ సి ఐ ఇ సి బి ఇ ఐ సి యస్ గారు గవర్నరు కార్యనిర్వాహకవర్గమునకు సభ్యులుగా జనవరి 8 వ తేదీనుండి నియమింపబడుటచే (1) హెచ్ జి స్టోక్సు, సి ఎస్ ఐ సి ఐ ఇ ఐ సి యస్ గారు రివిన్యూబోర్డు ప్రథమసభ్యులు మద్రాసు ప్రభుత్వ ప్రధానకార్యదర్శిగా నియమింపబడిరి

(2) ఏ ఆర్ యస్ టాటెన్‌హాము, సి ఐ ఇ ఐ సి యస్ గారు రివిన్యూబోర్డు రెండవసభ్యులు, రివిన్యూబోర్డు ప్రథమ సభ్యులుగా నియమింపబడిరి

(3) హెచ్ ఏ బి వర్నన్, సి ఐ ఇ ఐ సి యస్ గారు రివిన్యూబోర్డు మూడవసభ్యులు, రివిన్యూబోర్డు రెండవ సభ్యులుగా నియమింపబడిరి టాటెన్‌హాముగారు 3 రోజుల వరకు ఇండియా ప్రభుత్వము క్రింద ఉద్యోగము స్వీకరించుటచే వారి స్థానే వర్నను గారు తాత్కాలికము గా రివిన్యూబోర్డు ప్రథమసభ్యులుగానుండ నియమింపబడిరి

(4) సి డబ్ల్యూ కాటన్, సి ఐ ఇ ఐ సి యస్ గారు రివిన్యూబోర్డు తాత్కాలిక మూడవ సభ్యులు ఖాయముగ మూడవసభ్యులుగా నుండుటకును హెచ్ ఏ బి వర్నన్ గారికి బదులుగా తాత్కాలికముగ రివిన్యూబోర్డు 2 వ సభ్యులుగా నుండుటకును నియమింపబడిరి

(5) సి బి కాటెరెల్ సి ఇ ఐ సి యస్ గారు సి డబ్ల్యూ కాటన్‌గారిస్థానే తాత్కాలికముగా రివిన్యూబోర్డు మూడవ సభ్యులుగా ఖాయముగ నియమింపబడిరి (గెజటు)

అఖిలఏషియా మహిళాసమావేశము

భారత దేశ మహిళాసంఘములకు ఒక విజ్ఞాపనము

భారత మహిళాసంఘము యొక్క అంతర్జాతీయ ప్రతినిధియగు మిసెస్ కజిన్సుగారు ఇట్లు ప్రకటించుచున్నారు — ప్రపంచమందలి ప్రతిఖండమునకును, కొన్ని ప్రత్యేకలక్షణములు గలవు. ప్రపంచపు యావజ్జనసంఖ్యలో సగముకంటె నెక్కువభాగము గల ఏషియాఖండమునకును, యూరోపుఖండమునకును, అమెరికాఖండమునకును, ఎంతేని భేదమున్నది. ఏషియాఖండము యొక్క ప్రత్యేక లక్షణములను "ప్రాచ్య" అను పదములో గ్రహింపవచ్చును. ఈ లక్షణములన్నియును గూడ ఏషియాఖండపు స్త్రీలయందే అధికముగా గానవచ్చును. కాని పాశ్చాత్య నాగరికత యిప్పుడన్నివైపుల నుండియు ప్రాచ్యస్త్రీలపై వ్యాపించుచున్నది. కాబట్టి తమ ప్రాచ్యనాగరికతను సంరక్షించుకొనుటకు గాను, ఏషియాఖండపు వివిధదేశముల నుండి స్త్రీ ప్రతినిధులందరు నొక్కచోట సమావేశమై తమ సమస్యలను పరిష్కరించుకొనవలసి యున్నది.

భారత నారీమణులు తమ దేశము యొక్క వివిధప్రాంతముల నుండి యొక్కచోట సమావేశమయి తమ సమస్యలను పరిష్కరించుకొనుటయందు ఇదివరకే కొంత యనుభవమును పొంది యున్నారు. యూరోపు అమెరికా ఖండముల స్త్రీలు అట్టి సమావేశములను యనేకపర్యాయములు జరిపి తమ విజ్ఞానైకతను కాపాడుకొనుచున్నారు. ఈ విషయమున ఏషియా ఖండము యొక్కటి మాత్రమే వెనుకబడియున్నది. కాబట్టి ప్రాచ్యవిజ్ఞానమునకు పుట్టినిల్లగు భరతఖండమునందలి స్త్రీలు, జపాను, కొరియా, చీనా, బర్మా, జావా, ఆఫ్ఘనిస్థానము, టిబెటు, అరేబియా, పెర్షియా, టర్కీ, మున్నగు యితర ప్రాచ్యదేశములందలి స్త్రీలను ఒక ముఖ్యస్థలమందు సమావేశమగుటకు ఆహ్వానింపవలసిన బాధ్యతను వహింపవలసియున్నది. అట్టి అఖిల ఏషియామహిళాసమావేశమును 1931 సంవత్సరమునందయినను జరుపుటకు మన మిప్పటినుండియు ప్రయత్నించుదుముగాక.

ఇందుకు తోడ్పడదలచువారు తమ యభిప్రాయములను యీ క్రింది చిరునామాకు పంప ప్రార్థితులు.— మిసెస్ కజిన్సు, భారత మహిళాసంఘ అంతర్జాతీయ ప్రతినిధి, పాంథియన్ గార్డెన్సు, ఎగ్మూరు, మద్రాసు.

లోకలుబోర్డుల శాసనసవరణచట్టము

1920 సం॥పు లోకలుబోర్డుల శాసనమును సవరించుటకు నియమింపబడిన శాసనసభోపసంఘమువారు నిన్నటిదినమున, తుది పర్యాయము, శాసనసభాభవనమున సమావేశమయ్యెను. గౌ॥ సి. వి. ఎస్. నరసింహరాజుగారు హాజరు లేకపోవుటచే, దివాన్ బహదూర్ మునిస్వామినాయుడుగారు అధ్యక్షత వహించిరి. సంఘము తరఫున తయారుచేయబడిన నివేదికను చర్చించి, తుదకు సభ్యులందరును సంతకము నర్పించిరి. సభ్యులలో చాలమంది, కొన్ని ముఖ్యాంశములందు, అధికసంఖ్యాకుల నిర్ణయముతో ఏకీభవించక భిన్నాభిప్రాయముల ప్రకటించుచున్నారు.

"పరాధీన భారతభూమి"

రాజద్రోహపూరితమే!

సండర్లాండుగారు రచించిన పై గ్రంథము సర్కారులో దాఖలు చేయబడినది

కలకత్తా, జన 8 — "పరాధీన భారతభూమి" యను గ్రంథమును సండర్లాండు గారు రచించిరి. ఇది రాజద్రోహపూరితమైనదనియు యీ గ్రంథముయొక్క ముద్రితప్రతులన్నియు సర్కారులో దాఖలు చేయవలయునని క్రిందికోర్టులో తీర్పు చెప్పబడెను. ఇందువిషయమై ముద్రాపకులు కలకత్తా హైకోర్టుకు అప్పీలుచేసిరి.

హైకోర్టువారు క్రిందికోర్టు తీర్పును ఖాయపరచి అది రాజద్రోహపూరిత గ్రంథమేనని తీర్పుచెప్పిరి. (శ్రీ ప్రె)

తెనుకు తాలూకా జిల్లా ఆదిమాంధ్ర మహాసభ మహారాజశ్రీ గొట్టుముక్కల వెంకన్న గారి అధ్యక్షత క్రిందను, మద్యపాన నిషేధ మహాసభ మహారాజశ్రీ చిలకపాటి సూరన్నగారి అధ్యక్షత క్రిందను తెనుకు తాలూకా మాదుపేరు గ్రామములో ది 11-1-1930 సం॥ శనివారము ముక్కోటి ఏకాదశి రోజున ఉదయము 7 గంటలనుండి జరుగును.

మదరాసు పబ్లికు సర్వీసెసు కమిషను

(1) రా. సా., సి. పి. కరుణాకర మీనను, కార్యదర్శి
(2) ఖా. బ., బజులుల్లా సాహేబుగారు
(3) సర్ నార్మను మార్జుబ్యాంక్సుగారు, అధ్యక్షులు
(4) ప్రొఫ. ఎం. రత్నస్వామిగారు
(5) కె. నారాయణయ్యంగారు, మెంబరు (ప్రె. ఫో. బీ)

డబ్ల్యు. ఆలగ్జాండరుగారు

భారత శాసనసభకు ఎల్. ఎల్. హార్షరుగారి స్థానే ఎన్నుకొనబడిరి (ప్రె. ఫో. బీ)

క్షీర దధిమథన యంత్రాగారము

పోల్సను మ్యాన్యుఫాక్చరింగు కంపెనీవారిచే స్థాపింపబడినది

బొంబాయి గవర్నరుగారిచే యంత్రాగారమునకు ప్రారంభోత్సవము జరుపబడెను

ఆనందు, జన 8 — బొంబాయి సమీపమున నున్న ఆనంద్ అను ప్రదేశమున పోల్సను మాన్యుఫాక్చరింగు కంపెనీ వారు పాలు, వెన్న, పెరుగు, జున్ను వగైరా తత్సంబంధ ద్రవ్యములను ఉత్పత్తి చేయు నొక గొప్ప యంత్రాగారమును నెలకొల్పిరి. దీనియొక్క పని నిన్న సాయంత్రం 5 గంటలకు బొంబాయి గవర్నరుగారు యీ యంత్రాగార ప్రారంభోత్సవమును జరిపిరి. గవర్నరుగారు దిగ్విజయముగా ఉపన్యసించిరి.

ఈ యంత్రాగార ప్రతిష్ఠాపన వల్ల యీ రాజధానియందొక నూతనయుగ మారంభమైనదని చెప్పవచ్చును. ఇతర దేశములలో పాలు పెరుగు వెన్న వగైరా వస్తువులకు సంబంధించిన పరిశ్రమలు వేర్వేరు ప్రత్యేక యంత్రాగారముల యందు జరుగుచున్నవి. కాని, యీ యంత్రాగారమునందవి యన్నియు నొక్కచోటనే యొక్క యంత్రాగారములోనే జరుగనున్నది.

ఇందు తయారుకాబడు ప్రతి వస్తువును అత్యంత శుభ్రముగా, శుచిగా, ఆరోగ్యకరముగా, రుచిగా తయారు చేయబడును. పాలున్న పాత్రయందుండి యుత్పత్తియగు ద్రవ్యములను సామాన్యము అపరిశుభ్రమైన చేతులతో తాకబడుటవల్ల వ్యాధిహేతువు లగుచున్నవి. అందువల్ల కట్టి శుచియైన ద్రవ్యోత్పత్తి చాల యవసరము. ప్రశంసనీయము ఇచట సప్లయి చేయబడు పాలు అత్యంత ప్రశస్తముగా నుండగలవని తెలియుచున్నది. ధర హెచ్చుగా నుండినను ఎక్కువ ఉపయోగకరమైన పదార్థము లభించుట చాల యవసరమై యున్నది.

పశుగణవృద్ధి

ఇదిగాక యీ కంపెనీవారు తమ రైతులకు మంచి ప్రశస్తమైన గేదెలను సప్లయి చేయుదురు. ఆ రైతులు ఒక్కమారుగా క్రయము మొత్తము వంతున యివ్వలేనందున కొనుక వాయిదాల మీద పైకము సమాలు యివ్వవచ్చును. అతడు తీసుకొన్న గేదెకు పాలు పితికి యీ కంపెనీవారికి యిచ్చివేయుచున్న యెడల పాల విలువలోని సగము మొత్తము అతడు తీసుకొన్న గేదె ఖరీదుక్రింద సమాలు కట్టుకొనబడును. మిగిలిన సగము మొత్తము అతని పేర జమ వ్రాసి యుంచబడును. గేదె విలువ కంపెనీవారికి పూర్తిగా జమపడిన పిమ్మట పాల విలువలో మిగిలిన సగము మొత్తము ఆ రైతునకు ఒక్క మొత్తముగా చెల్లింపబడును. ఇందువల్ల యీ గుజరాతు రాష్ట్ర పశుగణము బాగుగా వృద్ధి కాగలదు. పోల్సను కంపెనీవారు మంచి సంతతము గల గేదెలనే రైతులకు సప్లయి చేయుదురట.

ప్రకృతిలో స్వతస్సిద్ధముగా లభించెడి క్షీరమువలెనే, మానవుని కృత్రిమ బుద్ధివైచిత్ర్యముచే సృష్టింపబడిన ఆహారపదార్థములకును ఆరోగ్యమునకును సంబంధము కలదా యని మీరు సందేహింపవచ్చును. కాని ఈ క్షీరమునందుండి యుత్పత్తి చేయబడు నొక జీవరసవంటి పదార్థము వాయువర్తకుల యొక్క రోగులకు ప్రాయముగా ఉపయోగింపబడుచున్నది. శిశువులను పెంచుటకుగాను మెరుగు పెట్టగల యొక పదార్థము మీగడ తీసివేయబడిన పాలలోనుండి తయారు చేయబడుచున్నది. సబ్బు, కావలసిన గ్లూ పదార్థము, పసిపిల్లల ఆహారములు యిన్నియు పాలలోనుండి తయారు చేయబడుచున్నవి.

ఈ యంత్రాగారములో అనేకులు పనివాండ్లు పనిచేయుచుందురు. ఈ కర్మాగారములోని పదార్థము లెంతశుద్ధిగా ఆరోగ్యకరముగా తయారు చేయబడగలవో యిందుపనిచేయు పనివాండ్లుగూడ అంతటి ఆరోగ్యముగను సౌఖ్యముగా నుండునట్లు యీ కంపెనీవారు శ్రద్ధవహించెదరుగాక!

ఈ రీతిగా యీ దేశములోని యంత్రాగారములకు కొన్నిటికి యిది మార్గదర్శకముగా నుండుగాక!

గవర్నరుగారి యుపన్యాసానంతరము ఉపాహారవిందు జరిగెను.

పిమ్మట గవర్నరుగారు ప్రత్యేక రైలుమీద తిరిగి బొంబాయికి వెళ్ళిరి.

ప్రపంచములోనున్న క్షీరదధిమథనశాలలన్నిటిలోను యిదియే చాల పెద్దదని యూహింపబడుచున్నది. (శ్రీ ప్రె)

విదేశవార్తలు

సైమన్ కమిషను నివేదిక

మార్చి ప్రారంభమున వెలువడును

[వైర్లెస్]

లండన్, జనవరి 8 — సైమన్ కమిషన నివేదిక మార్చి ప్రారంభమున వెలువడవచ్చునని తలంచుచున్నారు

బ్రిటీషుదీవులలో తుపాను

(వైర్లెస్)

లండన్, జనవరి 8 — నిన్న బ్రిటీషుదీవులను ఉత్తరమున, మధ్యభాగమున తుపాను గంటకు 91 మైళ్ళచొప్పున వీచెను. భూమిపై ప్రస్పష్టమే కర్గెను నాకలకు దెబ్బ తగిలెను. కొన్ని సందర్భములందు నాలను పడి కొట్టిపోయినవి. విచ్చెను డెవాన్‌షైర్ పాగమోడ ఒడ్డుకు కొట్టుకువచ్చెను

యువరాజు ఆఫ్రికాపయనము

(వైర్లెస్)

జన 8 — యువరాజు క్రీడానోద్దార్థము కేపుటౌనుకు సవుతాంప్టన్‌నుండి మూడవ తేదీని దక్షిణాఫ్రికాకు బయలుదేరెను. తూర్పుఆఫ్రికాలో వేటతరువాయి యుండుటచే దానిని పూర్తి చేసెదరట. తాను తిరిగివచ్చేవరకు ఏర్పాటు లన్నిటిని జేసెను. తలిదండ్రుల సెలవుగైకొనెను. ఇంగ్లీషుకాలో వర్షముగా నుండుటచే విమానములలో సంచరించి వేటాడునట

స్మట్సు సేనాని-బ్రిటీషు సామ్రాజ్యము

(వైర్లెస్)

స్మట్సు సేనాని మాంచెష్టరులో కనడాక్లబ్బువారిచ్చిన విందుసందర్భమున స్మట్సు సేనాని బ్రిటిషుసామ్రాజ్యమును గూర్చి ఇట్లుపన్యసించిరి. ఇదివరలో ఏసామ్రాజ్యమును చిన్న జాగులవారికి మంచి యవకాశములను బ్రిటీషుసామ్రాజ్యము ఇచ్చినటుల ఇవ్వలేదు; అనేక తరగతుల సంస్థలను ప్రోత్సహించెను. అందరకును మంచి అవకాశము లేర్పడుచబడినవి. వారందరకును ఇంతకంటె లాభకరమగు పద్ధతి లేదు. వాటిని, తమహక్కులను స్వాతంత్ర్యమును నిలబెట్టుకొనుటకు ఈ చిన్న జాతులవారు సామ్రాజ్యమును గాపాడుటకు మందంజవేయవలెను. ఇట్టి హక్కులను వారు ఇతరులనుండి సంపాదింపలేరు. సామ్రాజ్యము జాతిసమితికి ఆదర్శప్రాయముగ నున్నది. జాతిసమితివిజయమునకు సామ్రాజ్యము మంచి శుభసూచకము. జాతిసమితి మంచిఫలితములను గాంచుచున్నది. పదిసంవత్సరములకంటె డొమినియనుల శాసనములను విస్తరింపజేయుచున్నారము. మాతృదేశముతో బాటు సమానప్రతిపత్తిని కలుగజేయుచున్నారము. అన్నిపక్షముల బ్రిటిషు రాజకీయవేత్తలును సహాయమొనర్చుచున్నారు. కాని ఇంకను జరుగవలసిన దెంతయో కలదు. యుద్ధములో సగమే గెల్చితిమి. రాబోవు 10 సంవత్సరములలోను మరింత సంఘీభావముతో సహకారముతో ఈ విధానమును సాగించవలెను. బ్రిటిషుపతాకమునుండి తొలగుటకు పెక్కుసంవత్సరములు ప్రయత్నించి సంపాదించిన విజ్ఞానముతో జెప్పుచున్నాడను. ఇంపీరియలిజం సిద్ధాంతమును నమ్మి ఇట్లు నేను ప్రస్తావించుటలేదు. కాని బ్రిటిషుసామ్రాజ్యము అపూర్వమైన సంస్థ. అమూల్యమైనది. ఆ సామ్రాజ్యవాదులు దానిని తమ సంతతివారికి చెక్కుచెదరకుండ వశపరచినచో వారికి రాజకీయ దూరదృష్టి, నిదానము లేదనవలెను. ఇదివరలో జేసినదానికంటె ఎక్కువ శుభమును కలుగజేయునటుల ప్రయత్నించవలెను.

ద్వితీయహేగు నష్టపరిహారసభ

(వైర్లెస్)

లండన్, జన 8 — ఫిలిప్ స్నోడను విలియం గ్రాహంగారు హేగు నష్టపరిహార సభకు బ్రిటిషు ప్రతినిధులుగ వెడలి కెనుదయమున హేగ చేరిరి. ఈసభలో ఎంగ విధానమును ధ్రువపరచుట అంతర్జాతీయ బ్యాంకు విధానమును జాలోచించుట జర్మనుల పరిహారములు గాక ఇతర పరిహారములను ఆలోచించుట జరుగను. అంతర్జాతీయ బ్యాంకు సమస్యగూడ పరిష్కారమగునట

కార్మిక ప్రభుత్వమువారి ఇండియా విధానము

భారతదేశీయ మహాజనసభ తీర్మానములు

(బీమునర్వీసు)

లండన్, జనవరి 8 — లాహోరు కాంగ్రెసు తీర్మానములచే కార్మిక ప్రభుత్వ విధానము ఇండియాపట్ల మారునాయని కార్మికపక్ష్యులు చర్చించుచున్నారు. మంత్రివర్గములోనున్న కార్మికపక్షనాయకులు విన్నమదించిరి. ఏమియు జెప్ప నిరాకరించిరి. కాని ఇతర కార్మికపక్ష్యులు అందరును ధారాళముగా చర్చించుచున్నారు. రౌండుటేబిలుసభను గురించి గాంధి, మోతీలాలుగా ర్లడిగిన అధ్యయములను ఇర్విన్‌ప్రభుత్వ నిరాకరించుటకు ఇండియా ప్రభుత్వమువం దున్న కార్యనిర్వాహకవర్గమే అయియుండునని యనుచున్నారు. ఇక రౌండుటేబిలుసభ నిరర్థకమే యనుచున్నారు. రౌండుటేబిలుసభలో కాంగ్రెస్‌ప్రతినిధులు లేనిచో కర్జనుకు లేక భారత మునిమించుకొను ననుచున్నారు. భారత జాతీయవాదుల తరపున రౌండుటేబిలుసభ మాట్లాడుటకు వీలులేదనుచున్నారు. రౌండుటేబిలుసభను మానుటకే కొందరు ఆలోచించుచున్నారట. కార్మిక ప్రభుత్వమువారి అధికపత్రము లేలం

ఈ విషయమును చర్చింపరాదని నాయకులు తమ అనుధ తేదీలో జెప్పిరట. మునిసిపలు ఎన్నికలుగూడ జరుగవలెనట. పరకు వీలు ప్రభువు ఇండియా ప్రభుత్వమువారు అక్టోబరు 31 వ తే ప్రకటనమునకు ఒక అంకురముగూడ జరుగకుండ జేయుటకు ఇండియాలో ప్రవేశించినప్పటినుండి ప్రయత్నించుచున్నారట. కన్సర్వేటివుల తరపున పీలుప్రభువే కృషి సల్పుచున్నారు. అందుచే కన్సర్వేటివులు ఆందోళన మానిరి. బర్కెన్‌హెడ్‌గారిద్వారా ఈప్రకటనమును త్రోసివేయుటకు ప్రయత్నించి విఫలులైరి. ఇపుడు కాంగ్రెసువారి కోర్కెలను నిరాకరింపబడునట్లు జేయుటకు కన్సర్వేటివులు ప్రయత్నించుచున్నారు. కన్సర్వేటివులు తమకోర్కెలు గ్గనట్టి గాంధి మోతీలాలుగార్లకు ఇర్విన్‌ప్రభువిచ్చిన ప్రత్యుత్తరమును బట్టి ఉబ్బితబ్బిబ్బులగుచున్నారని కొందరు కార్మికవర్గమువారు దెలుపుచున్నారు

సర్ కే వి రెడ్డిగారి అనారోగ్యమునకు చింతించుచు త్వరలో ఆరోగ్యము కలుగుగాకయని దక్షిణాఫ్రికా కాంగ్రెసు సంఘమువారు తంతి నంపిరి

సైమన్ కమిషను నిశ్చయము

కేంద్రశాసనసభ

(రీము సర్వీసు)

లండన్, జన 3 — ఇండియా ప్రభుత్వాధికారము అసంబ్లీ వారికి, కేంద్రశాసనసభాధికారమునుగూర్చి సైమను కమిషనువారు తీర్మానించినటుల తెలియుచున్నది

ఢిల్లీ అసంబ్లీకి ఇకమీదట పరోక్షపు యెన్నికలుండవలెనవిరట. అనగా రాష్ట్రీయ శాసనసభలయందున్న సభ్యులే అసంబ్లీసభకు ప్రతినిధుల నెన్నుకొనవలెనని తీర్మానించిరట సర్ అర్థర్ ముర్రేయిగారి భిన్నాభిప్రాయముతో ఈ సూచనను తెలిపిరనియు దానినే వీరవలంబించిరనియు అనుకొనుచున్నారు దీనివలన మంచిలాభమున్నదని మాంచెస్టరు గార్డియనుపత్రిక వ్రాయుచున్నది రెండు లాభములున్నవట అసంబ్లీకి, కేంద్రప్రభుత్వ కార్యనిర్వాహకవర్గమునకును సంబంధముండుట యేర్పడును వీరికి రాష్ట్రీయములకు కావలసిన విషయములెవ్వియో తెలియుచుండును రాష్ట్రీయ శాసనసభవారు కేంద్రప్రభుత్వమువారు నిర్వాహకవర్గమువారి చిక్కులను తెలిసికొనుటకు వీలేర్పడునట

లాహోరుకాంగ్రెస్

బ్రిటిషు వారపత్రికలు

(రూటరు)

లండన్, జన 4 — ఇండియానుగూర్చి బ్రిటిషు వారపత్రికలు లాహోరుకాంగ్రెసు సందర్భమున ఇట్లు వ్రాయుచున్నవి — భారతదేశీయమహాజనసభలో గావింపబడిన స్వాతంత్ర్యతీర్మానము సాగవలెనన్న ఇండియా అంతకును తృప్తినిచ్చువిధాన మొక్కటే యుండవలెను స్వాతంత్ర్యముతో గాని, పరిమిత స్వాతంత్ర్యముతో గూడుకొన్న భారతదేశమును భావించువిధాన మొక్కటుండవలెను కాని, అట్టివిధానము లేదు బ్రిటిషుప్రభుత్వమువారు నిదానముగ, న్యాయముగ నిర్భయముగ ప్రవర్తించవలెనని స్టేట్సుమన్ పత్రిక వ్రాయుచున్నది

బహిష్కారవాదులను ప్రభుత్వమువారు బహిష్కరించవలెను ఇండియాకు ప్రజాస్వామ్యముననుసరించు స్వపరిపాలనము నీయజాలము ఉపకారముల నంగీకరించు భారతీయుల మాటలను విని మన ఇష్టముచొప్పున భారతదేశముపై బలవంతముగ దానిని కట్టిపెట్టవలెను మనము శాస్త్రివంటివారితో సలహా చేయుచున్నాము అట్టివారు మనకు తోడ్పడెదరు సాహెబురూవంటివారిని సమీపించితిమేని వారు మరింత ఆనందముగ తోడ్పడుదురని న్యూస్టేట్సుమన్ పత్రిక తెలుపుచున్నది

ఇర్విన్ ప్రభుని విధానము ఉదారభావోపేతముగను సత్యముగ నుండెగదా యని ఆయన పరిపాలనము బలహీనముగను ఓరికగనుండదు అల్లరులను అణచుటకు ఇండియాప్రభుత్వమువారవలంబించు కఠిన శాసనములను బ్రిటిషుప్రభుత్వమువారు చేయూత నొసగవలెనని నేషనుపత్రిక వ్రాయుచున్నది

బాలపాప చిన్నరోగముచే కొలది కాలములో 62 పిల్లలు చనిపోయిరని చెన్నైను వార్తలు తెలుపుచున్నవి రష్యానుండి 4000 మంది క్రొత్తగా వచ్చిరి వీరందరను ఈ వ్యాధికి గురియగుచున్నారు ఇంకను 40 రకముల రోగములు పోవుచున్నవి కండ్లు దవడలు వాచుచు ప్రళయముగ జ్వరము తగులుచున్నది దీనికితోడు పాంపలాపు మున్నదట

మనోమోహన్‌సింగుగారి విమానమునకు మిస్ ఇండియా యను నామకరణ ప్రారంభోత్సవమును రాచి టిహోరు మహారాణి జరిపెను వచ్చేవారమునగాని పయనము నీతడు కల్పడు

దక్షిణఆఫ్రికా ఇండియను కాంగ్రెసువారు రైటానరబిలు శ్రీనివాసశాస్త్రిగారిని నూతన సంవత్సరముల బిరుదములలో ఇచ్చిన గౌరవమునకు అభినందించుచు మరింత గౌరవము లభించుగాక యని తంతినంపిరి

క్యాలిఫోర్నియాలో రెండు విమానములు ప్రక్కలై సముద్రములో పడెను అందున్న పదమూడుగురు చనిపోయిరట ముగ్గురి శవములు దొరకెనట

శ్రీ చల్లపల్లి రాజాగారి పట్టాభిషేక మహోత్సవము

శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామప్రసాద బహద్దూరు జమీందారువారి పట్టాభిషేకమున్ను, దర్బారున్ను 26-12-29 వ చల్లపల్లిలో గర్జాగా జరిగినందులకు చాల సంతోషముగానున్నది శివరామప్రసాదరావుగారునిగర్వులు, నిరాడంబరులు, దాతయని చెప్పుటలో సందియములేదు శ్రీ ముక్త్యాల జమీందారగారి యొక్కయు, దాతయు, నిరర్థ్యాయునకు శ్రీ పట్టాభిరామయ్య చౌదరిగారియొక్కయు సలహాలచేత నీ మహోత్సవములు జరిపినందులకు మనము వారిని కొనియాడవలసి యున్నది. ఈ మహోత్సవములకు కపిలేశ్వరపురం జమీందారుగారు, జయంతిపురం జమీందారుగారు, చింతపల్లి జమీందారుగారు, మునిస్వామినాయుడుగారు, కుప్పుస్వామి చౌదరిగారు, అడ్డుపల్లి గోపాలకృష్ణయ్యగారు, ఉన్నవ లక్ష్మీనారాయణపంతులుగారు, అయ్యదేవర కాళేశ్వరరావుగారు, దువ్వూరు సుబ్బమ్మగారు, జంపాల వెంకటేశంగారు, గొట్టిపాటి బ్రహ్మయ్యగారు, లింగం వగధూమంగారు, మాగంటి బాపినీడుగారు, పర్వతనేని భూవయ్యగారు, మట్నూరి కృష్ణారావు పంతులుగారు, క రమణయ్యనాయుడుగారు, జంపాల వెంకటేశంగారు, చింతపల్లి భాంయ్యగారు, పర్వతనేని చినకామయ్యగారు, అరెకపూడి రామనాథం చౌదరిగారున్ను, ఉమ్మిఆలిపాకవిగారున్ను, చెళ్లపిల్ల వేంకటశాస్త్రిగారు, ప్యారిష్టరు రామస్వామి చౌదరిగారు, ప్యారిష్టరు లింగం వీరభద్రయ్య చౌదరి, శ్రీ గోపాలకృష్ణయ్య, కావశయ్యగార్లు మున్నగు ప్రముఖులును ఇంకను అనేకమంది పండితులు, కవులును విచ్చేసిరి కొవ్వలిగ్రామస్థులగు శ్రీయుత వల్లపట్ల కొండయ్యగారు శ్రీవారి పట్టాభిషేక మహోత్సవసందర్భమునందు వేయి రూప్యములు ఖరీదు చేయగల రెండు సో ఖుణ్ణీను వెండి కర్రలు, వ్యాఘ్రపుచ్ఛరూపనగపత్రాక మొకటియు తీసికొని వచ్చి శ్రీవారి దర్బారులో సమర్పించిరి 300 రూపాయల ఖరీదు చేయగల వెండి సన్మానపత్రము శ్రీ ప చినకామయ్యగారు, అరెకపూడి రామనాథంగారు కవనసంపుటము దర్బారు సభలో సమర్పించిరి కాశవానికేతనమునకు 1,116 రూలున్ను, బందరు గోసంరక్షణ సమితికి 1,116 రూలున్ను, అన్నపూర్ణాదేవి స్కూలుకు 1,116 రూలును ఆంధ్రమహిళా సంఘమునకు 400 న్ను, రామమోహన ఆయుర్వేద కళాశాలకు 500 లున్ను, అంగలూరు బాలసరస్వతీ పుస్తక భాండాగారమునకు 2 వేలును, అంగలూరు పశుచికిత్సాలయమునకు 500 లును, చల్లపల్లి హైస్కూలుకి 150 రూపాయలున్ను, శ్రీ సాధ్వానంద గ్రంథాలయమునకు 50 ని ఇచ్చిరి ఇంకను అనేక సంస్థలకిచ్చినట్టుల తెలియుచున్నది. పండితులకు 116 వంతున్ను, కవులకు 50 రూ వంతునను నిచ్చిరి ఇంతియేకాకుండ తను రాజ్యములోనున్న రైతులు తను బాకీల కొలకు అప్పులు 20 వేల తీసివేసిరట ఈ విషయమై మనమందరము కొనియాడవలసియున్నది

శ్రీ రాజాగారి కచిరకాలమునకే పుత్రపౌత్రికాదిసంతాన లాభము కలుగునట్లును, వీరి పరిపాలనము జయప్రదముగ జరుగునట్లును, సర్వశక్తిమంతుడగు భగవానుని ప్రార్థించుచున్నాను.

మేకెళ్ల శ్రీరాములు చౌదరి

కీ॥ శే॥ మజురూలు హాకు

కాంగ్రెసు నాయకులలో ముఖ్యుడు

పాట్నా, జన 4 — మౌలానా మజురూలు హాకుగారు యీ మధ్య పక్షవాతము వచ్చి సారనజిల్లాలో స్వగ్రామమున గురువారమునాడు చనిపోయిరి (ఫ్రీ ప్రె)

పాట్నా, జనవరి 4 — మజురూలు హాకుగారు సహాయ నిరాకరణోద్యమము నందు ప్రాధాన్యత వహించిన కాంగ్రెసు నాయకులలో నొకరు చాప్రా జిల్లాయందు ఫరీద్పూరలో స్వగ్రామమునందు పక్షవాతముచే మరణించిరి వీరు బారిష్టరుగ నుండి సహాయనిరాకరణము ననుసరించి వృత్తి మానివేసిరి (అ. ప్రె)


కాంగ్రెసు వర్కింగుకమిటీ

ఫిబ్రవరి 14 వ తేదీన అహమ్మదాబాదులో సమావేశమగును

లాహోరు, జనవరి 4 — కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘము అహమ్మదాబాదులో సబర్మతీయద్ద ఫిబ్రవరి 14 వ తేదీన జరుగును (అ ప్రె)

ఇండియాలో లండను పోలీసు

ఇండియాలో నున్న విప్లవోద్యమముల గూర్చి శ్రద్ధ వహించుటకై లండను నుండి స్కాట్లండు యార్డు ప్రత్యేకశాఖ పోలీసువారు రప్పించబడిరని సిలను అబ్జర్వరు పత్రిక లండను విలేఖరికి చెప్పుచున్నాడు ఈ ఉద్యోగులు విప్లవోద్యమముల, విప్లవకారుల కుట్రలగూర్చి మంచి అనుభవముకలవారట వీరు ఇండియా ప్రభుత్వ రాజకీయశాఖతో కలసి రహస్యముగ పని చేయుచున్నారు



కాంగ్రెస్ స్వరాజ్యపార్టీ నాయకుని లేఖ

కోరినప్పుడు రాజీనామా నిచ్చుటకు వాగ్దానము చేసినారు గనుక తక్షణం రాజీనామాల నంపవలెను

లాహోరు, జనవరి 3 — భారతశాసనసభలో కాంగ్రెస్ పార్టీ నాయకుడగు శ్రీ పండిత మోతీలాల్ నెహ్రూగారు క్రిందిలేఖను ప్రతి శాసనసభ్యునికిని పంపినారు

లాహోరు కాంగ్రెస్ మహాసభా తీర్మానానుసారముగా శాసనసభలలోని కాంగ్రెస్ సభ్యులందరును తమతమ సభ్యత్వములకు రాజీనామాలిచ్చి ఆ విషయమును నాకు గూడ తెలియజేయవలసినదని నేను పత్రికలలో గావించిన ప్రకటనమును మీరు చూచియుందురని తలతును. పోయినసారి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ సభ్యులుగా నంగీకరింపబడుటకు పూర్వము శాసనసభలలోని కాంగ్రెస్ సభ్యులందరును సంతకములు చేసిన వాగ్దానపత్రమును గూర్చి తమకు జ్ఞాపకము చేయుటకై యిప్పుడు ఈ లేఖను మీకు వ్రాయుచున్నాను. ఇతర విషయములతోపాటు కాంగ్రెస్ మహాసభవారు కోరినంతమాత్రముననే తమ సభ్యత్వస్థానములకు రాజీనామా నిచ్చెదమని మీరు వాగ్దానము చేసియుంటిరి ఇప్పుడు పార్టీలోనున్నవారిలో చాలమంది ఆ ప్రమాణపత్రములో సంతకముచేసిరి ఇతర పార్టీలద్వారా నెన్నుకొనబడి ఈ ప్రమాణపత్రములో సంతకము చేయనివారు గూడ కొందరు తరువాత పార్టీలో చేరిరి కాని పార్టీలో చేరుటవలన కాంగ్రెస్ నియమ నిబంధనములకు లోనై అప్పుడప్పుడు కాంగ్రెసువారు జారీచేయుంచిన ఆజ్ఞలను వారు శిరసావహించిరేయున్నారు

కావున కాంగ్రెస్ పార్టీద్వారా నెన్నుకొనబడినవారు, యితరపార్టీల ద్వారా నెన్నుకొనబడి తరువాత పార్టీలో చేరినవారుగూడ లాహోరు కాంగ్రెస్ మహాసభలో నామోదింపబడిన తీర్మానమును శిరసావహించుట కర్తవ్యము

మీరు సాధ్యమైనంత త్వరలో మీ సభ్యత్వములకు రాజీనామా నిచ్చి దాని నకలు నాకొకటి పంపవలెనని కోరుచున్నాను ఏ మాత్రము ఆలస్యము లేకుండ ఈ రాజీనామాలను పత్రికలలో ప్రచురించుట చాల ముఖ్యము (అ ప్రెస్)

జమ్నాదాసు మెహతాగారిపై యభిశంసన తీర్మానము

బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెస్ సభలో నుపపాదింపబడ నుండుట.

బొంబాయి, జనవరి 3 — జమ్నాదాసు మెహతాగారు తప్ప బొంబాయినుండి కాంగ్రెస్ సభకు వెళ్లినవారందరు తిరిగి వచ్చినారు. శ్రీ జమ్నాదాస్ మెహతాగారు శాసనసభలో సభ్యత్వమునకు రాజీనామా నివ్వదలచలేదుగనుక, రాబోవు బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెస్ సభలో వారి అభిశంసన తీర్మానము ప్రతిపాదింపబడును (ఫ్రీ ప్రెస్)

కార్సను సర్కసు కేసు

యజమాని నేరస్థుడుగ నిర్ణయింపబడుట

కలకత్తా, జన 3.— కార్సను సర్కసులో డిసెం 31 తేదీన విజయుడు సీపాలి యనువాని తలపై ఒక విస్తరాకునుంచి తుపాకితో గురిచూచి ప్రేల్చు అద్భుతచర్యను ప్రదర్శించుచుండగా ప్రమాదవశమున గురితప్పి అతనికి తగిలి చనిపోయెను. కేసుపరీక్షయందు అపనిశేషిత యజమాని కార్సను నేరస్థుడుగ నిర్ణయింపబడెను. (అ. ప్రె)

కేవరు మంత్రిపుంగవుడు

దేశము అంధకారమునందు మునిగి ప్రజలకు తినుటకు తిండియైనను కట్టుటకు గుడ్డయైనను లేక కష్టపడుసమయముల యందు మహానుభావు లుద్భవించి దేశక్షేమమునకై పాటుపడు వంగతి ఎల్లెడలను నిక్కమైన అన్నికష్టములును ప్రతివిషయమునందును ఐకమత్యము లేకపోవుట మిక్కిలి దుఃఖదాయకము. ఇందుమూలమున దేశము ఎంతదుస్థితినొందునో ప్రతిహింసువారును తెలిసినవిషయమే ఇట్టి మహాకష్టము సమర్థవించి దానినుండి విడిపించుకొనినదేశము లెన్నియో దురోపాఖ్యండము వందు కలవు. మొన్నమొన్నటివరకును రష్యాదేశము ఎట్టి దీనదశకు లోనైనదియు, ఫ్రాన్సుదేశము ఎట్టిచిక్కులనుండి తప్పించుకొనినదియు, జర్మనీదేశము బిస్మార్కు కాలమ్మంగవిషయము లతో పాల్గొనకపూర్వము ఎట్టిదరిద్రము ననుభవించినదియు విరోపాఖ్యండచరిత్ర ఇంచుకంత చదివిచూచిన ప్రతివారికిని తెలియగలదు. ఇట్టి స్థితులయందు దేశము అన్యదేశీయుల చేతులలో నుండుటంబట్టి స్వరాజ్యమునకు పాటుపడు ప్రతిమానవుని పాలకులు కష్టపరంపరలపాలు చేయుట సహజము అట్టియిబ్బందు లెన్నికలిగినను -సహకరించవేయక అప్రతిహతదీక్షతో దేశము కొరకు పోరాటముసల్పిన మహాత్మునిచరిత్ర ప్రతిమానవునికిని పఠనీయముకదా ఇట్టి మహానుభావు లెవ్వరైనను, ఏదేశమున జన్మించినను, ఏలాటి కనంతమైన కీర్తితెచ్చినను వారందరు ఒక్కటేమహాత్ములు దేశమునకుచెంది సర్వమానవులకును పూజనీయులనుట సందియం బిసుమంతయును లేదు.

19 వ శతాబ్దము ఇటలీదేశమునకు గొప్ప చిక్కుదశ దేశము ముక్కముక్కలుగా చీల్చబడి ఒక్కొక్కముక్కను ఒక్కొక్కరాజు పాలించుచుండెను బహుసార వంతమై, లక్ష్మీనిలయమై, బహుసామ్రాజ్య వ్యాజితంబై రాజ్యపాలనా ధురీణుల జన్మభూమియై పరగు ఇటలీదేశము దీనత్వమునొందుటజూచి మాతృభూమిని మర్యాదస్థాన మలంకరింపజేసినవారిలో, ముఖ్యులలో కేవరుమంత్రిపుంగవు డొకడు ఈయన ఇటలీదేశమును పునర్జీవితముగా చేయ నెంతయో పాటుపడెను. ఈయన పూర్ణముగు నామంబు కేమిల్లో బెన్సో డికౌంటు కేవరు. వీరు క్రీ॥ శ॥ 1810 వ సంవత్సరమున జన్మించిరి ఈయన జన్మస్థానము టూరిన్ వారి కుటుంబము మర్యాదలో వనేమి, జ్ఞానగాంభీర్యమునందేమి, దయాదాక్షిణ్యములలో వనేమి మిక్కిలి పన్నికెక్కినది. అందునను అది బహు పురాతనమైనది దానం జేసి ఇటలీదేశములో వీరి పేరుగునివా రెవ్వరును లేరట

మహనీయుడగుట కేర్పడిన చిన్నవాడగుట ఈతడు బాల్యమునుండియును కనికరము పరోపకారపరాయణత్వము, దేశాభిమానము మిక్కిలి ఎక్కువగా కలిగియుండెడి వాడట ఎవ్వరితోడను కూడ నెన్నడును దుర్మార్గమును సంభాషణ చేయకుండెడి వాడట ప్రజలెల్లరును దేశముయొక్క నిజస్థితి నెరుగకుండుటకై చాల విచారించుచుండెడి వాడట ఇన్ని తలంపులతో నిండియున్నను అయన తాను వృద్ధిపొందినగాని దేశమును బాగుచేయుట కవకాశము విస్తారముగా నుండదని తన విద్యాభివృద్ధినిగూర్చి బహుశ్రద్ధగా పనిచేయుచుండెడి వాడట

తాను ముప్పదియారేండ్ల ప్రాయమువాడగువరకును దేశాభివృద్ధికై తన వృద్ధిని కోరుచు మానవులు ఎల్లరు తోడ్పడినగాని దేశాభ్యుదయమునకు అవకాశము ఉండనేరదని తాను ఒక పత్రికను ప్రచురపరచుటకు ప్రయత్నము చేయుచుండెడివాడట ఇట్టి ఉత్తమోత్తమమును కోరిక 1846 లో సర్వేశ్వరుడు నెరవేరునట్లు అనుగ్రహించెను దానివలన ప్రజలు జ్ఞానభాగ్యము బడయుటకు తగిన అవకాశము లేర్పడెను ఈ పత్రిక అతివాదుల ననుసరించి ప్రజల కలవరచుటకుగాని, అమాయకులగు మనుష్యులు తామెరుగని నేరములకు శిక్షితులగుటకుగాని ఉత్తరవాది కాలేదు ఇది సామాన్యవాదియై దేశములో ప్రజలెల్లరు ముఖ్యముగా నెరుగవలసిన విషయములగూర్చి ముచ్చటించుచుండెను ఈపత్రిక సహాయ్యంబున ఇటలీరాజ్యంబున ప్రజాహిత ప్రభుత్వ మేర్పడు మార్గములు తోచ నారంభించెను

ఈ మహనీయుని పేరు నల్దిశల వ్యాపించెను పాల్గొను సంవత్సరములు దేశమునందలి ఐకమత్యము కుదుర్చుటకు ప్రయత్నము లెన్నియో చేసి ప్రభుత్వమునొక్కయు ప్రజలయొక్కయు ప్రేమను ఆర్జించి 1852 వ సంవత్సరమున ఈయన ప్రధానమంత్రి అయ్యెను తానీ యున్నతస్థాన మలంకరించినది మొదలు ఇటలీరాజ్యమును ఒక్కరాజు పాలనకు తెచ్చుటకు ఈయన పడిన కష్టములు ఇన్ని అని మనము చెప్పుట కవకాశము లేదు సాధారణముగా మేధావంతులగు రాజ్యపాలనా ధురీణులు నిద్రకును ఆహారమునకును దూరులగుచు రాజోద్యోగ మొనర్చి పాటించుచుండుట నిశ్చయము. ఈయన తన సౌఖ్యము నంతగా పాటింపక దేశక్షేమమునే ముఖ్యముగా నరయుచు ఇటలీదేశములో నప్పుడు ముఖ్యమగు రాజ్యమైన సార్డీనియాను క్రిమియాదేశపు యుద్ధములో పనిచేయ నేర్పాటుగావించెను ఇందువలన కీర్తివహించిన ఆస్ట్రియాదేశము ఇటలీపై కోపవహించెనుగాని ఇటలీదేశము కష్టములు మిక్కుటముగా పరిపాలనకు లోనుపడిన కష్టములకన్న హెచ్చుకష్టము లికయుండవని గాఢముగ ఆస్ట్రియా అగ్రహమును పాటించకుండెను. ఆస్ట్రియా అగ్రహావేశముగుటచే కేవరు 1859 లో ఫ్రాన్సుదేశమును పరిపాలించుచున్న నెపోలియనుతో సంప్రతించి ఫ్రటులపైనను ఆస్ట్రియాపై ఇటలీదేశము చేయు యుద్ధములో తనకు సహాయము చేయవలసినదని కోరగ నెపోలియను అందులకు సమ్మతించెను

యుద్ధ మారంభమయ్యెను. ఇరుపక్కల వారును తీవ్రముగా పోరాటము ప్రారంభించిరి మొదట ఇటలీ దాడికి చాలవరచినదై ఆస్ట్రియా రహస్యముగా ఫ్రాన్సుదేశాధిపునితో ఉత్తరప్రత్యుత్తరముల నడుపుచు తుదకు సంధిగావించుకొనెను. ఇదియే ఇటలీదేశము ఓడుటకుకారణము ఆస్ట్రియా ఇటలీదేశముపై అధికారము మరింత బలపర్చుకొనుటకు ఈ పరాజయము సహకారి అయ్యెను మహామంత్రిపుంగవుడగు కేవరునకు ఈపరాజయము తీరని పరితాపమును కలిగించెను. అందుచే ఈయన తనపదవికి రాజీనామా ఇచ్చెను

బహుకష్టముమీద ఈయన 1860 లో తిరిగి మంత్రిపదవి నలంకరించెను వెంటనే సార్డీనియాలో పార్మా, మేదినా, టస్కనీ రాజ్యములను చేర్చెను గాని ఫ్రాన్సుదేశమునకు నీసాయి, సైసురాజ్యములను విడిచిపెట్టుటచేత ఈయన నిందకు లోనయ్యెను తరువాత ఈయన చిరకాలము జీవించలేదు 1861 లో ఈయన పరమపదమునొందెను

ఈ మహావీరుడు తనజీవితమున ప్రతినిమిషమును దేశముకొరకు విడిచి, దేశసౌభాగ్యమే తన శ్రేయస్సని ఎన్ని నిందలనైనను ఓర్చి, ఎట్టి కష్టములనైన భరించి,ఎట్టి నష్టమునకైనను వెరువక మహాత్యాగియై స్వర్గరాజ్య మలంకరింప భూలోకమును విడిచెను.

(ప్రత్యేకవిలేఖరి)

వెడన

సర్ త్యాగరాయ గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవము

ది 19-1-30 తారీఖున ఆదివారము సర్ త్యాగరాయ గ్రంథాలయ ప్రథమవార్షికోత్సవము సముద్రపేట పత్రికాధిపతులగు మ రా రా శ్రీ పింజల సుబ్రహ్మణ్యము శెట్టిగారి యాధిపత్యముక్రింద జరుపబడును గ్రంథాలయోద్యమము గురించిన్ని సర్ త్యాగరాయమహాశయుని జీవితమును గురించిన్ని ప్రముఖులచే పుపన్యాసము లొసంగబడును

భట్ట కుమారస్వామి

పీ లగుటను ఇట్టి హేతువాదము ననుసరించి, మంత్రి పదవులను స్వీకరింపవచ్చు నని, మద్రాసు స్వాతంత్ర్యవాదు లిదివరకు అంగీకరించియుండిరి. అందుచే వెనుకటిమార్గము నవలంబింపక, కాంగ్రెసు సభ్యులు శాసనసభలతో సంబంధము పూర్తిగ వదలుకొని, స్వాతంత్ర్యమునకు బునాదుల వైచుట యుక్తము ఇది కనీసధర్మ మని ఎంచవచ్చును మిగిలిన కార్యక్రమ మంతయు దీనిపై నాధారపడు ననుటకు సందియము లేదు. ఆంధ్రప్రముఖు లీవిషయమున మార్గదర్శకు లగుట సంతోషప్రదము

వ్యవసాయము

వ్యవసాయశాఖను, రాయల్ కమిషను సిఫార్సుల ననుసరించి, పునర్నిర్మించుటకై, ఎట్టిమార్గముల నవలంబింపవలయునో యోచించుటకు, మద్రాసు ప్రభుత్వమువా రిదివరకు సలహాసంఘము నొకదానిని నియమించియుండిరి. వీరు చేసిన సిఫార్సులపై ప్రభుత్వమువారు చర్య దీసికొని, వ్యవసాయశాఖాధ్యక్షులగు వీకాస్టెడుగారు సూచించిన ఏర్పాటుల నంగీకరించిరి ఇందుకుగాను 1929 సంవత్సరమున 72400 రూపాయిలు మంజూరుచేయబడెను ఈమొత్తము ప్రచారమునకును పరిశోధనకును వినియోగింపబడుచున్నది. వ్యవసాయకళాశాలలో గఱపెడి విద్యను నేర్చుటకు కుతూహలము వ్యాపించినను, మిడిల్‌స్కూలువిద్య పట్ల అట్టి యాతురము గనుపించుటలేదని, 1928-29 సంవత్సర నివేదికము దెలుపుచున్నది కారణము విదితమే. కళాశాలవిద్య ఉద్యోగములకు సాధనభూత మగుచున్నది మిడిల్‌స్కూలువిద్య అట్టి యాశ కొస మిచ్చుటలేదు వ్యవసాయవిద్య ఉద్యోగములకు గాక, వ్యవసాయాభివృద్ధికై పాటుబడుటకు విద్యార్థులను పురికొల్పినగాని, దీనివలన ప్రయోజనము గలుగదు. నివేదనసంవత్సరమున తలిపరంబలోని మిడిల్‌స్కూలు మాత్రము పనిజేసెను. మిగిలిన పాఠశాలలు నిద్రావస్థయందున్నవి. వడ్లు పండెడి ప్రదేశమునందు, వరిపంటనువృద్ధిజేయు నిమిత్తము పరిశోధనము జరిగెను ఇటులనే చెరుకు, ప్రత్తి మున్నగు మెరకపంటల విషయమున గూడ పరిశోధన జరుగుచున్నది. నువ్వుగింజల విషయమై పరిశోధన జరుపుటకు ప్రత్యేకోద్యోగి నియమింపబడెను. నాల్గు పశుస్థానములలో అభివృద్ధి చేకూరెనని, రిపోర్టు దెలుపుచున్నది వ్యవసాయ శాఖయు సహకారశాఖయు పరస్పరసహకారభావముతో పని చేసెనని, సూచింపబడినది పరిశోధనవిషయమున, అభివృద్ధి చాల నెమ్మదిగ జరుగుచున్నదని, రిపోర్టు అంగీకరించుచున్నది రయితులు పరిశోధనల విలువను గ్రహింపవలయు ననిన, వానివలన నిత్యజీవనమునందు ప్రయోజనము గలుగవలెను. అంతియగాని, సిద్ధాంతములతో, వారు తృప్తిజెందజాలరు. వ్యవసాయశాఖా పునర్నిర్మాణమువలన, వ్యవసాయదారుల కెంతలాభ ముండునో చూడవలయును.

బొంబాయి మద్యపాననిషేధము

దేశస్వాతంత్ర్యసిద్ధికి పూర్వము, మద్యపాననిషేధసంస్కరణము కొనసాగుటకు వీలు లేదని, సందర్భములు దెలుపుచునే యున్నవి. ప్రభుత్వమువారు మద్యపురాబడిని విడనాడుట కుద్యుక్తు లయినగాని, ఈ సంస్కరణము కొనసాగదు. శుష్కప్రచారమువలన లాభ ముండజాలదు. బొంబాయి గవర్నరుగారు అహమ్మదాబాదు జిల్లా యజమానుల సంఘమువారికి జవాబిచ్చుచు, ప్రభుత్వమువారు మద్యపు రాబడిని కోల్పోవజాలరని, స్పష్టపరచిరి మద్యపాననిషేధమును ఆదర్శముగ నంగీకరించినను, ఇతరవిధముల రివిన్యూ లోటును భర్తీచేయ వీలు గానిచో, మద్యపు రాబడిని విడనాడ వీలు లేదని, వీరు నుడివిరి. మద్యపాననిషేధము కొనసాగినపిమ్మట, రాబడిలో గలిగిన లోటు తప్పక భర్తీ యగును దేశసంపద యభివృద్ధి గాంచును అమెరికాలో నిటులనే జరిగెను. అంతియగాని, ముందుగనే మద్యపు రాబడిని భర్తీచేయవలయు ననిన, అది జరుగనివని. కొంతకాలము ప్రభుత్వవ్యయమును తగ్గించుకొనవచ్చును రాబడిసంగతి ఎటు లయినను, ప్రజలను దుర్నీతిపాల్జేసెడి దురాచారముద్వారా వచ్చెడి డబ్బును అన్యాలోచన లేక విడనాడుట ప్రభుత్వధర్మ మగుచున్నది ఎక్సైజు రాబడి తొలగుచో, ప్రభుత్వము దివాలాస్థితిలోకి వచ్చు నని, బొంబాయి గవర్నరుగారు భీతి జూపుచున్నారు. ఇట్టి భీతి దొలగి, రాబడిని కోల్పోవుటకు ప్రభుత్వమువారు సాహసము జూపనంతవరకు, మద్యపాననిషేధసంస్కరణము కొనసాగనేరదు ప్రజలలో విద్య వ్యాపించుచో, మద్యపానము తగ్గునని, గవర్నరుగారు చెప్పుట విచిత్రము మద్యపాననిషేధమువలనగాని యిట్టి దురాచారము తొలగదని, యనుభవశీలురు దెలుపుచున్నారు. అట్టిసంస్కరణము సిద్ధించుటకు, దేశము స్వేచ్ఛ బడయువరకు వేచియుండవలె నని, విదితమగుచున్నది.

సర్దారులాండు గ్రంథము హైకోర్టు

కలకత్తా హైకోర్టువారుగూడ సర్దారులాండుగారి గ్రంథము రాజద్రోహము క్రిందికి వచ్చు ననుటచే, రామానంద ఛటర్జీగారిపై, విధింపబడిన శిక్ష అటులనే నిలిచియుండును న్యాయాధిపతుల తీర్పు ప్రకారము, ఎట్టి విమర్శనము నయినను రాజద్రోహ నేరముక్రిందకు దీసికొని రావచ్చును. 124 (ఏ) శెక్షనులోని మినహాయింపులవలన ప్రయోజన ముండదు ఈకేసునుగూర్చి ఇండియా మంత్రిగారు పార్లమెంటు సభలో నిటీవల ముచ్చటించుచు, హైకోర్టు అప్పీలులో నుండుటచే, తా మేసంగతిని జెప్ప వీలు లేదని, పలికిరి. ఇపుడు కేసు పరిష్కార మగుటచే, వీ రేమయినచర్య దీసికొందురేమో చూడవలయును. శాంతిరక్షణ కిట్టినిర్బంధము లవసరము గావని చెప్పుటకు ఇండియా మంత్రిగారే ఈ క్రింది వాక్యములను పార్లమెంటు సభలో నిటీవల వాక్రుచ్చియుండిరి

“అర్డరను కాపాడుటకు నిజమగు ఆధారము పోలీసు దళము కాదని, నేనును నామిత్రుడును గూడ అంగీకరించుచునే యున్నాము. నిజమగు ఆధారము ప్రజల సద్భావమే యూనిఫారము ధరించిన కాన్‌స్టేబిలు ఆర్డరును కాపాడుటలేదు. ప్రజలకును ప్రభుత్వమునకును మధ్య చేకూరెడి సహకారముపైననే ప్రభుత్వ మాధారపడి యుండును. హిందూదేశమునందు గూడ ఇట్టి స్థితివంకకే బోవుచున్నామని నేను నమ్మెదను ”

అస్పృశ్యతానివారణసంఘము,

మాళవ్యాగారి అధ్యక్షత

కాంగ్రెసు శాఖ యగు అస్పృశ్యతానివారణసంఘము గత సంవత్సరము మిగుల శ్లాఘనీయముగ బనిచేసి, మధ్యరాష్ట్రములలోని కొన్ని దేవాలయములలోకి నిమ్నజాతులకు ప్రవేశ మిప్పించెను. గతసంవత్సరము గాంధి మహాత్ముడు అధ్యక్షులుగను, జమునులాల్ బజాజ్‌గారు ఉపాధ్యక్షులుగను బనిచేసిరి ఈ మారు, సనాతనధర్మవాదు లగు పండిత మదనమోహన మాలవ్యాగా రధ్యక్షులుగ బనిచేయ నంగీకరించిరని, వినుట కెంతయు సంతసించెదము. మాళవ్యాగారికి హిందువులలో గల పలుకుబడి నిరుపమానము. అస్పృశ్యతా నివారణము విషయమై, వీరు దేశమున ప్రబోధము గలిగింప బూనుకొనుచో, మహత్తరమయిన లాభము చేకూరకమానదు. ఈ మారును బజాజ్ గారే ఉపాధ్యక్షులుగ నుండి, పాటుబడెదరు ఇతర సభ్యులలో, సి రాజగోపాలాచార్యులు, కతేల్కరు, బి జి కేర్, గార్లు గలరు. స్వామి ఆనందుగారీసంఘమునకు కార్యదర్శిగ నుందురు అస్పృశ్యతానివారణకై, పైసంఘమువారు నూతనసంవత్సరమున ద్విగుణీకృతోత్సాహముతో పనిజేసెద రని తెలియుచున్నది వీరికృషి ఫలించు గాక యని కోరెదము.

లేబరుపక్షము కాంగ్రెసు

లేబరుపక్షమునందు కాంగ్రెసు నిర్ణయము కదలిక బుట్టించెను పక్షనాయకు లెట్టియభిప్రాయము నొసగకున్నను, తక్కుంగలవారు ఈ విషయమును గూర్చి చర్చించుచున్నారట. రౌండుటేబిలు సమావేశమును మరికొంత కాలమువరకు నిలుపుదల జేయవలయునని కోరుచున్నారట. వీల్మప్రభువుగారి పలుకుబడి హిందూదేశపాలకులలో వ్యాపించుచున్నదని శ్రీప్రెసు వార్తలు దెలుపుచున్నవి సైమను కమిషను రిపోర్టు మార్చినెలలో ప్రచురింపబడునని తెలియుచున్నది కేంద్రప్రభుత్వమును నిరంకుశముగనుంచవలయు ననియు, భారతశాసనసభకు పరోక్షపు ఎన్నికలను జరుపవలయు ననియు, వీరు గోరెదరట. ఇట్టి రిపోర్టుపై నాధారపడెడి సంస్కరణములు, మితవాదుల నయినను తృప్తిపరుపజాలవని చెప్పవచ్చును.

స్మట్సు సేనాని పొగడ్త

స్మట్సు సేనాని బ్రిటీషు సామ్రాజ్యమును పొగడుటతో కాలము గడుపుచున్నారు. అన్ని జాతులవారికిని, అన్నిసంఘములవారికిని సామ్రాజ్య మవకాశ మిచ్చుచున్నదని వీరు చాటిరి. కాని, దక్షిణాఫ్రికాలో రంగుజాతులపట్ల వీరు చూపుచున్న ప్రతికూల వైఖరి బట్టి, వీరి వాక్యము లెంతవరకు సత్యములో యూహింపవచ్చును సామ్రాజ్యమే నానారాష్ట్రసంఘ మని వీరు పోల్కిచూపిరి. కాని, సామ్రాజ్యమునందు పరాధీనత ననుభవించుచు అడుగున బడియున్న దేశముల సంగతిని వీరు పేర్కొన రయిరి తమ ఆర్భాటములను పాటించ దినములు గడచి, చాలకాలమయిన దని స్మట్సుగారింకను గ్రహింపకుండుట శోచనీయము

శ్రీ శ్రీ మౌలానా మహజురుల్ హక్కుగారు

మహజురుల్ హక్కుగారు పక్షవాతముతో బాధపడుచు, 1 వ తేదిని తమ అసువుల బా

రని వినుట కెంతయు చింతించెదము హక్ గారు మహమ్మదీయ ముఖ్యులు. వీరు హిందువులతో చిరకాలము నుండియు కలిసి మెలసి పాటుబడుచు, రాజకీయవిషయములలో జాతీయభావము జూపుచు అసహాయోద్యమము ఆరంభ మయిన దేశసేవ సలుపుచుండిరి పిమ్మట, వీరు న్యాయవాదవృత్తిని త్యజించుటయే గాక, ఆశ్రమమును నిర్మించి, విరాగి వలె జీవితమును గడుపుచుండిరి జాతీయోద్యమము నకు చేయూత నొసగి, దేశాభివృద్ధికై త్యాగమును సలిపిన నాయకశ్రేష్ఠులలో, మజహరుల్ హక్కు గారి నామము శాశ్వత స్థానము నాక్రమింప గలదు. వీరికి పరమేశ్వరుడు ఆత్మశాంతి నొసగుగాక!

7-వ ఆంధ్ర రాష్ట్రీయ కళావంతుల సంఘసంస్కరణ మహాసభ, విజయనగరం

ఈసభను శ్రీయుత సర్ రఘుపతి వెంకటరత్నం నాయుడుగారు 28-12-29 తేది శనివారము ఉదయం సుమారు 8 ఘంటలకు మ్యునిసిపల్ హైస్కూలుభవనమునందు ప్రారంభోపన్యాసముతో, తెరచిరి శ్రీ నాయుడుగారు తమ ఉపన్యాసమందు కళావంతులసంఘము యొక్క స్థితిగతులనెల్ల సవిస్తరముగా వెల్లడించుచు సంఘీయులెల్ల తమ సంఘనీచతను బాపుకో వలెననియు, కొన్ని సంస్కరణములను గావించుకొనవలయుననియు స్త్రీలపాతివ్రత్యమునందు పేరెన్నికగన్న దేశములలో అగ్రస్థానము నొందు హిందూదేశమునకు ఈసంఘ మొకకళంకముగా గానవచ్చుచున్నదనియు ఈవిషయమందు తమ సంఘీయులే గాక రాష్ట్రీయులెల్లరు తమ సహజభ్రాతృప్రేమ వహించి, ఈసంఘమును వృద్ధి పొందింప వీలుగలిగినంతవరకు ప్రచారము గావింపవలయుననియు, సంఘసోదరులెల్లరు తమ భేదభావము లను విడిచి ఐకమత్యము వహించి తమలో నున్న ఈ నీచపదువృత్తిని సాధ్యమయినంతవరకు మానుకొను ప్రయత్నములు గావించుటయేగాక మేళతాళములకు, కూడా వెళ్లకుండునట్లుగా తమ స్త్రీలను ప్రోత్సహించవలయుననియు వ్యభిచారముపైనే జీవనోపాధి గావించుకొనుచుండు యిట్టికులములవల్ల ప్రజాక్షేమంబుల కనేకవిధముల భంగములు కలుగుచుండుట మనము కన్నులారచూచుచునేయున్నారమనియు ముఖ్యముగా ఆంధ్రులు ఆర్థికముగానైనను నైతికముగానైనను జీవింపవలెనన్న దేవస్థానములలోను పెండ్లి మొదలగు కొన్ని ఉత్సవములలోను భోగమేళములు సాగించవలదాటను సందర్భములపై కూడా కోరవలయుననియు ఈసంఘమునందు విద్య చాలా తక్కువగా వున్నందున సాధ్యమయినంతవరకు సంఘీయులు తమ పిల్లలకు విద్యాబుద్ధులు గరపి సంఘమునకు నూతనయశము గావించుకొనుటే గాక తమ బాలికలను యిటుపైని వివాహములు గావించుకొన ఈసభవారికి గాక తత్సంఘీయులెల్లరు సర్వదలతో ముందంజవేసి కార్యసాఫల్యము గావించుకొనవలయు ననియు, యిదివరకు జరిగిపోయిన ఆరుమహాసభలతో పాటు ఈసభకూడా దాటించక యిందు కొంత ప్రాముఖ్యము జూపవలసి నటులు కొంతవరకు మార్చుకొనవలయుననియు మొదలగు అనేకాంశములు విపులముగా ముచ్చటించిరి

తదుపరి ఆహ్వానసంఘాధ్యక్షులైన పుల్గొండ రంగారావు (విశాఖపట్నం) గారు స్వాగతపత్రమును చదివి శ్రీయుత సర్ వెంకటరత్నం నాయుడుగారు శ్రమకోర్చి దూరదేశము నుండి వచ్చి తమ సభను ప్రారంభించుటవలన తమ ఉదారభావము నకు కొంతవరకు తెల్లరు లెమిడిన్న సంస్కరణాభిమాన మును త్యాగశీలతయు సభాముఖమున వెల్లడించుచూ యిటుపైని యీ కళావంతుల సంఘమందు నూర్చి ఆశిస్సు వృద్ధికించి కొన్ని సంస్కరణముల గావించుకొని పింగళిపు [illegible] కాపాడకొందు రనియు మొదలగు విషయములను తెల్పుచూ భాగ్య మొకటిపుడు యీసంఘము దేవతాగ్నిరుచిగాను రాను యింతనీచతకు పాల్పడిపోయినదనియు ఇప్పటికి శ్రీ నాయుడుగారి మూలముగా యీసప్తమ ఆంధ్రరాష్ట్రీయ కళావంతుల సంఘసంస్కరణసభ ప్రారంభించుటవలన కొన్ని మార్పులు కలుగవచ్చుననియు గల్పించినమాట మరికొన్ని విషయములు ఉద్రేకపూర్వకముగా ముచ్చటించి వీలారనివారలు శ్రీయుత గుంటూరు వీరరాఘవయ్య బి. ఎ., బి. యల్ గారు యీసభకు అధ్యక్షులుగా ఎన్నుకొనబడినందులకు తమ సానుభూతిని చూపుచు విరమించిరి.

శ్రీయుత గుంటూరు వీరరాఘవయ్య బి ఎ, బి యల్ గారు పుష్పమాలాలంకృతులై తమసంఘము పూర్వము దేవతాంశములదియు గాంధర్వాంశమనియు అతి ఔన్నత్య మొందెననియు నేటికి హిందూమతమంతు అగ్రహైన్యదశకువచ్చి కులటులు, అంజలు, అని పిలువబడుచున్నారనియు అట్లుగా పిలువబడుటకు పరస్పరంలో నవసర శాకు లేదనియు నింకనూ ఈ వృత్తినే అవలంబించుచున్న ఈ సంఘమునకు గౌరవముగాని, అభివృద్ధిగాని యిక కలుగదనియు యిట్టి క్లిష్టపరిస్థితులలో అనేకసంఘములు మేలుగాంచి తమసంఘమునందు అవసరమైన సంస్కరణలు గావించుకొనుచుండగా మనమేల సంఘమును వృద్ధిపొందింప ఏర్పాటు గావింపకుండుట అనియు మొదలగు సంశయములు చాలావరకు తెల్పుచూ యీసంఘము నకు ముఖ్యముగా విద్య ఆవశ్యకమని తెల్పి తమ ఉపన్యాసము విస్తరించి మధ్యాహ్నము మూడు ఘంటలకు యీసభ ప్రారంభించగలదని యింతలో సుమారు 10 ఘంటలకు ఆపుడువచ్చిన సర్ వెంకటరత్నం నాయుడుగారు కలకత్తా మెయిలు బండిలో తమ ప్రయాణము సాగించిరి

మధ్యాహ్నము మూడుఘంటలకు గుంటూరు వీరరాఘవయ్యగారి అగ్రాసనాధిపత్యము క్రింద ఈ సభ ప్రారంభింపబడెను సుమారు 5, 6 వందల స్త్రీపురుషులు వచ్చిరి యీ సభయందు చాలామంది ప్రతినిధులచే తీవ్రోపన్యాసములు గావింపబడెను అన్ని జిల్లాలనుండియు పట్టణములనుండియు పల్లెలనుండియు ప్రతినిధులు వచ్చిరి సుమారు 8 ఘంటల రాత్రి వరకు సభ గావింపబడెను తిరుగా 29-12-29 తేదిని రాఘవయ్యగారి అధ్యక్షత క్రిందనే సభ సమావేశమాయెను ఇందు కొందరు యువతీ మణులుకూడా సంఘమునందలి లోటుపాటులను తెలుపుచూ లోద్దిగా ముచ్చటించిరి యుత్తరజిల్లాలనుండి వచ్చిన ప్రతినిధులు గతసభల పర్యవసానము తెల్పుచు కొన్ని తీర్మానములు వ్రాసి అధ్యక్షులకు పంపిరి 11 ఘంటలకు సభ ముగింపబడి 3 ఘంటలకు తిరుగా తెరువబడి అధ్యక్షులుగారిచే తీర్మానములు చదువబడెను

తీర్మానములు

1. ఈ సంఘీయులకు నాడకగా వచ్చుచున్న బాలికలు పెంచుకొనుట, కొనుకొనుట మాని యిటుపైని తమ బాలికలకు వివాహము గావించుకొనుట మేళములకు వెళ్లకుండుట అను తీర్మానము వుపపాదింపగా దానిపై కొంతవరకు చర్చజరిగి లదు నాతను అధ్యక్షులు ఓటుకు పెట్టగా 47 అనుకూలురుగాను 22 ప్రతికూలురుగాను వచ్చుటచే ఆమోదింపబడెను

2. మొదటి తీర్మానము ననుసరించినవారు అనుసరించనివారిని ప్రత్యేకించవలయుననియు ఒకప్పుడు యీ అనుసరించని వారు తమలోపమును సవరించుకొని మొదటితీర్మానము అనుసరించువారిని ఆదరించవలెను అను తీర్మానమును ఈశ్వరమ్మగారు పెట్టిరి అందరిచే ఆమోదింపబడెను.

3 మొదటి తీర్మానము నడుపరించువారు కళాపంతుల మొదలుగాగల వారు అందరు వెల్లడిచిరి తెలగాలు, బలిజలు, సంస్కారము, వంసారులు అని మార్చుకొనవలెనని ఈశ్వరుడుగారే యారీతిగా వుపపాదించెను అంతటపై రాజగోపాలంగారు తిరస్కారించిరిగాని నాగభూషణముగారు పోస్ట్వరవభావముల గలిగ్గిరి ఓటుకురాగా అనుకూలము హెచ్చుగావచ్చుటచే పంసారులుగా మార్చుకొనవచ్చునని పభవారు ఆమోదించిరి

4 దేవదాసీకట్టుగుడు బ్రాహల్ప్వబిల్లునుత్వరలో అమలులోనికి తీసికొనిరావలయు ననియు, యీ సంఘమువిషయమై కొన్ని శరణాలయముల నేర్పాటు గావించవలెననియు యీ సభ గవర్నమెంటువారిని కోరుచున్నారు ఈ తీర్మానమును నాగభూషణముగారు ప్రతిపాదించిరి సభాముఖమున యేకగ్రీవముగా అమోదింపబడెను

5 పినంకశరణాలయము (మద్రాసు) యొక్క సూళ్ళశీలకమ్మగారిచే తరురీతుల పోషింపబడుచున్నందులకు యిటుపై సహాయమును వినాళముగా వాచివేయవలెయును అని కృష్ణమూర్తిగారు ఒకతీర్మానమును పెట్టిరి అందరూ ప్రతికూలురగుటచే యీతీర్మానమును ఉపసంహరించుకొనిరి విశాఖపట్నం జిల్లా గొల్లపల్లిగ్రామం కాపురస్తులు అకుల నరసమూర్తిగారు యీ సేవాసంఘమునకు యిరువది రూపాయలును, విరాళమును ఇచ్చియుం దొసంగిరి తరువాత యితరత్రిప్ని తీర్మానములను గావించుటతో సభ ముగింపబడుపనయముమున ఆహ్వానములు తమకుమా యితరప్రతినిధులకును ఆహ్వానసంఘమువారు గావించిన అపారసేవకును సగౌరవముగను మెచ్చుకొని ప్రశంసించుచు రాజకీయసభకు సంఘీయులు తమ ప్రవర్తన మార్చుట్లుగా తెలుపవలెనని పదేపదే ప్రార్థిస్తున్నామనియు తప్పక తమ పట్టుదలను చూపవలయుననియు సర్వేశ్వరుడు తమ ప్రయత్నము కొనసాగించుననియు నుడువుచూ విరమించెను

ఆహ్వానసంఘాధ్యక్షుడు లేచి పంమాభిమానులు పలుతావులనుండివచ్చి యీ సభను జయప్రదముగా సాగించినందులకు, అనేక నమస్కారములు సభవారికి తెలుపుచేను చేయుచున్నాను అంతటసభ జయ జయధ్వానములతో ముగింపబడెను

పట్నాల వెంకటరెడ్డిగారి శివయ్యశెట్టి

విజయనగరం

గాంధి దైవజ్ఞుడు 102-2

సర్వవ్యాయమైన 5 ప్రశ్నలకు జవాబులు వ్రాయుటకు రు 1-0-0 వైద్యప్రశ్నకు రు 0 4-0 1 సంవత్సరం సెలా ఫలము వ్రాయుటకు రు 5-0-0 జననకాల వివరము లేక ప్రశ్నవ్రాయుకాలము తెలుపవలెను వి. పి 0-4-0 అవును

గాంధి జ్యోతిష్య యం, తిరుత్తణి

నక్కపల్లి

ఈ గ్రామస్థలములో కొద్దికాలముక్రిందట మ-రా-రా-శ్రీ రాజా సాగి పద్మనారాయణరాజాగారి అధిపత్యమున ఒక క్లబ్బు స్థాపింపబడినది ఇప్పుడు నక్కపల్లి కాపురస్థులు విశాఖపట్నం జిల్లాబోర్డు మెంబరు నరిశపట్నం తాలూకాబోర్డు మెంబరునగు మ-రా-రా-శ్రీ కొత్త సత్యనరయ్య శ్రేష్ఠిగారు తమ కుమార్తె చి॥ సౌ॥ వెంకటరమణమ్మ వివాహసందర్భమున క్లబ్బునకు నూరు రూపాయిల ధారివిరాళమును దయచేసిరి

(ఒకవిలేఖరి)

పోయినవస్తువు దొరకుట

బ్రిస్లీపేట హిందీ విద్యాలయపు విద్యార్థియగు బావాజీ గారికి బ్రిస్లీపేట బీచి యిసుకలో గతమాసము 30 తారీఖున బంగారపువస్తువు ఆడవారు తలలోధరించునది దొరకినది. కనుక స్వంతదారులువచ్చి తగిన ఆనవాళ్లు చూపి వస్తువు తీసుకొనిపోవచ్చును ఆ వస్తువు హిందీ విద్యాలయ ప్రధానాధ్యాపకులవద్ద యున్నది

వ్యాసి. కేశశర్మ,
ప్రధానాధ్యాపకుడు.

కదిరి

(స్వకీయ విలేఖరి)

ఉపన్యాసము

డిసెంబరు 30 — 29 వ తేది సాయంత్రము 6 గంటలకు పురగ్రంథాలయ కార్యదర్శిగారి మందిరమున సభ జరుపబడెను. అనంతపురమునుండి, "విజ్ఞాన వల్లికా గ్రంథమాల" ప్రచార కార్యార్థము మా గ్రామమునకు వచ్చియుండిన బహు ఆంధ్రభాషా గ్రంథకర్తలును, సాహిత్య సరస్వతీ బిరుదాంకితులునగు శ్రీ సీరిపి ఆంజనేయులుగారు "గ్రంథాలయోద్యమము-దేశోద్ధరణ" మను విషయమును గురించి చక్కని గంభీరోపన్యాస మొసంగి సభికుల నానందింపజేసిరి.

ప్రథమమున కార్యదర్శి, వేదాంతాచార్యులుగారు, బి ఏ బి ఎల్ ఉపన్యాసకులను గురించి సభికుల కెరుకపరచి పుష్పమాలాలంకృతుల గావించిరి. పిదప శ్రీ ఆంజనేయులుగారు, గ్రంథాలయోద్యమము కొంద రూహించునట్లుగ భారతదేశమున కొత్తది కాదనియు, అది ప్రథమమున ఎట్లు ప్రారంభింపబడి క్రమక్రమముగ అభివృద్ధి నొందినదియు, వివిధ యుగములందు, భాషా సాహిత్య సమభివృద్ధి నొందుచూ వచ్చినదియు గ్రంథరచనా ప్రారంభమునుండియు, బహుకాలముగను వివిధగను ప్రాంతములకు రాయబడినవియు పూర్వులు గ్రంథ సముదాయమును, ఎట్లు సేకరించుచు వచ్చినదియు, కొన్ని వేల ఏండ్ల క్రితము, అత్యున్నతమైయున్న నాగరికత స్థితియందున్న మనము పాశ్చాత్యులు నేన స్థితిగతులును, రాజరాజ ముద్రణాది సౌకర్యములు లభించుటకు జరిగిన మార్పులను విశదీకరించుచు నుపన్యసించిరి. బరోడాలోని గ్రంథాలయోద్యమ ప్రచార ప్రాశస్త్యమును మార్గదర్శకత్వమును గురించియు, ఆంధ్రదేశ గ్రంథాలయోద్యమచరిత్ర యెట్లు, యెప్పటినుండి ప్రారంభమైనదియు, నేటివరకును జరిగిన యభివృద్ధిని గురించియు మాట్లాడి మండలమునకు సంబంధించిన గ్రంథాలయముల చరిత్రను చెప్పి పత్రికా ప్రచారావశ్యకతను గురించి చెప్పిరి. అభివృద్ధి మార్గములను గురించి గమనింపదగిన కొన్ని సూచనలను గావించి, తమ్ము ఉపన్యసింప నవకాశము కలిగించినందులకు కార్యనిర్వాహకవర్గమువారికిని, సభికులకును వందనము సమర్పించి యుపన్యాసము ముగించిరి.

జాబులు

భూరివిరాళము

చల్లపల్లి జమీందారులును దాతయు నిగర్వియు, నిరాడంబరులు నగు శ్రీమంతు యార్లగడ్డ శివరామప్రసాద బహద్దరు జమీందారుగారు అంగలూరు పశువైద్యశాలయము కు రు 500 లును, కొండిపర్రు వారును యిచ్చినందులకు శ్రీవారికి మామన పూర్వకవందనము లర్పించుచున్నారము

యే శ్రీ చౌదరి

శ్రీ రామతీర్థాల చరిత్ర

ప్రాచీనకాలములో జైనమండలముగా నుండిన విశాఖపట్టణమండలము (కళింగదేశగర్భము) నందు రామతీర్థాలను క్షేత్రరాజము జైనమతానుయాయుల ప్రధానస్థానము ఈయుగములలో రామానుజమతస్వాముల ప్రధానస్థానమై నేను శ్రీవైష్ణవుల నిలయమై యొప్పుచున్నది దీనిచరిత్రము చెప్పగో జైనస్థానములు — చోళరాజుల పరిపాలనకాలములో క్రైస్తవగా వైష్ణవక్షేత్రము జైనదేవాలయములలో చెప్పుటకు హెచ్చుగా నవకాశము లు కూపట్టుచున్నవి జైనమతస్థుల ప్రాబల్యదౌర్బల్యములు చెప్పుటచేత ప్రాసంగికముగా నన్నిమతప్రశంసలు రాకతప్పదు భారతదేశము మతప్రాధాన్యత గలదిగనుక సాంఘికమయిన మత చరిత్రమును దృష్టిలోగల్గినవాడు నిజకథాంశముల బైటికి దేగలడు వాస్తవముగా నిప్పట్టున నట్టిచరిత్రములే ప్రజలకావశ్యకము పూర్వనాగరకతకు సాక్ష్యము

నేను రామతీర్థాల చరిత్రమును ఫిబ్రవరి నెలలో ప్రకటింతును సహృదయులు విమర్శితుల దోడ్పడ ప్రార్థితులు.

జగన్నాథశర్మ,
సింహాచలం, వాల్తేరుపోస్టు

నాయుడుపేట

యువజన సమాజ వార్షికోత్సవము

ఈ గ్రామమున పైపేరుతో 1916 సం॥ రమున స్థాపింపబడిన గ్రంథాలయ పఠనమందిర ద్వాదశ వార్షికోత్సవము 30-12-29 సోమవారము సాయంత్రము 4-30 గంటలకు శ్రీయుత అల్లాడి కృష్ణస్వామయ్యర్ (బి ఏ బి యల్) మద్రాసు హైకోర్టు అడ్వొకేట్ జనరల్ గారి యగ్రాసనాధిపత్యము క్రింద అత్యంతవైభవముగ జరుపబడెను. పురమందలి రాజాగారి దివాన్ పేష్కారు, తహసీల్దారు ఇండస్ట్రియల్ సూపరువైజరు, వేలు రామచంద్రరావుగార్లు మున్నగు పెక్కురు సభ నలంకరించిరి ప్రథమమున ఛాయాపటోద్ఘాటనమయిన పదంపడి, దైవప్రార్థనముతో సభ ప్రారంభమాయెను అభివృద్ధి సూచక విషయములు గల గత సంవత్సర కార్యనివేదికమును కార్యదర్శిగారు సభాంగీకారమున కర్పించుచు, పఠనమందిరమునకు పంపబడు పత్రికలవిషయమున నుదారస్వభావము నుజూపిన శ్రీయుత దేశోద్ధారక నాగేశ్వరరావుగారు మున్నగు వారికిని, పఠనమందిరనిర్మాణమునకు వలయు స్థలము ననుగ్రహించిన శ్రీ శ్రీ శ్రీ వెంకటగిరి మహారాజా సాహెబ్ గారికిని కృతజ్ఞతాభివందనములు నివేదించిరి అనంతరము శ్రీయుతులు ఉప్పల కృష్ణమూర్తి కవిగారు "ఆంధ్ర వాఙ్మయము"ను గూర్చియు శ్రీయుతులు వేదము వేంకటకృష్ణశర్మగారు "పుస్తక భాండాగారోద్యమము" గూర్చియు నాంధ్రమునందును, శ్రీయుతులు వి వి శేషగిరిరావుగారు "పఠనమందిరావశ్యకతను" గూర్చి యాంగ్లమున నుపన్యసించిరి పిమ్మట గ్రంథకర్తలును, విద్వత్కవిశేఖరులు నగు బ్ర ఉప్పల నరసింహశర్మగారిచే రచియింపబడిన "పద్యరత్నపంచకము" అధ్యక్షుని పై చదువబడెను అగ్రాసనాధిపతిగారు "విద్య, పుస్తకభాండాగారపఠనాలయములు, వినుపయోగములు, విను కీవిషయము నగల యభిమానము, సమాజాభివృద్ధికి గావలసిన మార్గములు" వీనిని స్పృశించుచు దగ యుపన్యాసమును గొంతము కాంధ్రమునను మతికొంతము కాంగ్లమునను నుపన్యసించిన తరువాత చందన తాంబూలాదులతోడను, వందనములతోడను సభ ముగింపబడెను

(ఒకవిలేఖరి)

ఆంధ్ర జమీందారీ రైతుల సంఘము

ప్రశ్నావళి

తొలిసూచనము

1 జమీందారీ రైతుల అభివృద్ధిని గూర్చియు ప్రస్తుత యెస్టేటులాండు చట్టము యెట్లు అమలు జరుగుచున్నదియు సవరణలు కావలసిన వాని స్వరూపమును గూర్చియు సంబాయిషీ తెలిసికొనుటకు గాను ఈ ప్రశ్నావళి ప్రచురింపబడినది

2 ఈ ప్రశ్నావళిని పూర్తిచేయువారు తాము తెలుపు విషయములను సత్యమును అనుభవముపైన సాధారపడి యుండవలెనని తెలుసుకొనవలెను అందుచేత ఒకజమీందారీలోని అనుభవజ్ఞులైన రయితులు లాండు చట్టములోని అంశముల తెలిసిన వారున్ను ముందుగా సంప్రతించి పిమ్మట దానిని పూర్తిచేయుట యుక్తము

3 ఇందులో తెలుపబడిన ప్రతి అంశమునకున్ను సంబాయిషీ దొరకనప్పుడు దొరికినంత వరకే పూర్తిచేయవచ్చును జమీందారీ అంతకు సంబాయిషీ దొరకనప్పుడు కొన్ని గ్రామములకుగాని, లేక దీనిని పూర్తిచేయువారు నివసించెడు గ్రామమునకు గాని సంబంధించినంతవరకైన తెలుపవచ్చును

4 న్యాయవాదుల అనుభవము మా కమూల్యము మా సంఘోద్దేశముతో యేకీభవించు న్యాయవాద మహాశయులు తమ అనుభవమును బట్టి వారు సంబాయిషీని సూచనలను తెలుప సవినయముగా కోరుచున్నాము

5 ఈ ప్రశ్నావళిలోని అంశములకంటె అధికవిషయములనుగాని తమ ప్రాంతములో గల ప్రత్యేకాంశముల గాని చివరను తెలుపవచ్చును

6 ప్రస్తుత యెస్టేటులాండు చట్టము రయితుల హక్కులకున్ను క్షేమమునకున్ను ప్రతికూలముగా నున్నదనియు అది సవరణ కావలసియున్నదనియు అంగీకరింపబడిన విషయమే కాని ఇదివరకు సవరణబిల్లును ప్రవేశపెట్టెదమని చెప్పుచు ప్రభుత్వమువారు కాలయాపనము చేయుచున్నారు అందువలన ది. 30 11 29 తేదీని విశాఖపట్టణంలో సమావేశమైన మాసంఘ సభలో (1) శ్రీమాన్ విశ్వనాథదాసు (2) బి. వెంకటపతిరాజు (అధ్యక్షులు) (3) బి మునిస్వామినాయుడు M L C (4) వే రామదాసుపంతులు (5) ఆ కామేశ్వరరావు M L C (6) కె. మండేశ్వరశర్మ (7) వి పిచ్చిరెడ్డి M A. B L గార్లు యెస్టేటులాండు చట్టపు సవరణబిల్లును తయారుచేయుటకై ఉపసంఘముగా నియమింపబడిరి వీరు జనవరి కలకత్తలో గాంగ్రె తమపనిని పూర్తిచేయ సంకల్పించినారు ప్రభుత్వమువారు ఇకను ఆలస్యముచేసిన యెడల నీబిల్లు శాసనసభలో ప్రవేశమును పొంది చట్టరూపమును పొందునట్లు కృషిసలుపవలసియున్నది కావున జమీందారీ రయితులున్ను దేశాభిమానులున్ను యెంతమాత్రము సుస్తీ చేయక నీపత్రములను వెంటనే పూర్తిచేసి డిసెంబరు నెలాఖరులోగా ఈక్రింది చిరునామాకు పంపి తమకర్తవ్యమును నిర్వహించెదరుగాక

ఇట్లు —శ్రీ భూపతిరాజు వెంకటపతిరాజు,
అధ్యక్షులు
కె మండేశ్వరశర్మ,
మా. నరసన్న
కార్యదర్శులు

ఈ పత్రములు పూర్తిచేసి —కె మండేశ్వరశర్మగారు కార్యదర్శి కొవ్వూరు (పశ్చిమగోదావరి) గాని
శ్రీమాన్ విశ్వనాథదాసు మహాశయ M L C
బరంపురం గాంజాం గాని పంపవలెను

ప్రశ్నావళి

1 జమీందారీయొక్క చరిత్ర

అ జమీందారీయొక్క పేరు, సదరు జమీందారీ ఏ విధముగా ప్రస్తుత జమీందారునకు వచ్చినదో క్లుప్తముగా చరిత్ర

ఆ గ్రామములు, మెట్ట, పల్లము, పోరంబోకు, అడవులు—వీని పరిమితము ఎకరములలోగాని, పుట్లలోగాని తెలుపవలెను? ఇందులో రైతీ భూమియొక్కయు, పాతబంజరుయొక్కయు స్వంతశేరీలయొక్కయు పరిమితములు ప్రత్యేకముగా మీకు తెలిసినంతవరకు తెలుపవలయును

ఇ జమీందారీయొక్క పేష్కషు మొత్తము

ఈ మొత్తము జమీందారీమీదను, చెల్లుచున్న, రైతీ భూమిశిస్తున్ను దామాషాయినిమెట్టకున్ను, పల్లమునకు ఎకరమునకుగాని పుట్టికిగాని రేటును, తెలుపవలయును?

ఉ జమీందారునకు వచ్చే యితర ఆదాయములు అనగా, అడవులు, స్వంతశేరీలు మొదలైనవి యున్నయెడల వాటిపైన ఆదాయములు?

ఊ సదరు జమీందారీగాని, అందులోని గ్రామములు గాని సర్వే కాబడినవా? ఎప్పుడు సర్వేకాబడినవి? అలాగు సర్వే చేయబడుటవల్ల పూర్వపుభూమికంటె పుట్టి 1 కి గాని ఎకరము 1కి గాని ఎంత భూమి హెచ్చు తేలినది?

ఋ. శిస్తు పూర్వపు మానము ప్రకారము వేయబడినదా? లేక సర్వే ఎకరముల ప్రకారము హెచ్చించుట, తగ్గించుట జరుగుచున్నదా?

2 శిస్తు

అ గింజల శిస్తుచెల్లుబడి అగుచున్నదా? నగదురూపముగా శిస్తు చెల్లుబడి అగుచున్నదా? గింజలరూపముగా నుండిన శిస్తు యిదివరలో నగదురూపముగా మార్చబడియుండిన ఎప్పుడు, ఏపద్ధతిని మార్చబడియున్నది?

ఆ. కాలముల మీ జమీందారీలోగాని, మీ గ్రామములోగాని రయితులవల్ల శిస్తు ఏపద్ధతిని వసూలుచేయబడినది? అప్పుడు రేటు ఎంతయుండెడిది? సదరురేటు యిప్పటికి [1928] ఎన్ని పర్యాయములు ఎంత మొత్తమునకు హెచ్చింపబడినది? సదరు హెచ్చింపు ఏయే కారణములపై చేయబడినది? సదరు హెచ్చుచేయుటకు రయితులు యిష్టపూర్వకముగా అంగీకరించిరా? వివరములతో తెల్పుడు?

1 జమీందారీలో లోకల్ ఫండున్ను సెస్సున్ను, జమీందారులు భరించుచున్నారు? రయితులు భరించుచున్నారా? యిందునుగూర్చి ఆధారముకూడ తెల్పుడు?

ఇ శిస్తు దావాలుగాని, శిస్తు తగ్గింపులకుగాని యింతవరకు జమీందార్లకు రయితులకు దావాలు జరిగినవా? సదరు దావాలు ఏ కారణములపైన దాఖలుచేయబడినవి? వాని ఫలితమేమయినది?

ఈ సమానకమైన భూమిగల్గి, సమానపరిస్థితులుగల మీ సరిహద్దులలోనున్న గవర్నమెంటు గ్రామములలో ఉన్న రేట్లకున్ను, మీ గ్రామములలో ఉన్న రేట్లకును తారతమ్యము తెల్పుడు? గ్రామములోని భూమికంతటికిని ఒకేరేటు అమలు జరుగుచున్నదా? కీడుమేళ్లనుబట్టి రేట్లు భేదాలు ఉన్నవా?

3 నీటివసతులు

అ. జమీందారీలలో ఉన్న పంటచెరువులు, కాల్వలు, వాగులు, నదులు నీర్లు, వాటియొక్క ప్రస్తుత స్థితిగతులు, సదరు జమీందారీలోని భూములు సాగుచేయ్య గవర్నమెంటు స్వాధీనములోవున్న నీటివసతులు వాటియొక్క స్థితిగతులు

ఆ జమీందారీ నీటివసతుల క్రింద నీటి తీరువాయి రేటు ఎంత? గవర్నమెంటు నీటివసతి క్రింద తీరువాయి ఎంత?

ఇ మీ జమీందారీలో దంపభూమియొక్క పరిమితి దర్మిలాను ఎంత హెచ్చినది? సదరు నీటివసతుల యొక్క వసతులు సదరు హెచ్చిన భూపరిమితికి అనుకూలముగా వృద్ధిచేయబడినదా?

ఈ జమీందారీలలోని నీటివనరులు అనగా చెర్వులు, కాల్వలు, నదులు, వాగులు వగైరా ఎన్ని సరియైనస్థితియందున్నవి? ఎన్ని మరమ్మతులు కావలసియున్నవి? ఎన్ని అభివృద్ధిచేయుటకు అవకాశము కల్గియున్నవి? మరుగుపారుదల భాగ ర్యమెట్లున్నది? ఈ నీటివనరుల మరమ్మతులు గురించి రయితులకును జమీందారులకు తగాదాలు జరిగి, కలెక్టరువారి యెదుట పిటీషనులు పెట్టపడినవా? వాటి ఫలితమేమయినది? సదరు నీటివనరులు మరమ్మతులో నుంచబడకపోవుటవల్ల నష్టపడుచున్న భూమిపరిమితము సాలీనా యెంత?

సిస్తురాబట్టుటకు జమీందారుల చర్యలు

ఆప్తు సెక్షనులు (సె 76/184) వీటియొక్క అవసరం మీ జమీందారీలో యెన్ని దైవగలుగుచున్నదా? సాధ్యముగా జమీందార్లకివ్వవలసిన శిస్తులు రయితు లివ్వకపోవుటవల్ల ఈ సెక్షనులు అమలులో పెట్టవలసిన అవసరము కల్గినదా? సదరు సెక్షనుల పేరతో అక్రమజప్తులు జరిగినవా? ఏయే సంధర్భములలో వివరము తెలుపుడు సదరు సెక్షనులవల్ల రయితులకు కల్గు యిబ్బందులేమి?

5 పట్టాలు

ఒకరిపేరనుండి, ఒకరి పేరకు క్రియములు, వారసత్వపు వగైరాలవల్ల, మార్పుచేయించవలసినని రయితులు కోరినప్పుడు వన్నులుగా జరుగుచున్నదా?

6 అప్పుకు వ్యతిరేకముగా ఇతరబాపతు వసూళ్ళ సేమైనా రయితులవల్ల జమీందారీలలో రాబట్టబడుచున్నదా?

7 జమీందారీ గ్రామములలోని సమిష్టిభూములు

మీ జమీందారీలోని పుంతలు, గోభూములు, ధర్మచెరువులు, శ్మశానములు, మందబయళ్లు, మున్నగువాని స్థితి యేలాగుయున్నది? ఇవి లోకల్‌బోర్డువారి స్వాధీనములో నున్నవా? దీనిలో జమీందారులు అక్రమముగాగాని హక్కుల చెలాయించుటగాని జరిగింపబడుచున్నదా? వివరములు తెలుపుడు

8 నౌకరీమాన్యములు

కరణం, చాకలి మంగలి, పురోహితుడు, వడ్రంగి కమ్మరము మున్నగు మాన్యములు, ఆయావృత్తుల వారు వృత్తులచేయుచు అనుభవించుచున్నారా? వీరిలో జమీందారు తోక్కించుకొన్న సందర్భము లున్నయెడల వివరముతో తెల్పుడు?

9 అడవులు

జమీందారీ అడవులలో రయితులకు ఉచితముగా పశువుల మేపుకొనుట, కట్టెలు, వ్యవసాయపు పనిముట్లకు తెచ్చుకొనుటకు అచారమున్నదా? అట్టి మామూళ్లు జరుగుచున్నవా? అనుమతులు యివ్వవలసిన యెడల వివరము తెల్పుడు? ఇందును గూర్చి మీ యిబ్బందులను తెలుపుడు?

10 జమీందారులకున్ను, రయితులకున్ను, పంతకేరి, పోతబంజరు రయితీభూమిని గూర్చి తగాయిదాలు యుంటే వానినిగూర్చి వివరములు తెలుపుడు?

11 జమీందార్లు మీ యస్టేటు గ్రామములలో చేయించిన ప్రయోజనకరమైన పనులేమైన యున్నవా? వాని వివరములు సంవత్సరముతో తెలుపుడు జమీందారులు ఎస్టేటులోని గ్రామ ప్రజల ఆర్థిక సాంఘిక జీవనములకుగాని నూతన శాస్త్రపద్ధతుల వ్యవసాయము వరుపుటకు వ్యవసాయాభివృద్ధికిన్నిగాని చేయుచున్న తోడ్పాటు లేక ప్రోత్సాహము యేమైన కలదా

12 యూనియను మొదలు కాంగ్రెస్సు వరకును యెన్నికలలోను గ్రామరాజకీయ జీవనములోను జమీందారి ప్రజల వర్తమానస్థితి యేవిధముగా నున్నది.

13 ఆ (పట్టాలను కుదవబెట్టి) రయితులు భూములను క్రయవిక్రయములు చేసికొనుట ఈ అంశములను గూర్చి, నమోదులు వగైరా సందర్భములలో మీకుగల ఇబ్బందులు ఇతర యంశములను తెలుపుడు

సర్వే, సెటిల్‌మెంటునుగూర్చి ప్రస్తుత ఆక్టులో సవరణలు అవసరమా? ఆ సవరణలు యేవిధముగా నుండవలెను?

కోర్టు వ్యయ ప్రయాసలనుండి

14 వ్యవసాయము వృత్తిగల నిరయితాంగమును కాపాడవలెనన్న ప్రస్తుత యెస్టేటు చట్టముయొక్క అమలువిధానములో గలుగవలసిన మార్పుల సూచింపుడు


వైశ్యులు-గుప్తవంశోద్భవులా?

1929-వ సంవత్సరము డిశంబరు నెల వాసవిలో శ్రీయుత జమిలి నమ్మాళ్వారుగారు వైశ్యయువజనగోష్ఠి అను శీర్షిక క్రింద వైశ్యులు గుప్తవంశోద్భవులు అని వ్రాసియున్నారు. గుప్తవంశమునకు చేరినటులైన అట్లు వ్రాయుటకు చారిత్రాత్మక ఆధారము లేమైన యున్నవా? లేక వైశ్యులు తమ పేరుల చివర గుప్త శబ్దము తరచు వాడుచుండుటవలన అట్లు వ్రాసియున్నారా?

మాకు తెలిసినంతవరకు చారిత్రాత్మక ఆధారము లభ్యపడలేదు. సుప్రసిద్ధ చరిత్రకారయుతులును చారిత్రపరిశోధకులును అగు కీర్తిశేషులైన కె. వి. లక్ష్మణరావుపంతులుగారు వ్రాసిన హిందూమహాయుగము అను గ్రంథమున గుప్తవంశమును గురించి వ్రాయుచు, గుప్తులు శూద్రులని స్పష్టముగా వ్రాసియున్నారు.

ఈ సందేహము పెక్కురు వైశ్యులకును తదితరులకును మిక్కిల సందేహపూరితులుగా చేయుచున్నది గాన, దయచేసి వైశ్యయువజన గోష్ఠి అను శీర్షిక వ్రాసిన శ్రీయుత జమిలి నమ్మాళ్వారుగారుగాని తెలిసిన తదితరులుగాని, ఈ సంశయమును ఆ గ్రపత్రిక, వాసవి, మూలకముగా తెలుపుదురని ప్రార్థించు

కదిరి. యం ఆర్ చన్నరాయశ్రేష్ఠి



పశువ్యాధి-గాళ్లు

ఈ వ్యాధి మన దేశమునందంతట నిప్పుడిప్పుడే వ్యాపించుచున్నదని రైతులు సాకు తెలియజేయుచున్నారు కాబట్టి రైతుసోదరు లీదిగువ చికిత్సను చేసికొన ప్రార్థితులు.

స్వభావము-వ్యాపకము —ఇది అంటువ్యాధియై యున్నది. ఈ రోగము దేశమంతట వ్యాపించియుండును. ఈ వ్యాధి సంబంధమగు విషము మేత, నీరు, గాలియాలముగా దేహములో ప్రవేశించి మూడుదినములు దాగియుండి నాల్గవనాడు బయలుపడును. ఈవ్యాధి కొన్ని పశువులకు కాళ్లకుగాని నోటికిగాని రావచ్చును. మరికొన్నిటికి నోటికి పాదులకును కాళ్లకు గూడ రావచ్చును. దీనివలన పశువునకు ప్రాణాపాయము లేదుగాని చాలబాధపడును. సేద్యపు పనులకు ఆటంకము కలుగకేయుండు. రోగము తగిలిన కాళ్లను పనిచేయించుట తగదు. అట్లు చేయించినచో కాళ్లయొక్క గొరిజ ఊడిపోయి పనికిరానివగును.

లక్షణములు —రోగము తగిలినపశువులకు ప్రథమములో నోరు కొంచెము వెచ్చగానుండును. నోటిలోని చర్మము కందినట్లుండును. నోటినుండి నురుగుకట్టిన చొంగ గారును. చిన్నచిన్న పొక్కులు ప్రారంభమై పిదప పగిలి పెద్దపుండ్లుగా మారును. కాలిగిట్టలయగ్గరగూడ ఈ పొక్కులుండును. ఈ రెండులక్షణములబట్టియే ఈ వ్యాధికీపేరు కలిగినది. నోటిలో పుండ్లుండుట వలన మేత నములకుండును. కాలిగిట్టలలోని పుండ్లవలన నిలువలేక కొమ్మగోపల పుండ్లున్నయెడల కొమ్ము పాలిపోవచ్చును. పాడిపశువు పొదుగుమీదను చన్నులమీదను గూడ ఈ పొక్కులు బయలుదేరును. అట్టిపశువులు పాలీయవు. అజాగ్రత్తగా నుండుటచేతను, ఆహారము సరిగా పెట్టకపోవుటచేతను చచ్చిపోవచ్చునుగాని ప్రత్యేకము ఈ వ్యాధివలనమాత్రము చావదు. కాలిగిట్టలమధ్యనున్న పుండ్లు జాగ్రత్తగా చూడకపోయిన గిట్టలు ఊడిపోవును.

చికిత్స

సూరేకారము	1/8 తు
ఉప్పు	2½ తు
నేలవేము	2½ తు
మంచిబెల్లము	10 తు

కలిపి వ్యాధియుక్తపరకు దినమునకు ఒకసారిచొప్పున ఇయ్యవలెను. అవసరమైనయెడల రెండవసారి ఇయ్యవలెను.

పటికలేక వెలిగారపుపొడి	1 1/3 తు
వేడినీరు	అర్ధసేరు

కలిపి దినమునకు రెండుసార్లు నోటిపుండ్లు కడుగవలెను.

మరి —కాలిపుండ్లను స్వదేశవైద్యులు కాలిచెక్క తుమ్మచెక్క తెచ్చి నీటిలో ఎలకాగించి గోరువెచ్చని నీటితో రెండుపూటల కడిగించెదరు. ఇదియును మంచిపద్ధతియై యున్నది.

కాలిపుండ్లకు

మైలుతుత్తపుపొడి—1/3, తు॥ వేడినీరు—20 తు॥ కలిపి కడుగవలెను.

లేక

ఫినైల్—1 భాగము, నీరు—100 భాగములు, కలిపి కడుగవలెను.

కడిగినతరువాత

మైలుతుత్తము—1 భాగము, తారు—100 భాగములు కలిపి పుండ్లమీద రాయవలెను. ఇటుల రాచినయెడల ఈగలు మొదలైనవి వ్రాలవు.

మరి —నోటిలోన, కాళ్లలోను ఉండు పుండ్లమీద ఈగలు వానిపురుగులు పట్టును. కాబట్టి ఈగలు వాలకుండ చూచుట ముఖ్యమైనపని. నోటిలోని పుండ్లవలన పశువు మేత మేయక క్రమముగా కృశించును. కాబట్టి బలము తగ్గకుండుటకు మెత్తని పచ్చిగడ్డి వేయవలెను. అగ్గి తినని యెడల మడ్డికూడుగాని, నూకలజావగాని త్రాగించవలెను.

ఈగలబాధ యెక్కువగా నున్నయెడల కిరసినాయిల్ ముంగనూనె తగినంత కలిపి రాయవలెను.

యేజర్ల శ్రీరాములు చౌదరి

పహాదీఫలరసాయనము

రామజోగరావు
యోగవ్యాయామ కళాశాల

తాకరు అగ్రహారంశాఖ, చెన్నపట్నం.

1930 వ సం॥ జన రి 19 వ తేదిని పై కళాశాల ప్రథమవార్షికోత్సవము జరుపుటకు కళాశాల కార్యనిర్వాహక సంఘము తీర్మానించియున్నారు.

అధ్యక్షుడు.— శ్రీయుత దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు

కార్యనిర్వాహకసభ — 1 ఆచార్య శ్రీధర సుబ్రహ్మణ్యధానులుగారు ప్రారంభకుడు (ప్రిన్సిపాల్) 2 ఓరుగంటి సుబ్రహ్మణ్యయ్యగారు బి ఏ వకీల్, 3 వి యల్ శాస్త్రిగారు బి ఏ 4 డి శివరామయ్యగారు 5 టి నాగయ్యశెట్టిగారు (వర్తకులు) 6 రఘునాథ దేవగారు (తాకరు అగ్రహారం విశ్వనాథస్వామి దేవస్థానం ధర్మకర్త) 7 అనంత సుబ్రహ్మణ్య అయ్యరుగారు (యమ్ యస్ యమ్. ఆర్ రైల్వే ఏజెంటు ఆఫీసు హెడ్‌గుమస్తా 8 వి ఆర్ సుందరరాజఅయ్యంగారు, 9 సూర్యనారాయణ అయ్యరు గారు (లోకో ఆఫీసు) 10 మహాలింగ అయ్యగారు 11 డాక్టర్ ఏకాంబరనాయకర్‌గారు 12 ఎమ్ చిన్నబాబుచెట్టిగారు (కాన్‌ట్రాక్టర్)

గౌ॥ కార్యదర్శులు — శ్రీయుత శ్రీధర సుబ్రహ్మణ్యధానులుగారు ఓరుగంటి కన్నయ్యగారు

ఆహ్వానసంఘాధ్యక్షుడు — శ్రీయుత వి ఎల్ శాస్త్రిగారు బి ఎ

తీర్మానము.—వార్షికోత్సవ సభకు దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు అధ్యక్షత వహించుటకు వాగ్దానము చేసియున్నారు కాన వారినే ఈ సంఘమువారు ఏకగ్రీవముగా సభకు అధ్యక్షునిగా ఎన్నుకొనినారు

కోశాధిపతి — వోరుగంటి కన్నయ్యగారు

బు రా

Printed and Published by K. Nageswara Rao, Andhrapatrika Power Press, 6 & 7, Thambu Chetty Street, Madras.